Pubilshed from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

| అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 | సంచిక : 44 | శనివారం | మార్చి 28, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 03 | Issue No : 44 | Saturday | 28 MARCH 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## మహిళా జడ్జీల పదోన్నతిపై దృష్టి సారించాలి

### సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్



న్యూఢిల్లీ : కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలని, ప్రధానంగా మహిళా జడ్జీల పదోన్నతిపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు సిజెఐ గతవారం 25 హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకు లేఖ రాశారని సంబంధిత వర్గాలు శుక్రవారం తెలిపాయి. న్యాయవ్యవస్థలో జడ్జీల ఖాళీల భర్తీ విషయాన్ని, ధర్మాసనాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాల్సిన అవసరముందని లేఖలో పేర్కొన్నారు.

- మిగతా 2లో..



# మళ్లీ మల్లాడిదేనా ఆ సీటు

(రామమోహన్ రెడ్డి)

మల్లాడి కృష్ణారావు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలోని యానాంకు చెందిన రాజకీయ నాయకుడు. ఈ పేరే అక్కడ ఒక బ్రాండ్ అతనే ఒక సైన్యం. ఆయన పోరాటమే అతనికి అండదండలు. అతని ఆత్మస్థైర్యమే బలమైన ఆయుధం. అందుకే యానాం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 25 సం.లు ఎమ్మెల్యేగా పనిచేసాడు. మూడు సార్లు ఉత్తమ ఎమ్మెల్యే పురస్కారం లభించింది.



- మల్లాడి వైపు యానాం ప్రజలు ఆసక్తి చూపుతున్నారా
- ఆయన చేసిన సేవే ఆయనకు శ్రీరామ రక్షనా
- పార్టీలతో సంబంధం లేకుండా ప్రజా సేవ చేయడమే పరమావధినా
- వినూత్న ఆలోచనలే విజయం తెచ్చిపెడతాయా
- తమిళ స్టార్ విజయ్ పార్టీ ప్రభావితం చేస్తారా
- రుద్రరాజు మల్లాడికి గట్టి పోటీ ఇస్తారా
- యానాం ప్రజలు ఎవరిని ఎంచుకోబోతున్నారు.
- ఎవరిదీ యానాం కుర్చీ...ఏమిటా కుర్చీ కథ.



ప్రస్తుతం పుదుచ్చేరిలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మల్లాడి మళ్లీ తన రాజకీయ భవితవ్యం పై చక్కని బాటలు వేసుకునేందుకు అన్ని అవకాశాలను అందిపుచ్చుకుని అట్లే అన్ని రకాల అస్త్ర శస్త్రాలని సిద్ధం చేసుకున్నారన్న విషయాలు కూడా నేడు అప్రాంతం తో పాటు ఆయా ప్రాంతానికి అనుసంధానం గా మిగిలిన ప్రాంత ప్రజలు కూడా చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా రాజకీయ నాయకులు ప్రజల్లో విశ్వాసం పొందడం, ప్రజాభిమానాన్ని సంపాదించు కోవడమనేదే పెద్ద సనస్య.అయితే ఈ విషయంలో మల్లాడి కృష్ణారావు యానాం ప్రజల మనస్సును దోచేసు కున్నారన్నది

2 పేజీలో..



## విజయవాడ ఉగ్ర లింకుల కేసు

### మరో ముగ్గురు అరెస్టు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ : విజయవాడ ఉగ్ర లింకుల కేసుకు సంబంధించి మరో ముగ్గురిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు.



2 లో..

## పెట్రోల్, డీజిల్‌పై సుంకాల తగ్గింపు..

- ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ ధన్యవాదాలు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని భారీగా తగ్గించడంపై ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.



2 లో..



## ట్రాన్స్‌జెండర్ల బిల్లును వ్యతిరేకించిన జయా బచ్చన్

న్యూఢిల్లీ : పార్లమెంట్‌లో ట్రాన్స్‌జెండర్ల హక్కుల సవరణ బిల్లు-2026 ఆమోదం పొందింది. అయితే ఈ బిల్లును సమాజ్‌వాది పార్టీ ఎంపి జయా బచ్చన్ వ్యతిరేకించారు. రాజ్యసభలో ఈ బిల్లుపై చర్చ జరుగుతున్న సమయంలో.. అధికారపక్ష ఎంపీలు అడ్డుకోగా.. ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లుపై ఆమె మాట్లాడుతూ.. కేంద్రం తీసుకొచ్చిన ఈ కొత్త బిల్లు అశాస్త్రీయంగా ఉంది.

- మిగతా 2లో..

## భక్తులతో పులకించి పోయిన భద్రాద్రి



### అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



- సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా పాల్గొని పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పణ
- రూ. 351 కోట్లతో ఆలయ విస్తరణ తొలిదశ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం

ప్రజాభూమి ప్రతినిధి,భద్రాచల : భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భద్రాచలం మిథిలా స్టేడియంలో నిర్వహించిన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం వేలాది భక్తుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు స్వామి, అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

2 పేజీలో..

## రాములవారి కళ్యాణానికి తలంబ్రాల తయారీ ప్రారంభం

### రాములవారి సేవలో శ్రీవారి సేవకులు

ప్రజాభూమి ప్రతినిధి,కడప :

శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం కోసం ఆలయంలో శుక్రవారం తలంబ్రాల ప్యాకింగ్‌ను టీటీడీ శాస్త్రోక్తంగా ప్రారంభించింది.శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో ఎంతో ప్రాముఖ్యత ఉన్న ముత్యాల తలంబ్రాల ప్యాకింగ్ కార్యక్రమం శ్రీవారి సేవకులతో ప్రారంభించారు.



ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా కల్యాణవేదిక వద్ద గల పిఏసి వద్దకు తీసుకొచ్చారు. శ్రీ సీతా రామ కళ్యాణం కోసం తలంబ్రాల తయారీకి అవసరమయ్యే పసుపు వినియోగించేందుకు మార్చి 25న పుసుపు దంచే కార్యక్రమం నిర్వహించారు.

2 లో

## రఘురామకృష్ణరాజుపై దాడికి యత్నం..

- ఆకివీడులో ఉద్రిక్తత



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణరాజుపై కొందరు వ్యక్తులు రాళ్లు, మేకులతో దాడికి యత్నించారు. శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఈ ఘటన జరగడం స్థానికంగా కలకలం రేపింది.

- మిగతా 2లో..



## నూతన వడ్డెర సొసైటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి/అమరావతి : తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. ఎన్నికల ముందు మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజుల్లో 15 శాతం కేటాయించనున్నామని, మినరల్ లీజులో 50 శాతం మినహాయింపు

- మిగతా 2లో..



## పీఎం సూర్యఘర్ కనెక్షన్లను వేగవంతం చేయాలి

- అంబేడ్కర్ జయంతికి ప్రతీ నియోజకవర్గంలో 2 వేల కనెక్షన్లు
- వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి పెండింగ్ వ్యవసాయ కనెక్షన్లు మంజూరు
- ఇంధన ఉన్నతాధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాష్ట్రంలో విద్యుత్ శాఖ పరిధిలో అమలు అవుతున్న పనులను వేగవంతం చేయాల ని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయం నుంచి డిస్కంల సీఎండీలు, ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పీఎం సూర్యఘర్, ఆర్డీఎస్ఎస్, పీఎం కుసుమ్

2 పేజీలో..

## సంపాదకీయం

# ఆందోళనకరంగా ద్రవ్యోల్బణం

పశ్చిమాసియా సంక్షోభం, ముడి చమురు ధరలు, ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు.. ఇలా అనేక అంశాలు దేశ ఆర్థిక ప్రగతికి ప్రతిబంధకాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా ధరల పెరుగుదల, చమురు అలభ్యత, రూపాయి మారకం విలువ పెరగడం వెరసి భారత జిడిపిపై తీవ్ర ప్రభావం చూపుతోంద. ద్రవ్యోల్బణానికి కూడా కారణమవుతోంది. పశ్చిమాసియా యుద్ధ పరిస్థితులు ఇప్పట్లో సద్దుమణిగేలా లేవు. దీంతో ఇధంన లభ్యత ఎలా ఉంటుందో తెలియదు. ధరలు పెరగడం మాట ఎలా ఉన్నా అభ్యత అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ట్రంప్, ఇరాన్- పట్టుదలతో ఈ సంక్షోభం ఇప్పట్లో చల్లారేలా లేదు. ఈ ఏడాదికిగాను దేశ జీడీపీ వృద్ధి అంచనాలను అమెరికా బహుళజాతి ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్, అంతర్జాతీయ ఆర్థిక సేవల దిగ్గజం గోల్డ్‌మన్ సాచ్స్ మరోసారి తగ్గించింది. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియా భగ్గుమంటున్న విషయం తెలిసిందే. గల్ఫ్ దేశాల్లో ముడి చమురు, ఎల్పీజీ, ఎల్ఎన్‌జీ ఉత్పత్తికి బ్రేకులుపడ్డాయి. భారత ఇంధన అవసరాల్లో దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతుండగా.. మిడిల్ ఈస్ట్ నుంచి పెద్ద ఎత్తునే వస్తున్నది. గత నెల 28 నుంచి ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడులను ప్రారంభించాయి. అప్పట్నుంచి గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. అమెరికాకు మద్దతిస్తున్నారని పొరుగు దేశాలైన కువైట్, ఖతార్, యూఏఈ, సౌదీ అరేబియా, బహ్రెయిన్, ఇరాక్‌లపై ఇరాన్ దాడులు చేస్తున్నది. ఆయా దేశాల్లోని చమురు, గ్యాస్ క్షేత్రాలనే లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోన్లను ప్రయోగిస్తున్నది. దీంతో క్రూడాయిల్, సహజ వాయువు ఉత్పత్తి నిలిచిపోయింది. పైగా మిడిల్ ఈస్ట్ నుంచి భారత్, చైనా సహా ఇతర దేశాలకు జరిగే రవాణాలో కీలకమైన హొర్ముజ్ జలసంధిని కూడా ఇరాన్ మూసేసింది. ఈ పరిణామం ఒక్కసారిగా గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు, గ్యాస్ ధరల పెరుగుదలకు దారితీసింది. ఈ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో ఆయా పెట్రో ఉత్పత్తుల ధరలూ పెరిగాయి. గ్యాస్ కొరత కూడా కనిపిస్తుండగా, దేశవ్యాప్తంగా చాలా హోటళ్లు, ఇతర గ్యాస్ ఆధారిత వ్యాపారాలు, పరిశ్రమలు మూతబడుతున్నదీ చూస్తూనే ఉన్నాం. ఎరువుల తయారీ కుంటుబడి వ్యవసాయ రంగం సైతం ప్రభావితం అవుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి దేశ ఆర్థిక వృద్ధిరేటు 5.9 శాతాన్ని మించి ఉండబోదని గోల్డ్‌మన్ సాచ్స్ తాజాగా అభిప్రాయపడింది. 2026లో దేశ జీడీపీ వృద్ధి 7 శాతంగా ఉండొచ్చని గతంలో గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేసింది. అయితే ఈ నెల 13న దీన్ని 6.5 శాతానికి తగ్గించింది. ఇప్పుడు 5.9 శాతానికి కుదించింది. కేవలం 11 రోజుల్లోనే అర శాతానికి పైగా కోత పెట్టడం గమనార్హం. దీని వెనుక మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలే కారణంగా ప్రధానంగా కనిపిస్తున్నాయి. ఇక రవాణా రంగంపైనా భారం పడుతుండగా.. పెరిగిన పెట్రోల్, డీజిల్ రేట్లతో ఆయా వస్తూత్పత్తులన్నింటి ధరలూ ఎగబాకి ద్రవ్యోల్బణం విజృంభిస్తున్నది. ఇది మరింత ముదిరితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాబోయే ద్రవ్య సమీక్షల్లో కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించే అవకాశాలు లేకపోలేదు. దీంతో వడ్డీరేట్లు పెరుగడం ఖాయమనే మెజారిటీ విశ్లేషకులు అంటున్నారు. అదే జరిగితే రుణ లభ్యత క్షీణించి అన్ని రంగాల్లో కార్యకలాపాలు మందగిస్తాయి. మొత్తంగా దేశ ఆర్థిక వ్యవస్థ ప్రభావితమవుతుందని గోల్డ్‌మన్ సాచ్స్ చెప్తున్నది. ముడి చమురు దిగుమతుల్లో ఏర్పడిన అంతరాయం.. దేశంలో అన్నింటి ధరల్ని ఎగదోయ గలదని గోల్డ్‌మన్ సాచ్స్ హెచ్చరిస్తున్నది. ఈ క్రమంలోనే ఈ ఏడాది ద్రవ్యోల్బణం 4.6 శాతానికి పెరుగవచ్చని అంచనా వేస్తున్నది. గతంలో ఇది 3.9 శాతంగానే ఉండటం గమనార్హం. కాగా, హర్ముజ్ జలసంధిలో వచ్చే నెల ప్రథమార్ధం వరకు పరిస్థితులు ఇలాగే ఉంటాయన్న అభిప్రాయాన్ని గోల్డ్‌మన్ సాచ్స్ వెలిబుచ్చుతున్నది. దీంతో భారత్ జీడీపీ అంచనాలు ఇంకా తగ్గిపోయినా ఆశ్చర్యం లేదన్న సంకేతాలు వస్తున్నాయి. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయిలో కదలాడుతున్నది. దీంతో ఈ ఒత్తిడి ఆర్బీఐపై తప్పక ఉంటుందని, అందుకే రెపోరేటు 50 బేసిస్ పాయింట్లు పెరిగే వీలున్నదని గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేస్తున్నది. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా రూపీ వాల్యూ దాదాపు 4 శాతం పతనమైంది. సోమవారం తొలిసారి 94 మార్కునూ దాటేసింది. నిజానికి గత ఏడాది మొత్తంగా 4.7 శాతం పతనం నమోదైంది. కానీ ఈ 3 నెలల్లోనే ఇంచుమించుగా అంతటి నష్టాలు వాటిల్లాయి. రూపాయి విలువ పడిపోయినకొద్దీ దేశంలోకి వచ్చే దిగుమతులు ఖరీదవుతాయి. చివరకు ఈ భారం వినియోగ దారులపైనే పడుతుంది. ఇక దేశీయ కరెంట్ ఖాతా లోటు జీడీపీలో ఈ సంవత్సరం 2 శాతానికి పెరుగవచ్చని గోల్డ్‌మన్ సాచ్స్ చెప్తున్నది. ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థపై విదేశీ రుణ భారం పెరుగు తుందని, డాలర్ నిల్వలు పడిపోయే వీలుందని అంటున్నది. దీనికితోడు రూపాయి కనిష్ట స్థాయికి పడిపోతోంది. మారకం విలువ పడిపోవడం వివిధ రంగాలపై ప్రభావం చూపుతోంది. దీంతో రానున్న రోజుల్లో ద్రవ్యోల్బణం మరింత ఆందోళనకరంగా ఉండనుంది.

# మళ్లీ మల్లాడిదేనా ఆ సీటు





కూడా అక్కడి ప్రజల నుండి వ్యక్తమవుతోంది. ఏ రాజకీయ నాయకుడు ప్రజలకు ఉపయోగ పడే పనులతో పాటు ప్రజల అభిమానం అప్రాంతం పట్ల ప్రత్యేక ఆసక్తి ఆప్యాయత, ప్రేమానురాగాలు ఉన్నపుడే ఆ ప్రజలు కూడా అంతే ఎత్తున



అభిమానం చూపుతారన్నది లోకొత్తర ధర్మం. ఈ విషయంలో మల్లాడి రూటే సపరేటు అన్న అభినందనలు లేక పోలేదు. అయితే ప్రస్తుతం రాజకీయ విధానాలు, సామాజిక, ఆర్థిక పరిస్థితులు కూడా ప్రతి రాజకీయ నాయకుడిని ప్రభావితం చేస్తున్న మాట వాస్తవం. అయితే అన్ని కోణాల్లో కూడా మల్లా కృష్ణారావు అటు రాయలసీమ టైగర్ ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులలో చెరగని ముద్ర వేసుకుని అందరికి దూరమైన దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులతో ఆత్మీయ అనుబంధం కలిగిఉండటం కూడా పేద ప్రజలకు సేవ చేయాలన్న తపన ఉండటం కూడా మల్లాడికి కలిసివచ్చే అంశంగా పరిగణించాల్సి వస్తోంది.

**శుభ్రత పరిశుభ్రత :** యానాం ఓల్డ్ ఏజ్ హోమ్ ద్వారా యానాం ప్రజల స్వచ్ఛంధ సేవా సంస్థకి చెందిన కార్మికులతో యానాం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా యానాంతో పాటు శివారు గ్రామంలలో కూడా నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సేవలు (శుభ్రత పరిశుభ్రత క్లీనింగ్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అయితే ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని యానం నియోజకవర్గ ప్రజల సంక్షేమ, ఆరోగ్య పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని పారిశుద్ధ్య సేవలను కొనసాగించడం జరుగుతుందని తెలియజేసారు.

మల్లాడి కృష్ణారావును 1996 నుండి యానాం ప్రజలు తమ ప్రతినిధిగా (ఎమ్మెల్యే) ఎన్నుకున్నారు. ఈ రోజు వరకు ఆయన ఈ పదవిని నిరంతరం నిర్వహిస్తున్నారు. 2006 లో పర్యాటక, స్థానిక పరిపాలన, పౌర విమానయానం, గ్రామీణాభివృద్ధి, జిల్లా, గ్రామీణాభివృద్ధి శాఖలను, 2008 లో రెండవసారి రెవెన్యూ, ఎక్సైజ్, ఫిషరీస్, పర్యాటకం, పౌర విమానయాన మంత్రిగా చేసాడు.

**వైద్యశాఖమంత్రిగా**

మల్లాడి కృష్ణారావు 2016-2021 పుదుచ్చేరిలో వైద్యశాఖ మంత్రిగా పనిచేసారు. ప్రభుత్వ దినం 1వ జాతీయ ప్రకృతివైద్యోత్సవం సందర్భంగా యానాం ప్రజలకు రెండు కొత్త ఆయుర్వేద ఉ హోమియోపతి ఆసుపత్రులను ప్రారంభించిన పుదుచ్చేరి వైద్య శాఖ మంత్రులు మల్లాడి కృష్ణారావు. యానాం ప్రభుత్వ ప్రాధమిక ఆసుపత్రిలో కొత్త "ఆక్సిజన్ ప్లాంట్" ఏర్పాటు చేయించిన వైద్యశాఖ మంత్రులు మల్లాడి కృష్ణారావు. యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేస్తున్న "ఆక్సిజన్ ప్లాంట్" సంబంధించిన పనులను దగ్గరుండి పర్యవేక్షించి పనులను పూర్తి చేయించారు. కరోనా కష్టకాలంలో వారి పూర్తి సేవలను పుదుచ్చేరి ప్రజలకు అందించారు. 2011 నవంబరు 14 న న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో మల్లాడి కృష్ణారావు కి "2011 సంవత్సరంలో శిశు సంక్షేమానికి జాతీయ అవార్డు", నగదు బహుమతిని భారతదేశ రాష్ట్రపతి ప్రణబ్ ముకర్జీ అందజేశారు.

**యానాం రక్తనిధి కేంద్రం :** యానాం బ్లడ్ బ్యాంక్ దానం చేసిన రక్తాన్ని నిల్వ చేసి పంపిణీ చేసే ప్రదేశంగా ఉంది, ఈ రోజుల్లో చాలావరకు బ్లడ్ బ్యాంకింగ్‌లో పాల్గొన్నవారందరినీ, సంభావ్య రక్తదాతలను నియమించడం, పరీక్షించడం నుండి, అవసరమైనప్పుడు వారిని పిలవడం, వేరు వేరు వేరుచేయడం వంటి చూసుకుంటాయి. మొత్తం రక్తం యొక్క భాగాలు (ఎర్ర రక్తకణాలు, ప్లాస్మా లేదా గడ్డకట్టే కారకాలు, అల్బుమిన్, సి 1-ఎస్టేరేస్ ఇన్హిబిటర్స్ మొదలైన ప్లాస్మా యొక్క విభిన్న భాగాలలోకి, వాటిని అవసరమైన వారికి నిల్వ చేసి పంపిణీ చేస్తారు), చాలామంది రక్తమార్పిడి సంబంధిత పరిశోధనలు చేస్తున్నారు. యానాం బ్లడ్ బ్యాంక్చాల మంది ప్రాణాలు రక్షించారు.

**యానాం ఐ బ్యాంక్ :** 2010 మార్చి 3 న న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో మల్లాడి కృష్ణారావుకి సంవత్సరానికి యానాం ప్రాంతానికి "ఉత్తమ పౌర నిర్వహణ అవార్డు"ను భారతదేశ ఉప రాష్ట్రపతి వీ.హమీద్ అన్సరి అందజేశారు.

**మానవ సేవయే మాధవ సేవ :** యానాం ఓల్డ్ ఏజ్ హోమ్ ద్వారా ప్రతిరోజు కరోనా పాజిటివ్ బాధితులకు (హోమ్ ఐసోలేషన్ లో ఉన్న) వారి కుటుంబం సభ్యులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం సాయంత్రం బ్రేక్ భోజనం, కరోనా మొదటి వేవ్ మాదిరిగానే ప్రతి సంవత్సరం అందించడం ఆయన సేవకు మారుపేరు గా నిలిచి పోయింది. మల్లాడి కృష్ణారావు 26-28 సంవత్సరాల వయస్సులో (1990-92) ఇళ్లు లేని ప్రజలకు లక్షల రూపాయల విలువ ఉండే తన సొంత భూములను విరాళంగా ఇచ్చి కొత్త హౌసింగ్ కాలనీలను స్థాపించాడు.

28-29 సంవత్సరాల వయస్సులో (1992-93), అతను ఓల్డ్ రాజీవ్ నగర్ అగ్నిప్రమాద బాధితులకు సహాయంగా మొత్తం కాలనీని పునర్నిర్మించాడు. 29-30 సంవత్సరాల వయస్సులో (1993-94), అతను చలో పాండిచేరి ప్రచారం యొక్క ఆందోళనను ప్రారంభించి పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంపై దృష్టి పెట్టాడు, 80 మంది మహిళా వాలంటీర్లతో సహా వందలాది మంది వాలంటీర్లతో 5 రోజులు ప్రయాణించి యానాం నుండి 850 కి.మీ. దూరం లోని పుదుచ్చేరికి వెళ్ళాడు. సారాయి అమ్మకానికి వ్యతిరేకంగా మహిళలతో ఉద్యమాన్ని నిర్మించాడు. మల్లాడి కృష్ణారావు చేసిన కృషి కారణంగా, సారాయి షాపుల వేలం ఇప్పటి వరకు యానాంలో జరగలేదు. అసలు మల్లాడి కృష్ణారావు 12 వ తరగతిలో తన విద్యను ముగించాడు. సామాజిక కార్యక్రమాల్లో, రాజకీయాల్లో రాణించాడు. ఆయనకు మూడుసార్లు ఉత్తమ ఎమ్మెల్యే పురస్కారం లభించింది. పుదుచ్చేరి లోని శాసనసభ సభ్యులెవ్వరి నుండి దీనికి ఎటువంటి అభ్యంతరమూ రాలేదు. 1996 నుండి అతడి పదవీ కాలంలో యానాంలో భారీ అభివృద్ధి జరిగింది. మల్లాడి కృష్ణారావు పరిపాలనలో యానాం పుదుచ్చేరిలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా నిలిచింది. పుదుచ్చేరి రాజకీయాలతో పాటు, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ జిల్లాలకు నాయకత్వం వహించిన ముఖ్య సభ్యులలో మల్లాడి ఒకరు. ఇలాంటి రాజకీయ, సామాజిక మార్పుకోసం కృషి చేసిన నేత మల్లాడిని తమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే తమ ప్రాంత ప్రజల సమస్యలు పూర్తిగా పరిష్కరించబడతాయని అక్కడి ప్రజల ద్వారా తెలియవస్తోంది.

# నూతన వడ్డెర సొసైటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

ఇవ్వనున్నామని వెల్లడించారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వడ్డెర్లందరికీ ఆర్థికంగా మేలు కలిగేలా నూతన వడ్డెర్ల సొసైటీలు ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను వడ్డెర కార్పొరేషన్ మల్లె ఈశ్వరరావు ఆధ్వర్యంలో వడ్డెర సామాజిక వర్గీయులు శుక్రవారం కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. తమకు ఆర్థిక భరోసా కలిగించేలా మైనింగ్ లీజులు కేటాయింపులతో పాటు సినరేజీ మినహాయింపు ఇచ్చినందుకు ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన ప్రతి హామీనీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు. గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం కేటాయించామన్నారు. సముద్రంలో చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు ఇచ్చే ఆర్థిక సాయం రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచామన్నారు. మత్స్యకారులకు నష్టం కలిగిస్తున్న వివాదాస్పద 217 జీవోను కూటమి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. చేనేతలకు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఉచిత విద్యుత్ అమలు చేయబోతున్నామన్నారు. నాయీ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో నడిచే సెలూన్లకు ఉచిత విద్యుత్ ను 150 యూనిట్ల నుంచి 200 యూనిట్లకు పెంచామన్నారు. దేవాలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు ఇచ్చే గౌరవ వేతనం రూ.20 వేల నుంచి రూ.25 వేలకు పెంచామన్నారు. బడ్జెట్ బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, రూ.51 వేల కోట్లుకు పైగా వారి అభ్యున్నతికి కేటాయించామన్నారు. ఇంత పెద్ద ఎత్తున నిధులు గతంలో ఎప్పుడూ కేటాయించలేదని మంత్రి సవిత గుర్తు చేశారు. నూతన వడ్డెర సొసైటీల ఏర్పాటుకు ఒకే వడ్డెర్లకు ఆర్థిక, సామాజిక గుర్తింపు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఎన్నికల ముందు నిర్వహించిన యువగళం పాదయాత్రలో వడ్డెర్ల కష్టాలను మంత్రి నారా లోకేశ్ స్వయంగా చూశారన్నారు. ఆనాడే వారి సంక్షేమానికి, ఆర్థిక ఉన్నతికి పలు హామీలిచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, మైనింగ్ లీజుల్లో వడ్డెర సొసైటీలకు 15 శాతం కేటాయింపు, సీనరేజీలో 50 శాతం మినహాయింపు ఇస్తూ మంత్రిమండలి సమావేశంలో తీర్మానం చేశామన్నారు. వడ్డెర స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం శాశ్వత జీవో తీసుకొచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమన్నారు. వడ్డెర్లను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు.

## ట్రాన్స్‌జెండర్ల బిల్లును వ్యతిరేకించిన జయా బచ్చన్

ట్రాన్స్‌జెండర్ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని జయా మండిపడ్డారు. ముఖ్యంగా ట్రాన్స్‌జెండర్లు తమ గుర్తింపును నిరూపించుకోవడానికి మెడికల్ బోర్డు సర్టిఫికేట్ పొందాలనే నిబంధనను ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యలు నిజంగా తీరాలంటే వారి వర్గం నుంచే ఒకరిని పార్లమెంట్‌కు నామినేట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## పెట్రోల్, డీజిల్‌పై సుంకాల తగ్గింపు..

సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఊరట కల్పించేలా ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. ఈ మేరకు ప్రధాని మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను భారీగా తగ్గించిన ప్రధాని మోదీ గారికి ధన్యవాదాలు. సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం పడకుండా ప్రధాని మోదీ తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయం. పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని లీటర్‌కు రూ.10 తగ్గించారు, డీజిల్ పై పూర్తిగా రద్దు చేశారు. ప్రజలకు ఉపశమనం కలిగించేలా తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎన్డీఏ నిరూపించుకుంది. ఇంధన కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే... పశ్చిమాసియా యుద్ధ ప్రభావం నుంచి ప్రజలకు ఉరటనిస్తూ ఇంధన ధరలు పెరగకుండా భారీగా ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించిన ప్రధాని మోదీ గారికి, కేంద్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు" అంటూ సోషల్ మీడియాలో స్పందించారు.

## మహిళా జడ్జీల పదోన్నతిపై దృష్టి సారించాలి

ముఖ్యంగా కోర్టుల్లో మహిళా జడ్జీల సంఖ్య తక్కువగా ఉందని అన్నారు. కొలీజియం సిఫారసులను ఆలస్యం చేయవద్దని, ఖాళీ కానున్నాయని తెలిసిన వెంటనే వాటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన జడ్జీలకు సూచించారు. న్యాయరంగంలోని మరింత మంది మహిళలు వచ్చేలా న్యాయవ్యవస్థలో పెద్ద ఎత్తున సంస్థాగత మార్పులు చేపట్టాల్సి వుందని మార్చి8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. హైకోర్టు కొలీజియంలు జడ్జీల పదవుల భర్తీ కోసం ప్రతిభావంతులైన మహిళా జడ్జీలను మినహాయించకుండా, వారిని కేటాయించడం ఒక నిబంధనగా పరిగణించాలని అన్నారు. పదోన్నతి కోసం తమ పరిశీలన పరిధిని విస్తృతం చేయాలని, తమ రాష్ట్రాల్లోని, సుప్రీంకోర్టులో న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తున్న మహిళా న్యాయవ్యాదులను కూడా చేర్చుకోవాలని హైకోర్టు జడ్జీలకు సూచించారు. ప్రస్తుతం వివిధ హైకోర్టుల్లో పలువురు మహిళలు ప్రధాన జడ్జీలుగా విధులు నిర్వహిస్తున్నారని, పంజాబ్, హర్యానా హైకోర్టులో 18మంది మహిళా జడ్జీలు ఉన్నారని పేర్కొన్నారు. మద్రాస్, ముంబయి హైకోర్టుల్లో కూడా సుమారు 12మంది మహిళా జడ్జీలు ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో పనిచేస్తున్న న్యాయాధికారుల్లో మహిళలు సుమారు 36.3శాతం ఉన్నారని సిజెఐ పేర్కొన్నారు. ఇది ఒక సాధారణ గణాంకం కాదని, ఇది తరాల మార్పును ప్రతిబింబిస్తుందని అన్నారు. వ్యవస్థ పునాదిలోనే ఎక్కువ మహిళా భాగస్వామ్యం ఉన్నప్పుడు, అది అత్యున్నత న్యాయవ్యవస్థలో కూడా త్వరలోనే ప్రతిబింబిస్తుందని అన్నారు.

# భక్తులతో పులకించి పోయిన భద్రాద్రి

మిథిలా స్టేడియంలో శ్రీ రామచంద్రస్వామి, సీతమ్మ వారికి పూజా కార్యక్రమం, అలంకరణ, తదితర కార్యక్రమాలు నిర్వహించి పెళ్లి కొనసాగించారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా అన్ని కార్యక్రమాలను నిర్వహించారు. భద్రాచలం ఆలయం సర్వాంగ సుందరంగా అలంకరించబడగా, భక్తుల రాక పోకలతో క్షేత్రం కిక్కిరిసిపోయింది. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దర్శనం కోసం భారీగా తరలివచ్చి దర్శనం పొందారు. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. త్రాగునీరు, అన్న ప్రసాదం, వైద్య శిబిరాలు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించు కున్నారు. అనంతరం ఆలయం వద్ద 351 కోట్లతో చేపట్టిన ఆలయ అభివృద్ధి తొలిదశ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, న్యాయమూర్తులు, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా అయ్యర్, ఎండోమెంట్ కమీషనర్ హన్మంత రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, పీఓ బి. రాహుల్, అదనపు కలెక్టర్లు విద్యా చందన, వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, లక్షలాది మంది భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రఘురామకృష్ణరాజుపై దాడికి యత్నం..

పూర్తి వివరాల్లోకి వెళితే... ఆకివీడులోని స్థానిక రామాలయ స్థలానికి సంబంధించి గత కొంతకాలంగా రెండు వర్గాల మధ్య వివాదం నడుస్తోంది. శ్రీరామనవమిని పురస్కరించుకుని స్థానికుల ఆహ్వానం మేరకు రఘురామరాజు ఆలయాన్ని సందర్శించేందుకు వెళ్లారు. ఆయన రాకను వ్యతిరేకిస్తూ ఒక వర్గానికి చెందిన వారు ఒక్కసారిగా నినాదాలు చేస్తూ రాళ్ల దాడికి దిగారు. దాడి సమయంలో రఘురామరాజుకు రక్షణగా నిలిచిన కూటమి నేతలపై నిందితులు రాళ్లు, మేకులతో విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ పెనుగులాటలో పలువురు కూటమి నాయకులకు గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, పోలీసులు రఘురామరాజును సురక్షితంగా అక్కడి నుండి తరలించారు. ఘటన అనంతరం ఆకివీడులో అదనపు బలగాలను మోహరించారు. పరిస్థితిని సమీక్షిస్తున్న పోలీసులు... దాడికి పాల్పడిన వారిని గుర్తించే పనిని ముమ్మరం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణంలో ఆంక్షలు విధించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు హెచ్చరించారు.

## విజయవాడ ఉగ్ర లింకుల కేసు

నిందితులు అజ్మతుల్లా ఖాన్, జిషాన్ అబ్దుల్, షేక్ ఫైజ్ను లను పోలీసులు అరెస్టు చేసి విజయవాడకు తీసుకొచ్చారు. కాసేపట్లో నిందితులను కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ కేసులో 12 మందిని నిందితులుగా చేర్చిన పోలీసులు.. విజయవాడలో ముగ్గురిని, హైదరాబాద్, బీహార్లో ఒక్కొక్కరు చొప్పున ఇప్పటివరకు మొత్తం ఐదుగురిని అరెస్టు చేశారు. తాజాగా మరో ముగ్గురు అరెస్టయ్యారు. మిగతా నిందితుల కోసం ప్రత్యేక బృందాల గాలింపు కొనసాగుతోంది.



## రాములవారి కల్యాణానికి తలంబ్రాల తయారీ ప్రారంభం

ఇక్కడి హాలులో బియ్యం, పసుపు, నెయ్యి కలిపి తలంబ్రాలు తయారు చేస్తున్నారు. తలంబ్రాలతో పాటు ముత్యం, కంకణం ఉంచి 1.60 లక్షల ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నారు. కడప, అన్నమయ్య జిల్లాల నుండి శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో సేవలందించేందుకు దాదాపు 600 మంది శ్రీవారి సేవకులు తలంబ్రాల ప్యాకెట్లను తయారు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు ప్రశాంతి, శివప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పీఎం సూర్యఘర్ కనెక్షన్లను వేగవంతం చేయాలి

పథకాల పురోగతిని సమీక్షించారు.

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉచితంగా అందిస్తున్న పీఎం సూర్యఘర్ సోలార్ కనెక్షన్లపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి, బాబు జగజ్జీవన్ రామ్ జయంతి నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వరకు ప్రతి నియోజకవర్గంలో కనీసం 2 వేల కనెక్షన్లు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులో లక్ష్య సాధనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం



ఇస్తున్న ప్రభుత్వం, పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లన్నింటినీ వచ్చే సీజన్‌కు ముందే మంజూరు చేయాలని సూచించింది. రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రజలపై అదనపు భారం లేకుండా విద్యుత్ ఛార్జీలను ప్రభుత్వం భరిస్తుందని మంత్రి తెలిపారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది సమన్వయంతో పనిచేసి పథకాల అమలులో వేగం పెంచాలని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

# అంతా 'రామమయం'!





### 'శ్రీరామ' నామంతో పులకించిన నగరం.!

### స్వామివారికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పట్టు వస్త్రాల సమర్పణ

మచిలీపట్నం ప్రజాభూమి జిల్లా బ్యూరో

నగరంలో శుక్రవారం తెల్లవారుజాము నుండి వివిధ దేవాలయాల్లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు తండోపతండాలుగా రామచంద్ర మూర్తిని దర్శించుకున్నారు. రుస్తుం బాదాలో కొలువై ఉన్న శ్రీ భద్రాద్రి రామాలయ దేవస్థానాన్ని, నగరంలోని, వివిధ రామాలయాలని దర్శించుకుని తరించారు. రామాలయాలన్నీ విద్యుత్ దీప కాంతులతో అలరారుతున్నాయి. పలు దేవాలయాల్లో భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ దంపతులు కుటుంబ సమేతంగా రుస్తుంబాద భద్రాద్రి శ్రీ రామాలయంలో శ్రీరాములవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కుటుంబ సమేతంగా స్వామి వారి దర్శనం చేసుకున్నారు. శ్రీరామ కళ్యాణాన్ని తిలకించారు. దేవస్థాన ఈవో వై. శిరీష కలెక్టర్ దంపతులకు స్వాగతం పలికారు. ఈ ఓ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. దేవస్థాన చైర్మన్ శ్రీమంతు రాజా యార్లగడ్డ రామనాథ్ దేవి ప్రసాద్ దంపతులు, దేవస్థాన నిర్వహణ కమిటీ సభ్యులు కుటుంబ సమేతంగా స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించారు. ప్రముఖ సీనియర్ న్యాయవాది బిజెపి బందరు నియోజకవర్గ ఇన్చార్జి సోడిశెట్టి బాలాజీ రావు దంపతులు శ్రీ భద్రాద్రి రామాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అశేష సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తరించారు. స్వామివారి కళ్యాణ అనంతరం దాదాపు 5 వేల మందికి పైగా భక్తులకు దేవస్థాన ప్రాంగణంలో ఆలయ ఈ. ఓ. సారధ్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు.స్థానిక రాబర్ట్ సన్ పేట శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో 101 మంది దంపతులు శ్రీరామ కళ్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. దేవస్థాన చైర్మన్ దేసు నీరజ దంపతులు, నిర్వహణ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో సమ్మెట ఆంజనేయస్వామి దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

భక్తులకు ప్రసాద వితరణ చేశారు. పోలీసు రామాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాన్ని అందించారు. స్థానిక కోనేరు సెంటర్లో పండ్ల వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్, గొడుగు పేట, రాజుపేట, రామాలయం, జవార్ పేట, లక్ష్మీ టాకీస్ సెంటర్, రామానాయుడు పేట ,చిలకలపూడి గోడౌన్స్ వద్ద గల దేవాలయం, జిల్లా పరిషత్ సెంటర్, వలంద పాలెం తదితర దేవాలయాల్లో శ్రీరామ కళ్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. నగరమంతా శ్రీ రామ నామస్మరణతో మారుమోగింది.

## భక్తిశ్రద్ధలతో కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు



మచిలీపట్నం/ ప్రజాభూమి

రాజారత్నపురం బందరు కోట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామ స్వామి వారి 4వ వార్షిక బ్రహ్మోత్సవాలు, శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా గురువారం సాయంత్రం నిర్వహించిన ఎదుర్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారీగా భక్తులు తరలివచ్చి ఆధ్యాత్మిక వాతావరణంలో పాల్గొన్నారు.ఈ వేడుకల్లో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర గారు తన సతీమణి నీలిమ, తనయుడు పునీత్ చంద్రలతో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించగా, మంత్రి కుటుంబ సమేతంగా హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం దేవస్థానం నిర్వాహకులతో మాట్లాడి ఉత్సవాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.ఎదుర్కోలు కార్యక్రమం శ్రీరాముడిని ఆలయానికి ఆహ్వానించే సాంప్రదాయ పద్ధతన్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఘనంగా తీసుకువచ్చి, భక్తులు మంగళవాయిద్యాలు, హారతులతో స్వాగతం పలుకుతారు. ఈ ఆచారం భక్తులలో ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడమే కాకుండా, గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు.

## నందిగామలో శ్రీరామనవమి మహోత్సవం..ఆధ్యాత్మిక ఉత్సాహం

### రామాలయంలో జైశ్రీరామ్ నినాదాలతో మారుమోగిన కళ్యాణోత్సవం



ప్రజాభూమి నందిగామ :

నందిగామ పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమినేతలు, భక్తులు, అశేష ప్రజానీకంతో కలిసి పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవం జరుగుతున్న సమయంలో తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. “అల నాడు సీతాదేవి పడ్డ కష్టాలు, అడవుల్లో గడిపిన రోజులు, రావణుని చేతుల్లో పడిన యాతనలు... ఇవన్నీ ధర్మం కోసం సీతామాత చేసిన త్యాగాలు. అంతటి కష్టాలను ఎదుర్కొన్నా ఆమె రాముడి మీది భక్తి, పతిభక్తి ఏ మాత్రం తగ్గలేదు. రాముడి మహిమ, అయోధ్యలో రాజ్యపాలన, ధర్మరక్షణ కోసం చేసిన త్యాగాలు ఇప్పటికీ ప్రతి భారతీయుని హృదయంలో జీవంతంగా ఉన్నాయి” అని భక్తిభావంతో వివరించారు. రామాలయం అంతటా “జైశ్రీరామ్... జైశ్రీరామ్...” అనే నినాదాలు మారుమోగాయి. భక్తులు హారతులు ఇచ్చి, పూలమాలలు వేసి, శ్రీ సీతారాముల వారిని సేవించారు. కూటమి నేతలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువత, పిల్లలు అందరూ ఒకే మనసుతో ఈ మహోత్సవంలో పాల్గొని రామభక్తిని ప్రదర్శించారు.ఈ కార్యక్రమం నందిగామ ప్రజల మధ్య రామభక్తి భావాలను మరింత బలోపేతం చేసిందని భక్తులు అభిప్రాయపడ్డారు. రామాలయం వ్యవస్థాపకులు, స్థానిక సేవాదారులు ఈ మహోత్సవాన్ని సుష్టుగా నిర్వహించడంతో పాటు అందరికీ ప్రసాదం పంపిణీ చేశారు.

## వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

### సీతారాముల కల్యాణంలో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ దంపతులు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



విజయవాడ స్టెల్లా కాలేజి సమీపంలోని సాయిబాబా దేవాలయం వద్ద శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ దంపతులు హాజరై సీతా రాముల కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని ప్రతిబింబించాయి.జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సతీమణితో కలిసి పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆలయ నిర్వాహకులు వారికి సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికి, పూజా కార్యక్రమాలలో భాగస్వామ్యం కల్పించారు. అనంతరం సీతారాముల కల్యాణాన్ని వారు భక్తిపూర్వకంగా నిర్వహిం చారు . ఆలయ పరిసరాలు మంగళవాయిద్యాల నినాదాలతో మార్మోగాయి.

వేదపండితులు వేదమంత్రోచ్చారణల మధ్య యాగాలు, హోమాలు నిర్వహించగా, అనంతరం సీతారాముల కల్యాణోత్సవం సాంప్రదాయబద్ధంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.స్థానిక ప్రజలు, మహిళలు, యువత, వృద్ధులు పెద్ద ఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో కార్యక్ర మంలో పాల్గొన్నారు. కార్యక్రమం నిర్వహణలో నిర్వాహకులు క్రమశిక్షణతో, శ్రద్ధతో ఏర్పాట్లు చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా శ్రీరామ తత్వం ద్వారా “అధికారానికి మించి బాధ్యత ముఖ్యమనే సందేశం”, సీతాదేవి తత్వం ద్వారా “కష్టసుఖాలలో సహజీవనం అవసరం”, లక్ష్మణుని ద్వారా “కుటుంబ బాధ్యతల పంచుకోవడం”, ఆంజనేయుని ద్వారా “నమ్మిన ధర్మం కోసం అంకితభావం” వంటి విలువలను భక్తులకు గుర్తు చేశారు.ఈ కార్యక్రమం సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం, ఐక్యత, మరియు సన్మార్గంలో నడవాలనే సంకల్పాన్ని పెంపొందించేలా విజయవంతంగా ముగిసింది.

## వైభవోపేతంగా శ్రీరామ శోభాయాత్ర



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

నగరంలో శ్రీరామనవమి సందర్భంగా వైభవోపేతంగా శోభాయాత్ర హిందూ బంధువులు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.నగరపుర వీధులలో 5000 మంది భక్తులతో రామభక్తులు బైక్ ర్యాలీ నిర్వహించారు.జైశ్రీరామ్, జైశ్రీరామ్ అంటూ నినాదాలతో నగరంకు ఆధ్యాత్మిక శోభ చేకూరింది.భారీ ఊరేగింపుతో శోభాయాత్రకు భారీగా హిందూ బంధువులు తరలివచ్చారు.




## ఇంద్రకీలాద్రిపై వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

### - అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణం

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానం (ఇంద్రకీలాద్రి) పై శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శుక్రవారం ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా దేవస్థాన పరిసరాలు భక్తజన సందోహంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.మధ్యాహ్నం సరిగ్గా 12 గంటలకు అభిజిత్ లగ్నంలో రాజగోపురం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కళావేదికపై శ్రీ సీతారాముల కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ వేడుకలో ఆలయ ఈవో శీనా నాయక్ దంపతులు, స్థానాచార్య విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ దంపతులు పాల్గొని పట్టువస్త్రాలు సమర్పించారు. ఉప ప్రధాన అర్చకులు కోట ప్రసాద్, ముఖ్య అర్చకులు ఆర్. శ్రీనివాస శాస్త్రి మరియు వేద పండితుల బృందం కల్యాణ క్రతువును జరిపించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు ఎ. శ్రీనివాసరావు, రాఘవరాజు, సరోజినీ దేవి, కళావతి తదితరులు పాల్గొన్నారు. శ్రీరామచంద్రుడు సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు, అభిజిత్ లగ్నంలో జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి. అందుకే ప్రతి ఏటా శ్రీరామనవమి నాడు ఇదే సమయంలో కల్యాణోత్సవం నిర్వహించడం అత్యంత శుభప్రదంగా భావిస్తారు. ఈ లగ్నంలో స్వామివారిని దర్శించుకోవడం వల్ల సకల పాపాలు తొలగి, కార్యసిద్ధి కలుగుతుందని భక్తుల నమ్మకం. చైత్ర శుద్ధ పాడ్యమి నుండి ప్రారంభమయ్యే వసంత నవరాత్రులలో శ్రీరామనవమి ముగింపు ఘట్టం లాంటిది. ప్రకృతి పులకించే వసంత కాలంలో శక్తి స్వరూపిణి అయిన కనకదుర్గమ్మ సన్నిధిలో మర్యాదా పురుషోత్తముడైన రామయ్య కల్యాణం జరగడం ఇక్కడి ప్రత్యేకత. సీతారాముల కల్యాణం అంటే కేవలం ఒక దైవిక వివాహం మాత్రమే కాదు, ఇది లోక కల్యాణానికి ప్రతీక. ధర్మ రక్షణ కోసం, రాక్షస సంహారం కోసం అవతరించిన రాముడి కల్యాణాన్ని వీక్షించడం వల్ల కుటుంబాల్లో సౌభాగ్యం, శాంతి వర్ధిల్లుతాయని భక్తులు విశ్వసిస్తారు.ఈ రోజున అందించే వడపప్పు, పానకం కేవలం సాంప్రదాయం మాత్రమే కాదు, ఎండకాలం ప్రారంభంలో శరీరానికి చలువ చేసే ఆరోగ్య సూత్రం కూడా ఇందులో దాగి ఉందని పండితులు పేర్కొన్నారు.

## ఘనంగా వాడవాడల శ్రీరామ నవమి వేడుకలు



పామర్రు, ప్రజాభూమి ప్రతినిధి

జిల్లాలో ప్రసిద్ధి చెందిన ప్రముఖ హనుమాన్ దేవాలయాల్లో ఒకటైన పామర్రు పరిధిలోని ఉంద్రపూడి-పోలవరం అడ్డరోడ్డు వద్ద గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రతి ఆట శ్రీరామ నవమి పర్వదినాన్ని ఎంతో కన్నుల పండుగ జరిపే ఈ ఉత్సవాలలో భాగంగా అర్చకులు శ్రీరాముడు సీతాదేవి లక్ష్మణ సమేత ఆంజనేయునికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై అశీనులను చేసి చూడముచ్చటగా కళ్యాణ మహోత్సవాన్ని జరిపారు. స్వామివారి కళ్యాణ వేడుకల్లో పలువురు ఉభయ దాతలుగా హాజరై కళ్యాణాలు ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ తాడిశెట్టి వెంకటేశ్వర రావు పాలకమండలి సభ్యులు ఆలయ అధికారి ప్రసాదరావు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు అగ్నిహోత్రం శేషుబాబు,శర్మ బేతనభట్ల సుబ్బారావు,తదితరులు కళ్యాణ మహోత్సవాలను నిర్వహించారు. ఇదే విధంగా స్థానిక తోట రామాలయం వద్ద స్వామి వార్ల కళ్యాణ ఉత్సవంలో పలువురు ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. స్థానిక కోదండ రామాలయం తో పాటుగా నాయి బ్రాహ్మణ కాలనీ రజకుల కాలనీ కురుమూర్తి వానిపురం వేలమ్మపేట రామాలయం తదితర ప్రాంతాల్లోని రామాలయాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై స్వామివార్ల తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు తమ విండ్ల వద్ద శ్రీరామనవమి వేడుకలు ను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గ్రామాల్లో రామాలయాల్లో ఘనంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాలు జరిపి వడపప్పు పానకం భక్తులకు అందజేశారు. ప్రజల్ని ఎలాంటి ఇబ్బందులు రాకుండా రక్షించాలని స్వామివారిలను వేడుకున్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తొలి రోజు మూడు వేల మందికి అన్నదానం

పామర్రు, ప్రజాభూమి ప్రతినిధి

పామర్రు పరిధిలో వేంచేసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకలను పురస్కరించి నిర్వహించిన తొలి రోజు అన్న సమారాధన 3000 మంది భక్తులకు నిర్వహించారు. అన్నదాన సంతర్పణకు స్థానిక అక్షయ సి ఫుడ్స్ అధినేత నేరెళ్ల రఘు సారథ్యంలో వారి ప్రతినిధులు 25000 నగదు అందజే శారు. కార్యక్ర మంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ తాడిశెట్టి వెంకటేశ్వరరావు నిర్వహణ అధికారి ప్రసాదరావు టిడిపి నేతలు మండపాక శంకర బాబు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలను చైతన్యం పరచడంలో ప్రజాభూమి పాత్ర అమోఘం

### శ్రీరామ నవమి వేళ ప్రజాభూమి దినపత్రికకు మంత్రి కొల్లు రవీంద్ర కి అందించిన (ప్రజాభూమి ప్రతినిధి) అనంత సురేష్

ప్రజాభూమి, మచిలీపట్నం:

చారిత్రక బందర్‌కోటలోని శ్రీ కోదండరామ స్వామి వారి దేవస్థానంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుక అనంతరం రాష్ట్ర ఎక్సైజ్ మరియు గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కి ప్రజాభూమి దినపత్రికను అందజేశారు.ప్రజల గొంతుకగా ప్రజాభూమిపత్రికలోని వార్తా కథనాలను పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర, ప్రజాభూమి పత్రిక ప్రజల సమస్యలను ప్రతిబింబిస్తూ, వాస్తవాలను వెలుగులోకి తెస్తోందని అభినందించారు. సమాజ హితం కోరే ఇలాంటి మరిన్ని మంచి కథనాలను ప్రచురించాలని, పత్రిక మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ముఖ్య అతిథుల ప్రశంసలుమంత్రితో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు కూడా ప్రజాభూమి పత్రిక పనితీరును కొనియాడారుమచిలీపట్నం డిఎస్పీ ధర్మేంద్ర పత్రిక యొక్క నిష్పక్షపాత వైఖరిని అభినందించారు.మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచే నాని పత్రికా రంగంలో ప్రజాభూమి తనదైన ముద్ర వేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ నేతలు సోమశేఖర్, గనిపిశెట్టి గోపాల్ రామదేను వేణు మరియు ఇతర నాయకులు పాల్గొని పత్రికా యజమాన్యానికి, ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.మచిలీపట్నం ప్రాంత అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాభూమి పత్రిక నిరంతరం కృషి చేస్తూ, ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలని వారు కోరారు.

### శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు జిల్లా ప్రజలకుపోలీసు అధికారులకు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు శ్రీరామనవమి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగను కుటుంబ సభ్యులందరి సమక్షంలో సంతోషంగా జరుపుకొని ఆ శ్రీరాముని శుభ ఆశీస్సులు పొందడం నూతన సంతోషాలను కుటుంబాలలో నింపుకోవాలని కోరారు.

## జిల్లా ఎస్పీని కలిసిన రాష్ట్ర కాపు జేఏసీ చైర్మన్ చందు జనార్ధన్



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణాజిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడును రాష్ట్ర కాపు జేఏసీ చైర్మన్ చందు జనార్ధన్ మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. చల్లపల్లి ప్రాంతంలో చోటుచేసుకున్న ఘటనకు సంబంధించి బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. చల్లపల్లి అగ్రహారంలో నివసించే ముప్పిరిశెట్టి రాణి ఇంటిని అదే గ్రామానికి చెందిన కుట్ర దారులు కిరాయి గుండాలను నియమించుకుని, మారణాయుధాలు, డ్రిల్లింగ్ యంత్రాలతో ధ్వంసం చేయించారన్నారు.బాధితురాలిని హత్య చేసి, ఆమె ఇంటిని కబ్జా చేసే కుట్రతో నిందితులు ఈ దాడికి తెగబడ్డారని ఈ విధ్వంసకాండకు పాల్పడినవారిని, కుట్రపూరితంగా దాడిలో పాల్గొన్న కిరాయి గూండాలను అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు. బాధితురాలి కి కుటుంబానికి ప్రాణహాని ఉందని, వారి కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచారు.రాష్ట్ర కాపు జేఏసీ తరఫున బాధిత కుటుంబానికి పూర్తి మద్దతు ఉంటుందని చందు జనార్ధన్ తెలిపారు.


## నందిగామలో మండే ఎండలు....!

### 12 గంటలకే నిర్మానుష్యంగా మారుతున్న రోడ్లు



ప్రజాభూమి నందిగామ:

ఏపీలో ఎండల తీవ్రత రోజు రోజుకీ భారీగా పెరిగిపోతోంది. మార్చ్ నెలలోనే ఎండల ధాటికి జనం అల్లాడిపోతున్నారు. ఉదయం పదిగంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో జనం బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. సాయంకాలం 5 గంటలు గడిచినా ఎండవేడి మాత్రం తగ్గడం లేదు.నందిగామ రైతు పేట, గాంధీ సెంటర్, భారత్ టాకీస్ రోడ్డు నిర్మానుష్యంగా ఉన్న రోడ్లను చూస్తే రాబోయే పరిస్థితిలో మరింత ఎండలు పెరిగితే జనం ఇళ్లకే పరిమితం అవుతారని తెలుస్తోంది.ఉష్ణోగ్రతల్లో రోజు రోజుకు పెను మార్పులు వస్తున్నాయి. గతేడాదితో పోల్చితే ఇప్పుడు మరింతగా ఎండల ప్రభావం పెరుగుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఉదయం నుండే భగ..భగమంటూ వస్తున్న ఎండలను చూసి ప్రజలు జంకుతున్నారు. వచ్చే రోజుల్లో మరింత రికార్డు స్థాయికి ఎండలు చేరుకునే పరిస్థితులుంటాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.వృద్ధులు పిల్లలు అవసరం ఉంటే తప్ప బయటకి తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.



## గోపు సత్యనారాయణకు 'ప్రజా భూమి' పత్రిక అందజేత

ప్రజాభూమి ప్రతినిధి మచిలీపట్నం రూరల్:

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణను మచిలీపట్నంలో 'ప్రజా భూమి' దినపత్రిక ప్రతినిధి అనంత సురేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజా భూమి దినపత్రిక ప్రతులను అందజేశారు. పత్రికలోని వార్తా కథనాలను పరిశీలించిన గోపు సత్యనారాయణ, పత్రికా యాజమాన్యాన్ని మరియు ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న వాస్తవాలను ధైర్యంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో పత్రికలు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.



**ప్రజా సమస్యలపై గళం విప్పాలి:** "ప్రజా భూమి పత్రికా విలువలను కాపాడుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలవాలి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని మౌలిక వసతులు, పేదల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వార్తలు ప్రచురించడం అభినందనీయం" అని ఆయన పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, పత్రికను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లాలని పత్రికా ప్రతినిధి అనంత సురేష్‌ను ఆయన కోరారు.

## ఏలూరులో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు



ప్రజాభూమిప్రతినిధి-ఏలూరు

ఏలూరు నగరంలోని పలు రామాలయాల్లో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు ముఖ్య అతిథిగా హాజరై పలు ఆలయాల్లో శ్రీ సీతారామ స్వాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్కెట్ యార్డు, కొత్తూరు ఇందిరమ్మ కాలనీ, న్యూ ఫిష్ మార్కెట్, కొమడవోలు, రామానగర్, గానుగులపేట, కొత్తపేట, తూర్పు వీధి, దక్షిణపు వీధి ప్రాంతాల్లోని ఆలయాల్లో ఆలయ కమిటీలు, అర్చక స్వాముల ఆధ్వర్యంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అంకురారోపణం, ధ్వజారోహణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంఘ ఎన్నిక ల్లో నిమ్మల జ్యోతి కుమార్ విజయం

### -రెడ్డి అప్పలనాయుడు చేతుల మీదుగా సత్కారం

ప్రజాభూమిప్రతినిధి-ఏలూరు



ఏలూరు జిల్లా కోర్టులో జరిగిన ఏలూరు న్యాయవాద సంఘం ఎన్నికల్లో జనరల్ సెక్రటరీ (ప్రధాన కార్యదర్శి) గా జనసేన పార్టీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్ గారు 71 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందిన విషయం తెలిసిందే. ఈరోజు ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో రెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిమ్మల జ్యోతి కుమార్ ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. నిమ్మల జ్యోతి కుమార్ మాట్లాడుతూ నా ఈ విజయానికి సహకరించిన ఏలూరు బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులకు, మహిళా న్యాయవాదులకు, తనతోటి సహచర న్యాయవాదులకు కృతజ్ఞతలు, అలాగే ఈ విజయంలో సహకరించిన అబ్బినేని విజయ్ కి టీమ్ సభ్యులందరికీ ధన్యవాదాలు. అలాగే ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడుకి ఏలూరు జనసైనికులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు, మెగా అభిమానులు పాల్గొన్నారు.

## వేలేరుపాడు మండలంలో వాడవాడలా సీతారాముల కళ్యాణ మహోత్సవాలు

ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు



వేలేరుపాడు మండలంలోని పలు గ్రామాల లో వాడవాడలా సీతారాముల కళ్యాణ మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరిం చుకొని ముందుగానే గ్రామాలలో చలువ పందిళ్లు వేసి ఆలయా లను రంగులతో ముస్తాబు చేశా రు. శుక్రవారం ఉదయమే సీతారాముల ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వ హించి మధ్యాహ్నం అభిజిత్ లగ్నం సమయంలో వేద పండితులు సీతారాముల కల్యాణ మహో త్సవాన్ని భక్తజన సందోహం మధ్య శాస్త్రో యుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ప్రజలే కాక పరిసర గ్రామాలలోని భక్తజనులంతా హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. అనంతరం ఆలయాల్లో భక్త కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విందులు ఆరగించారు. ఈ విధంగా రుద్రంకోట, రేపాక గుమ్మ, ఎర్రబోరు, శివకాశిపురం, మేడిపల్లి, మాదారం, భూదేవిపేట, మల్లారం, కన్నయ్య గుట్ట తదితర గ్రామాలలో సీతారాముల కల్యాణ మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు.

## దెందులూరులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

### -మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి చేతుల మీదుగా ప్రారంభోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు



దెందులూరు నియోజకవర్గ ప్రధాన కేంద్రం దెందులూరు గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నూతన కార్యాలయం ఏర్పాటు చేశారు. పార్టీ గ్రామ అధ్యక్షులు కొలుసు గణపతి ఆధ్వర్యంలో నిర్మించిన ఈ కార్యాలయాన్ని దెందులూరు మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి ఘనం గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయిలో కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని, కార్యకర్తలు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పటి కప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలపరచాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యాలయం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# నేడు విజయవాడలో ఐజేయు ప్లీనరీ సమావేశం

- లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు నాయుడు
- పాత్రికేయుల పింఛన్ పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించే అవకాశం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే ఐజేయు 11వ ప్లీనరీ సమావేశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు శనివారం సాయంత్రం ఐదు గంటలకు లాంచనంగా ప్రారంభించనున్నారు. ఈ సమావేశానికి ఐజేయు అధ్యక్షులు కే శ్రీనివాసరెడ్డి, నూతనంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డి సోమ సుందరం తో పాటు 27 రాష్ట్రాల నుంచి 350 మందికి పైబడి ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, మంత్రులు,ఎమ్మెల్యేలు హాజరు కానున్నారు. సమావేశంలో ఐదు రాష్ట్రాల్లో 60 సంవత్సరాల పైబడిన విశ్రాంత పాత్రికేయులకు తమిళనాడు తదితర రాష్ట్రాల్లో నెలకు రూ. 15000/-చొప్పున ఇస్తున్న నెలవారి పింఛన్ పథకం ఏపీలో కూడా అమలు చేయడానికి సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈమెరకు ఆ ప్రకటన కోసం విశ్రాంత పాత్రికేయులు ఆత్రుతతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అదేవిధంగా అర్హులైన జర్నలిస్టులకు ఇల్ల స్థలాలు, మెడిక్లెయిం, పథకాలు పై కూడా సీఎం ప్రకటన చేస్తారని సమాచారం. ఇప్పటికే ఈ మేరకు ఈ డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని సీఎంకు అందజేయడానికి యూనియన్ పెద్దలు సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. కాగా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సీనియర్ పాత్రికేయుల పింఛన్ కల సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఈ సమావేశంలో అయినా సాకారం అవుతుందా లేదా అనేది వేచి చూడాల్సిందే మరి.

## అమీనా పేట విద్యుత్ కార్యాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

ప్రజాభూమిప్రతినిధి-ఏలూరు



శ్రీరామనవమి సందర్భంగా విద్యుత్ శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక అమీనా పేటలో ఉన్న విద్యుత్ కార్యాలయం ప్రాంగణంలోని శ్రీరామాలయంలో స్వామివారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తుల నడుమ సంప్రదాయ బద్ధంగా జరిగిన ఈ కళ్యాణ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మరియు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ సీజీఎంలు కె.యస్.ఎన్. మూర్తి, జి. రామకృష్ణ, రిటైర్డ్ ఎస్ఈ ఎ. రఘునాధ బాబు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె.యం. అంబేద్కర్, టి. శశిధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎల్.వి. శ్రీనివాస్, కే. గోపాలకృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు హాజరై వేడుకలను శోభాయమానం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు తురగా రామకృష్ణ, బలుసు బాబు, ఎం. రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొని భక్తులతో కలిసి శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించారు. స్వామివారి కళ్యాణం అనంతరం భక్తులకు వడపప్పు, పానకం ప్రసాదంగా పంపిణీ చేశారు. అనంతరం సుమారు 2000 మందికి అన్నదానం నిర్వహించి భక్తులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమం భక్తి భావంతో ఘనంగా సాగింది.

## తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామాలయాలకు బెల్లం వితరణ

ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు



తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి, సీతా రామ ఆంజనేయ చౌదరి ఆధ్వర్యంలో శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్నీ రామాలయాలకు పండుగ రోజున పానకం నిమిత్తం ప్రతి సంవత్సరం తపన ఫౌండేషన్ తరపున బెల్లాన్ని, శ్రీరాముని జండాలను కానుకగా ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగా వేలేరుపాడులోని రామాలయాలకు సుమారు నూటానలభై(140) కిలోల బెల్లాన్ని తపన ప్రతినిధి బి, శివరామ్ ప్రసాద్ ద్వారా అందజేశారు, వేలేరుపాడు మండలం లోని యర్రబోరు, జగన్నాధపురం, కన్నాయిగుట్ట, మేడేపల్లి, కోయ మాదారం, కమ్మరిగూడెం, పెద్ద బుర్రతోగు,భూదేవిపేట, రుద్రమకోట మొదలైన గ్రామాల్లో సుమారు 140 కిలోల బెల్లం పంపిణి కార్యక్రమం జరిగింది, ఈ యొక్క కార్యక్రమం లో తపన ప్రతినిధి బి, శివరామ్ ప్రసాద్, బీజేపీ మండల అధ్యక్షులు ఓలేటి, అనిల్(బాలకృష్ణ), గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామాలయాలకు బెల్లం, భగవద్వజాలు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం



శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా రామాలయాలలో సంప్రదాయంగా భక్తులకు ప్రసాదంగా అందించే పానకం తయారీ కోసం అవసరమైన బెల్లాన్ని, భగవద్వజాలను, ఏలూరుకు చెందిన తపన ఫౌండేషన్ అందించినట్లు పోలవరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్, పోలవరం ఏఎంసి వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ తెలిపారు. స్థానిక కోదండ రామాలయంలో శుక్రవారం తపన ఫౌండేషన్ అధినేత గారపాటి సీతారామాంజనేయ చౌదరి, రేణుక దంపతుల ద్వారా పంపిణీ చేయబడిన 24 కిలోల బెల్లాన్ని, భగవద్వజాలను రామకృష్ణ అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గం రామాలయాలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం జరుగుతున్న సందర్భంలో తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో ఐదు నుంచి పది దేవాలయాలకు ప్రతి ఒక్క దేవాలయానికి 24 కేజీల బెల్లము, హనుమత్ ధ్వజాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఆయా దేవాలయాలలో గారపాటి సీతారామాంజనేయ చౌదరి, రేణుక దంపతుల పేరు మీదుగా ప్రత్యేక పూజలు, అర్చనలు వేదాశీర్వచనములు జరిపించినట్లు చెప్పారు.

## శ్రీరామనవమి సందర్భంగా ఏలూరులో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

ప్రజాభూమిప్రతినిధి-ఏలూరు



స్థానిక 8వ డివిజన్ తూర్పు వీధి శివయ్య గుడి సందులో ఉన్న శ్రీరామ మందిరంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని పూలతో అందంగా అలంకరించి, వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కళ్యాణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం భక్తులతో కలిసి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షిస్తూ నిర్వాహకులను అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి పర్వది నం ప్రజలందరికీ సౌభాగ్యం, శాంతి, సుఖసం తోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమా జంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబో యిన శివప్రసాద్, ఎఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, టిడిపి టౌన్ సెక్రటరీ రెడ్డి నాగరాజు, కమిటీ సభ్యులు మద్దుల కుమార్, మడ సుబ్బారావు, బనియన్ రాము, ప్రభాకర్, శ్రావణ్, ఈవో రాధతో పాటు పలువురు నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

## ఆకివీడులో టెన్షన్ వాతావరణం



ప్రజా భూమి ప్రతినిధి-పశ్చిమగోదావరి

జిల్లాలోని ఆకివీడులో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం టెన్షన్ వాతావరణం నెలకొంది. పెదపేటలోని రామాలయాన్ని సందర్శించడానికి వెళ్తున్న డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణరాజును కొందరు వ్యక్తులు అడ్డుకుని దాడికి యత్నించడం ఉద్రిక్తతకు దారి తీసింది. వెంటనే కూటమి నేతలు వారిని అడ్డుకున్నారు. దీంతో మరింత రెచ్చిపోయిన ఆందోళనకారులు.. కూటమి నాయకులపై మేకులు, రాడ్లతో దాడి చేశారు. ఈ దాడిలో పలువురికి గాయాలయ్యాయి. వారిని సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపు చేసేందుకు యత్నించారు. ప్రస్తుతం అక్కడ పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి గొడవలు పెరగకుండా చూస్తున్నారు.

## వాడవాడల ఘనంగా శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవాలు

### అభయ కోదండ రామాలయంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఆగిరిపల్లి మండలంలోని ఆగిరిపల్లి, కలటూరు, శోభనాపురం, చిన్న ఆగిరిపల్లి, ఈదుల గూడెం, నరసింగపాలెం, గోపాలపురం, వట్టిగుడిపాడు తదితర గ్రామాల్లో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. మండలవ్యాప్తంగా భక్తి వైభవం: పలు గ్రామాల్లో స్థానిక కుటుంబాలు, సంఘాల ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు సమర్పిస్తూ సంప్రదాయబద్ధంగా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. అభయ కోదండరామాలయంలో ప్రత్యేక ఆకర్షణ: ఆగిరిపల్లి విజయవాడ రోడ్డులోని శ్రీ అభయ కోదండ రామస్వామి వారి ఆలయంలో నిర్వహించిన కళ్యాణోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేదమంత్రాలు, నాదనీరాజనాల నడుమ సీతారాముల తిరుకళ్యాణం అంగరంగ వైభవంగా జరగగా, ఈ కార్యక్రమాన్ని శుభగిరి శ్రీనివాస సత్సంగ వ్యవస్థాపకులు రత్నాకరం వెంకట రామకృష్ణ దీక్షితులు, ఆలయ అర్చకులు చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. విజయవాడ శ్రీ దుర్గాఅమ్మవారి దేవస్థానం ఆస్థాన నాదనీరాజన బృందం, అగ్నిహోత్రం వైష్ణవి బృందం భక్తి గీతాలతో అలరించగా, సుమారు 5,000 మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.

## శ్రీ సీతారాముల కళ్యాణం.. చూతము రారండి....

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం



శ్రీ సీతారాముల కళ్యాణం.... చూతము రారండి.. మండలంలోని వాడవాడలా శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు కన్నుల పండుగగా, వైభవోపేతం ఓగా జరిపించారు. ఈ క్రమంలో బుట్టాయగూడెం శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్, శిరీష దంపతుల చేతుల మీదుగా ఆలయ అర్చకుడు ఉడతా ఉమామహేశ్వరరావు అర్చకత్వంలో రాముల వారి కళ్యాణం కన్నుల పండుగ జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై రాముల వారి కల్యాణ వైభోగాన్ని తిలకించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్న సమారాధన జరిపించారు హై స్కూల్ సెంటర్ వద్ద శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో గ్రామ పురోహితుడు అనిపెద్ది రామకృష్ణ శర్మ అర్చకత్వంలో గుండుబోయిన మురళీ దంపతులు శ్రీ సీతారామల కళ్యాణాన్ని జరిపించారు. దుద్దుకూరులో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, రాజ్య లక్ష్మీ దంపతులు సీతారామ చంద్రమూర్తి కళ్యాణం జరిపించారు. పురోహితులు అనిపెద్ది విశ్వనాథ శర్మ వేద మంత్రోచ్చారణలతో స్వామి వారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. రెడ్డి గణపవరం పంచాయతీ వీరభద్రపురం రామాలయంలో స్వామి వారి కళ్యాణాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. ఆయా దేవాలయాల వద్ద భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిపించారు.

# సీతారాముల కళ్యాణం కమనీయం

ప్రజాభూమి ప్రతినిధి-చింతూరు



సీతారాముల కళ్యాణం కనుల విందుగా కమనీయంగా అంగరంగ వైభవంగా శ్రీ కోదండ రామాలయం లో శుక్రవారం వైభవోపేతంగా జరిగింది. కళ్యాణ ప్రాంగణంలో సాంప్రదాయ బద్ధంగా చలువ తాటాకు పందిర్లు, భక్తులు సేద తీరేందుకు దాహార్తిని తీర్చేందుకు బెల్లం పానకం ఏర్పాటు చేశారు. భక్త భజన బృందం వారిచే సీతారాముల కల్యాణ పాటలను ఆలపించారు. సుందర మూర్తి రామయ్య సుకుమారి సీతమ్మ, లక్ష్మణుల విగ్రహాలను అద్భుతంగా అలంకరించి కళ్యాణ తంతును ఏర్పాటు చేశారు. స్థానిక ఆదివాసి గిరిజనుల సహకారంతో రామాలయం వద్ద కళ్యాణ ఏర్పాట్లను భక్తులకు సౌకర్యాలను ఏర్పాటు చేయడమైనది. రాములోరి కళ్యాణానికి మండలంలోని అనేక గ్రామాల నుండి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించి ఆనందించారు. మండల కేంద్రంలో భక్తులకు దాహార్తిని తీర్చేందుకు పలు దుకాణదారులు బెల్లం పానకం కేంద్రాలను ఏర్పాటు చేశారు. కళ్యాణ వైభోగంలో భాగంగా భక్తులకు పులిహోర ప్రసాదాన్ని ఆలయ కమిటీ వారు అందజేశారు.

శ్రీ సీతారాముల కళ్యాణం 12 గంటలకు అభిషిక్తా లగ్నమందు క్రతువు నిర్వహించి మంగళ ధారణ మరియు తలంబ్రాలు కార్యక్రమం జరిగింది. మేళ తాళాల మధ్య మంగళ వాయిద్యాలతో కనుల విందుగా కమనీయంగా సాగిన సీతారాముల కళ్యాణం భక్తులను పరవశింపజేసింది. పవిత్ర శబరి నది ప్రవహించే రామాయణ కథలో భాగమైన చింతూరు పరిసర ప్రాంతాలు ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి.

## మోదీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు



ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

పెట్రోల్ ,డీజిల్ పై ఎక్సైజ్ సుంకం తగ్గింపుపై బిజెపి నేతలు మోడీ ప్రభుత్వాకి కృతజ్ఞతలు తెలియజేశారు. డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం రూరల్ బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ అధ్యక్షతన తగ్గించిన పెట్రోల్ డీజిల్ ఎక్సైజ్ సుంకంపై మోదీ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ద్రాక్షారామ బిజెపి పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న హసన్ బాద సర్పంచ్, రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు, మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకటరావు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పుల్లెల రామమూర్తి తదితర బిజెపి నాయకులు మాట్లాడుతూ పశ్చిమాసియా దేశాలలో యుద్ధ ప్రభావం వలన పెరిగనున్న ధరల ప్రభావం మన దేశ ప్రజలపై పడకుండా మోదీ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పెట్రోల్ పై ఉన్న 13 రూపాయల ఎక్సైజ్ సుంకాన్ని 3 రూపాయలకు తగ్గించడమే కాకుండా, డీజిల్ పై ఉన్న ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా ఎత్తివేశారని తద్వారా పెట్రోలు డీజిల్ ధరలు తగ్గనున్నాయని తెలియజేస్తూ మోదీ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పాల్గొన్నారు.

## ప్రపంచానికే ఆదర్శం సీతారాములు



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

సీతారాముల దాంపత్యం ప్రపంచానికే ఆదర్శమని టి. టి.డి హిందూ ధర్మప్రచార పరిషత్ సభ్యులు పరస రాధాకృష్ణ పేర్కొన్నారు. వేగేశ్వరపురం శ్రీరాంనగర్ రామాలయంలో శుక్రవారం జరిగిన సీతారామకళ్యాణోత్సవానికి ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరించారు.గత ఇరవై సంవత్స రాలుగా శ్రీరామ నవమి వేడుకలను విన్నూత్న రీతిలో నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలి పారు. నలభై గృహాల్లో సీతారాముల ఉత్సవమూర్తులకు పూజలుచేసి పెండ్లి పేరంటం నిర్వహిం చారు. నవమి రోజున ఆలయంలోపల మూల విరాట్టు కు కళ్యాణంతోపాటు ఆరుబయట ఉత్సవమూర్తులకు కళ్యాణం నిర్వహించి గ్రామస్తులకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేసారు.

## అమలాపురం వైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

శ్రీరామనవమి సందర్భంగా అమలాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పచ్చిగోళ్ల జనార్దన రావు కళ్యాణ మండపంలో శ్రీ సీతారామ కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది వానపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రధాన అర్చకులు శాస్త్రోక్తముగా అత్యంత వైభవంగా భక్తులకు కళ్యాణ ఘట్టాలను కనులకు కట్టినట్టుగా కనువిందు చేసే విధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని సేకరించారు ఆయా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు సంఘ గౌరవాధ్యక్షుడు యెశీదూరి వేంకట్రామయ్య, అధ్యక్షుడు నంబూరి సత్యనారాయణమూర్తి, కార్యదర్శి నంబూరి నరేష్, ఉత్సవ కమిటీ చైర్మన్ అప్పన వీరన్న కో చైర్మన్ లు పచ్చిగోళ్ళ సోమరాజు, నూలు శ్రీనివాసు తదితరులు వారి వారి సేవలు అందించారు,

## జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని తరలించి వద్దు

### - ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కి వినతి



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

మండల కేంద్ర మైన తాళ్లపూడి లో బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని తరలించకుండా చూడాలని, మాదిగ ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని కోరుతూ ఎం.ఆర్.పి.ఎస్ నాయ కులు, తాళ్లపూడి మాదిగ పెద్దలు, జగజ్జీవన్ రాం యువజన సంఘం సభ్యులు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ను కోరుతూ గ్రీవిన్స్ లో ఆయనకు ఒక వినతి పత్రాన్ని అందించారు. తన స్థలం ముందు దారికడ్డంగా జగజ్జీవన్ రాం విగ్రహాన్ని తొలగించాలన్న విషయం పై కోర్ట్ లో వచ్చిన తీర్పు మేరకు విగ్రహ తొలగింపు చర్చనీయాంశం అయింది. అధికారులు, నాయకులు సమాలోచనలు చేస్తూ, కోర్టు ఉత్తర్వులు కు భంగం కలగ కుండాను అలాగే జగజ్జీవన్ రామ్ అభిమానుల, దళిత సంఘాల మనోభావాలు దెబ్బతినకుండా, స్థల యజమాని కోర్టు ఆదేశాలు అమలు జరగటం లేదనే వాదన రాకుండా తగిన చర్యలు కోసం ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యం లోనే శుక్రవారం తాళ్లపూడి జగజ్జీవన్ రాం యువజన సంఘ సభ్యులు, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు, ఎమ్మెల్యే ముప్పిడి నిర్వహించిన గ్రీవెన్స్ కు హాజరై వినతి పత్రాన్ని అందించారు. ఎమ్మెల్యే ను కలిసిన వారి లో కె.బి. గాంగెయుడు, ఐనపర్తి రాజేంద్ర ప్రసాద్, జిల్లా ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు గెడ్డం వినోద్, నియోజక వర్గ ఎం.ఆర్.పి.ఎస్ ఇంచార్జి ముప్పిడి దేనియేలు, కొడమంచిలి విజయ్ కుమార్, తమిర్చి ఆనంద్ బాబు, రాచర్ల విజయ్ బాబు తదితరులు ఉన్నారు.

## మంత్రి ఆనంను వెంకన్న కళ్యాణానికి ఆహ్వానించిన డిప్యూటీ కమిషనర్

### కోనసీమలో వాడపల్లి దేవస్థానంలో దివ్య కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహణకు సన్నాహాలు



ప్రజాభూమిప్రతినిధి - కొత్తపేట

కోనసీమలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్స వాల సందర్భంగా ఆహ్వాన పత్రికను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికు ఆలయ డిప్యూటీ కమిషనర్, ఈఓ నల్లం సూర్యచక్రధరరావు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ, కోనసీమ ఆధ్యాత్మిక ప్రాధాన్యతను మరింత పెంచేలా మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని సూచించారు. సుదూర ప్రాంతాల నుండి భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దర్శన సౌకర్యాలు, తాగునీరు, ప్రసాదాల పంపిణీ, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య శిబిరాలు, భద్రతా చర్యలు వంటి అన్ని అంశాలలో సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కూడా పేర్కొన్నారు.

# ఆదర్శప్రాయమైన రాముని జీవితం మనందరికీ మార్గదర్శకం

- మంత్రి కందుల దుర్గేష్
- శ్రీరామనవమి సందర్భంగా రాజమహేంద్రవరం, నిడదవోలు రామాలయాల్లో మంత్రి దుర్గేష్ ప్రత్యేక పూజలు
- రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దుర్గేష్..నిండైన తెలుగుదనంతో పంచెకట్టులో దర్శనమిచ్చిన మంత్రి దుర్గేష్
- రూ.2.90 కోట్లతో ఉనకరమిల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేశామని మంత్రి దుర్గేష్ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం / నిడదవోలు

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం రాజమహేంద్రవరం, నిడదవోలు ప్రాంతాల్లో పర్యటించి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత రాజమహేంద్రవరం లోని శాటిలైట్ సిటీలో కళాకారుల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసంత నవరాత్రి శ్రీ సీతారామ కళ్యాణ 26వ వార్షికోత్సవానికి మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అక్కడ హనుమత్ సీతారామ లక్ష్మణ సమేత శ్రీరామాలయం నందు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిడదవోలు కాపుల వీధి రామాలయ నిర్వహణ కమిటీ ఆహ్వానం మేరకు నిడదవోలు పట్టణంలోని శ్రీ సీతాసమేత శ్రీరామచంద్ర స్వామి, ఉనకరామిల్లి, పందలపర్రు లోని రామాలయాలను సందర్శించగా..ఆలయ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ నిండైన తెలుగుదనంతో ఉట్టిపడేలా పంచెకట్టుతో దర్శనమివ్వడం అందరినీ ఆకట్టుకుంది. భద్రాచలం, ఒంటిమిట్ట తరహాలో నిడదవోలు నియోజకవర్గంలో సీతారాముల కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉనకరమిల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సీతారాముల కళ్యాణం కనులారా వీక్షించే మహత్ భాగ్యం కల్గినందుకు అదృష్టంగా భావిస్తున్నానన్నారు. వరుసగా కేబినెట్ సమావేశం, అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఉన్నప్పటికీ నిడదవోలు నియోజక వర్గంలో జరిగే సీతారాముల కళ్యాణమహోత్సవానికి రావాలని సంకల్పించి ఉనకరమిల్లి ఆలయానికి వచ్చానన్నారు. గతేడాది శ్రీరామనవమి ఉత్సవాలకు వచ్చినప్పుడు స్థానికంగా రహదారి బాగోలేకపోతే స్థానికుల వినతి మేరకు రూ.70 లక్షలతో కాటకోటేశ్వరం నుండి ఉనకరమిల్లి వరకు అద్భుతమైన రహదారి ఏర్పాటుకు కృషి చేశానని తెలిపారు. అదే విధంగా రూ.15 లక్షలతో డ్రైన్లు నిర్మించామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో పల్లెపండుగ 1.0 ద్వారా నిడదవోలు నియోజకవర్గ వ్యాప్తంగా రూ.12.80 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా అందులో రూ. 12.80 లక్షలతో ఉనకరమిల్లిలో అభివృద్ధి చేశామన్నారు. పల్లెపండుగ 2.0 ద్వారా మరో 13.80 లక్షలతో, రూ.5 లక్షల జిల్లా పరిషత్ నిధులతో, రూ.1.80 లక్షల నరేగా నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. ప్రత్యేకించి కేంద్ర ప్రభుత్వ శాస్కి నిధులతో రూ.1 కోటితో ఉనకరమిల్లిలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయించానని మంత్రి దుర్గేష్ వివరించారు. మొత్తం 2 కోట్ల 80 లక్షల 90 వేల రూపాయలతో ఉనకరమిల్లి అభివృద్ధికి పాటుపడ్డామన్నారు. గ్రామంలో ఎల్ వోసీ క్రింద ఇద్దరికి రూ.7 లక్షలు, సీఎంఆర్ఎఫ్ క్రింద రూ. 3.47 లక్షలు బాధిత లబ్ధిదారులకు అందించామన్నారు. స్థానిక రామాలయాల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపించామని త్వరలోనే నిధులు మంజురు అవుతాయని, గోదావరి పుష్కరాల నాటికి ఆ ఆలయాలు సరికొత్త రూపు సంతరించుకుంటాయన్నారు. రుడా ద్వారా డ్రైన్ల నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయించానన్నారు. దేవాదాయ శాఖ ద్వారా కామన్ గుడ్ ఫండ్ క్రింద పురాతన శివాలయ అభివృద్ధికి నిధులు కోరానన్నారు. త్వరలోనే సంబంధిత నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. ఎమ్మెల్యే, మంత్రినై ప్రజా సేవకుడిగా తాను పనిచేస్తున్నానంటే అందుకు సీతారాముడి ఆశీస్సులు, ప్రజలు కల్పించిన అవకాశమే కారణం అన్నారు. రాబోయే 3 ఏళ్లలో నిడదవోలు నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే శ్రీరామనవమి నాటికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. “లోకాభిరాముడు, ఆదర్శ పురుషుడు ఆ శ్రీరామచంద్రుని జన్మదినం మనందరికీ స్ఫూర్తిదాయకం. ధర్మ రక్షణే ధ్యేయంగా సాగిన రాముని జీవితం నిత్యం అనుసరణీయం.ధర్మబద్ధమైన పాలనకు, ఆదర్శవంతమైన జీవనానికి రాముడు నిలువుటద్దం. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ పవిత్రమైన రోజున ప్రతి ఒక్కరూ రామనామ స్మరణతో పునీతులు కావాలి.. రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలి. ఆ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలి.” అని భగవంతుణ్ణి ప్రార్థించానని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు, దేవాలయాల కమిటీల సభ్యులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

శ్రీరామ నవమి సందర్భన్గా తాళ్లపూడి మండలం లోని పలుగ్రామాల్లో ఉన్న రామాలయాల్లోనూ, ప్రత్యేక ప్రదేశాల్లో, గ్రామాల కూడల్లులోను శ్రీరామ కల్యాణం వేడుక కార్య క్రమాలు నిర్వహించారు. మండల కేంద్ర మైన తాళ్లపూడి లో మదన గోపాల స్వామి ఆలయం లో అప్పన బ్రదర్స్ అద్వర్యం లో కల్యాణోత్సవం జరిగింది. శ్రీరామ నవమి ని కొన్నేళ్లు నుండి వతనుగా అనంతం వారి విధి లోని సాయి నాధుని ఆలయ ప్రాంగణం లో చేపడుతున్నట్లే, అనంతం రాజశేఖర్, గోకవరపు మాణిక్యం దంపతులు పీటల మీద కూర్చొగా, రవి శర్మ కళ్యాణం నిర్వహించారు. తాళ్లపూడి సాయి నాధుని ఆలయంలో కొండూరి రాజా లక్ష్మి కుటుంబంతో జంధ్యాల గంగాధరం కల్యాణం చేయించారు. కాపుల రామాలయం వద్ద బొర్రా శ్రీరామ మూర్తి దంపతులు కల్యాణ ఉత్సవాన్ని భాస్కర మూర్తి అర్చకత్వం లో కళ్యాణం జరిగింది. ప్రక్కిలంక గ్రామం లో భక్త ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం లో సొలస గాంధీ, సొలసా విశ్వనాధం దంపతులు కల్యాణ ఉత్సవాన్ని నిర్వహించారు. ప్రక్కిలంక గ్రామం లో కళింగ వీధి లో గల రామాలయా ప్రాంగణం లో శ్రీరామ నవమి సందర్భంగా కౌతవరపు విశ్వనాధ శర్మ కల్యాణ ఉత్సవాన్ని నిర్వహించారు. అన్నదేవరపేట మెరక వీధిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో పెద్దింటి శ్యామ్ ఆధ్వర్యం లో కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం భగవద్గీత పాఠశాల విద్యార్థులు భగవద్గీత మరియు ఇతర శ్లోకాలు చెప్పడం, భగవద్గీతలోని అధ్యాయాలను ప్లే కార్డులుగా ప్రదర్శించడం జరిగింది. అల్లూరి విక్రమాదిత్య అతిథిగా హాజరయ్యారు.

## రెడ్డిపల్లి శ్రీ రామాలయానికి రూ.50 వేల విరాళం



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

అమలాపురం రెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ రామాలయానికి రూ.50, వేల విరాళాన్ని కరాటం శేషు అందజేశారు. ఈ విరాళాన్ని తమ తండ్రి కీర్తిశేషులు కరాటం వెంకటేశ్వర రావు (తాతాజీ) మరియు వారి సోదరుడు కరాటం ఫణి చంద్రశేఖర్ జ్ఞాప కార్థంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్, కరాటం దొర బాబు, కరాటం సురేష్, జానకి దంపతులు, కరాటం మనోహర్, జి. ధర్మరాజు, కంచెర్ల బాబులు, రేలంగి ముకుందరావు, నిమ్మకాయల సీతయ్య నాయుడు, సపిరెడ్డి వెంకటేశ్వ రరావు గపాల్గొని దాతను అభినందించారు,

## జొన్నాడ-పాట్టిలంక మార్గంలో ప్రమాద ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

### ప్రమాదాలను తగ్గించేందుకు శాశ్వత పరిష్కారాలపై కసరత్తు చేస్తున్నాం" : ఎస్ఐ జి నరేష్



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు మండలం పరిధిలోని జొన్నాడ నుండి పొట్టిలంక వరకు ఉన్న రహదారిపై తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక బృందం విస్తృతంగా పర్యవేక్షణ నిర్వహించింది. డీఎస్పీ సుంకర మురళి, సీఐ విద్యాసాగర్, ఆలమూరు ఎస్ఐ జి నరేష్ ఆధ్వర్యంలో ఈ పరిశీలన జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ బీ కృష్ణమూర్తి, టీమ్ లీడర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ మేనేజర్ కె బాల సుబ్రహ్మణ్యం, టోల్ ఆఫీసర్ కెవీవీఎస్ఎన్ రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు. పర్యవేక్షణలో భాగంగా ఆలమూరు మండల పరిధి లో సుమారు 6 ప్రమాద ప్రాంతలైన జొన్నాడ ఇసుక ర్యాంప్ మార్గం, జొన్నాడ ఆంజనేయ స్వామి గుడి పరిసరాలు, మూలాస్థానం ఊళ్ల లో వెళ్లే హైవే భాగం, చొప్పళ్ళ లాకులు, చెముడు లంక, మడికి సెంటర్ వంటి ప్రాంతాలను ప్రమాదాల ప్రాంతాలుగా గుర్తించారు. ఈ సందర్భంగా అధికారులు ఆలమూరు ఎస్ఐ జి నరేష్ మాట్లాడుతూ,“ప్రజల ప్రాణ భద్రత మా ప్రథమ కర్తవ్యం అని ప్రమాదాలు తరచుగా జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ శాశ్వత నివారణ చర్యలు చేపట్టే దిశగా సమగ్రంగా అధ్యయనం చేస్తున్నాం. లైటింగ్ సౌకర్యం, హెచ్చరిక సైన్‌బోర్డులు, రోడ్డు గుర్తులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు” అని తెలిపారు. అలాగే రహదారి పక్కన స్పష్టమైన సూచికలు, రాత్రి సమయంలో సరిపడ లైటింగ్, వేగ నియంత్రణ చర్యలు తీసుకోవాలని అధికారులు చర్చించారు. గ్రామాల మధ్యగా వెళ్లే హైవే ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పరిశీలన ద్వారా గుర్తించిన సమస్యలపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. స్థానిక ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించి జాగ్రత్తగా ప్రయాణించాలంటూ విజ్ఞప్తి చేశారు.

## ఆలయ ధ్వజస్థంభ ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందజేసిన వెల్లంకి సుధాకర్ బాబు దంపతులు



ప్రజాభూమి ప్రతినిధి - ఏటపాక

మండల పరిధిలోని సీతాపురంలో తిరుమల తిరుపతి దేవస్థానం సహాయంతో నిర్మించిన రామాలయానికి శుక్రవారం ధ్వజ స్తంభం ఏర్పాటు చేసినందుకు ఐన ఖర్చు నగదు రూ. 12,116 వెల్లంకి సుధాకర్ బాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ గ్రామంలో ఎటువంటి కార్యక్రమం జరిగిన తక్షణ సహాయం అందజేస్తున్నట్టు తెలిపారు. మా తాతల కాలం నుంచి పార్టీలకి అతీతంగా గ్రామానికి అండగానే నిలుస్తున్నామని తద్వారా ఆత్మ సంతృప్తి కలుగుతోందన్నారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు మరిన్ని చేయాలని ముందుకు వెళ్తున్నాను అన్నారు. కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కుందాలపల్లి గ్రామాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించాలి : జీవి సుందర్



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలా పురం సంచలనమైన పి గన్నవరం మండలం కుందాలపల్లి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు విషయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ బాధిత గ్రామానికి ఇప్పటివరకు రాకుండా వాస్తవాలను వక్రీకరించి జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కు తప్పుడు నివేదిక ఇచ్చాడని అక్కడ అంతా ప్రశాంతంగా ఉందని అవాస్తవాన్ని నివేదిక ఇచ్చాడని మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ తనయుడు యువ నాయకుడు జీవి సుందర్ ఆరోపించారు. శుక్రవారం అమలాపురం ఈదరపల్లి లోని స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జివి సుందర్ కలెక్టర్ ఈ విషయంలో వ్యవహరించిన తీరు పట్ల నిప్పులు చెరిగారు. కుందాలపల్లి లో జరిగిన ఎస్సీ ఎస్టీ అత్యాచార సంఘటన లో సంఘటన జరిగిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా పర్యటించి బాధితులకు అండగా ఉండి వాస్తవాన్ని నివేదిక ఇవ్వాల్సి ఉండగా సంఘటన జరిగి పది రోజులు దాటిన ఇప్పటివరకు గ్రామాన్ని సందర్శించకుండా అబద్ధాలతో కూడిన నివేదికలను జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్కు ఇచ్చి సంఘటనను తప్పుదారి పట్టించి బాధితుల పట్ల ఘోరమైన అన్యాయాన్ని చేశాడని సుందర్ విమర్శించారు. కుందాలపల్లిలో ఎన్నో సంవత్సరాలుగా మైనార్టీ లైన దళితుల పట్ల కుల వివక్షత జరుగు తుదన్నారు. తాగే నీరు రోడ్లు పరిశుభ్రత అన్ని విషయాల్లో వర్ణ వివక్షత కొనసాగుతుందన్నారు ఈ నెల 16న మరణించిన వ్యక్తి శవాన్ని అంత్యక్రియలకు తీసుకు వెళుతుంటే ఇది దారి కాదు అని కొంతమంది దౌర్జన్యంగా మృతదేహాన్ని కింద పడేసి తీసుకువెళుతున్న వారిపై దాడి చేసి కొట్టారని జీవి సుందర్ ఆరోపించారు, ఇంత జరిగినా తాను మూడు రోజుల తర్వాత కుందాలపల్లి వెళ్లి బాధితులను పరామ ర్శించి ఆందోళన చేస్తే గానీ పోలీసులు కేసు నమోదు చేయలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టర్ తప్పుడు నివేదికపై ప్రశ్నించేందుకు తాను అపాయింట్మెంట్ కోరగా మాట్లాడదాం రమ్మని అన్నారని తీరా వెళితే ఫోన్ లిఫ్ట్ చేయలేదని సుందర్ ఆరోపించారు. కుందాలపల్లిలో దళితులపై జరిగిన దాడి అనంతరం వ్యవహా రించిన తీరు చాలా బాధాకరమని జీవి సుందర్ ఆవేదన చెందారు. దీనిపై దశల వారి పోరాటం చేస్తానని ఆయన హెచ్చరించారు.

ప్రజాభూమి



శనివారం 28 మార్చి 2025

# హిందూ,ముస్లింల ఐక్యత సుస్థిరతకు నిదర్శనం

## -సంయుక్తంగా శ్రీరామనవమి వేడుకలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూ, ముస్లింల ఐక్యత సుస్థిరతకు నిదర్శనంగా నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు. పట్టణంలోని జామియా ఈద్గా సర్కిల్ లో శుక్రవారం రియల్ ఎస్టేట్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి కార్యక్రమంలో హిందూ ముస్లింలు ఐకమత్యంగా పాల్గొని పానకం, పెసరబ్యాళ్లు పంచిపెట్టారు. శ్రీరామనవమి వేడుకలను శాంతియుతంగా, స్నేహపూర్వక వాతావరణంలో అన్నదమ్ముల్లా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, భారత దేశం భిన్న మతాలు విభిన్న సంస్కృతుల సమ్మేళనమని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ హృదయమని, వేలాది కులాలు, భాషలు, సంస్కృతులు, ఆచారాల బహుజన సాంస్కృతిక విశాల దేశమని తెలిపారు. అన్ని సంస్కృతులను మతాల్ని గౌరవిస్తూ తమ మతాల్ని, తమ ఆచార, సంస్కృతులను ఆచరించే గొప్ప దేశం భారత దేశమన్నారు. శ్రీరామచంద్రుల జీవితంలోని సామరస్యం శాంతి,సౌభ్రాతృత్వం, సుగుణాలను ప్రతి భారతీయుడు ఆచరించాలని సూచించారు. దేశంలో ప్రతి పండుగను కుల,మతాలకు అతీతంగా జరుపుకుని ఒకరినొకరు గౌరవించుకోవడం, ప్రతి భారతీయుడు విధి అన్నారు. దేశంలో అభివృద్ధి సుస్థిరత, జాతీయ సమైక్యత అఖండభారతాన్ని సాధించేందుకు కుల మతాలకు అతీతంగా ఒకరినొకరు గౌరవించుకోవాలన్నారు. ప్రతి పండుగను సోదర భావంతో, ఐక్యతతో జరుపుకుని ఆచరణాత్మక రూపంలో శాంతియుతంగా మెలిగినప్పుడే దేశం అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమర్ ఫరూఖ్ ఖాన్, డిఎల్ఎస్ శేఖర్, ఆదెప్ప, రజాక్, నజీర్, ఖదీర్, సూరి, జబీ, కిరణ్, మాధవ, లోకి, అశ్వత్థ, జహూర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రపై ర్యాలీ

## -హాజరుకానున్న కలెక్టర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుండి శనివారం స్వచ్ఛంద్రా –స్వర్ణాంధ్రపై ర్యాలీ ప్రారంభించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, తహసిల్దార్ వెంకటేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి దామోదరమ్మ, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలోని మున్సిపాలిటీ, మండల పరిషత్, ప్రైవేట్, కార్పొరేట్ అన్నీ పాఠశాలల హెచ్ఎంలకు, కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు "స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. సంపూర్ణ పారిశుద్ధ్యం మెరుగులో నిర్వహించే ర్యాలీకి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీకి 8, 9వ తరగతులు చదువుతున్న విద్యార్థులను, ఇంటర్ డిగ్రీ చదువుతున్న విద్యార్థులు సైకిల్ తో పాటు హాజరు కావాలన్నారు. ఆయా విద్యాసంస్థల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులను తీసుకురావాలన్నారు. విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు, ఉత్సాహవంతులు కూడా పాల్గొనవచ్చన్నారు. అధిక సంఖ్యలో ఆయా వర్గాలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





ప్రజాభూమి ఎన్ పి కుంట
మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి అనేది హిందూ మతంలో విష్ణువు యొక్క ఏడవ అవతారమైన శ్రీరామచంద్రుని జన్మదినాన్ని జరుపుకునే అత్యంత పవిత్రమైన పండుగ. మండల పరిధిలోని ఎన్ పి కుంట, రెడ్డివారి పల్లి, పెడబల్లి, కొత్తపల్లి ,టి ఎన్ పల్లి, మండెం వారి పల్లి, దిగవపల్లి, గూటిబైలు, ధనియాని చెరువు గ్రామాలలో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు రాత్రి సమయంలో స్వామివారి ఊరేగింపు భజన కార్యక్రమం గ్రామస్తుల సమక్షంలో నిర్వహించారు

# ఇంటర్మీడియట్ 2026, 27 సంవత్సరానికి సంబంధించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి.

## ఏపీ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఓబుల్ రెడ్డి

ప్రజాభూమి, పుట్లూరు.
పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు పాఠశాల ఆవరణలోనే జూనియర్ కళాశాల కూడా కలదు. ప్రస్తుతం 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరడానికి ఆన్లైన్ దరఖాస్తులు ప్రారంభమయ్యాయని వీటిని వినియోగించుకోవాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు ఓబుల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో సాధించిన మార్కుల ( జిపిఏ) ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుందనీ దరఖాస్తుకు చివరి తేదీ ఏప్రిల్ 30, ఈ స్కూల్లో చదువుకోవడానికి మీరు ఒక్క పైసా కూడా ఖర్చు చేయనవసరం లేదు. సంపూర్ణ ఉచిత విద్య అందించబడుతుంది.అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన,ప్రశాంతమైన వాతావరణం మరియు నాణ్యమైన వసతులు ఉచిత విద్యతో పాటు ఉజ్వల భవిష్యత్తుకు భరోసా. తల్లిదండ్రులారా! మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ఈ అద్భుతమైన అవకాశాన్ని వెంటనే వినియోగించుకోండి. ఆలస్యం చేయకుండా ఏప్రిల్ 30 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# వైకాపాచే పానకం, పెసరపప్పు పంపిణి

ప్రజాభూమి, హిందూపురం టౌన్
శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని సడ్లపల్లిలో పానకం, పెసర బాళ్ళు పంపిణీ చేశారు. తొలుత శ్రీరాముడి చిత్రపటానికి పూలమాలలు వేసి




ప్రత్యేక పూజలు నిర్వహించారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానికులకు పానకంతో పాటు పెసరపప్పు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు ఇన్చార్జిలు శబరీష్ రెడ్డి, కురుబ శ్రీనాథ్, మున్సిపల్ విభాగం నాయకులు లక్ష్మిరెడ్డి, మీడియా కో-ఆర్డినేటర్ ప్రణయ్ రెడ్డి, హరిగోపాల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, అశ్వర్థ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, నంజుండరెడ్డి, విప్రో మారుతి, అనిల్ రెడ్డి, అగ్రంపల్లి శివ, సునీల్ రెడ్డి, మూలింటి శ్రీనివాసరెడ్డి, డిష్ హనుమంతరెడ్డి, మారుతి, శివయ్య, రామయ్య, నాగప్ప, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యంతో స్వయం సమృద్ధి సాధించాలి
- అనంతపురంలో కేవీఐసి ఆధ్వర్యంలో ఘనంగా 'ఆత్మనిర్భర్ భారత్' ఉత్సవం

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం
ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యంతో స్వయం సమృద్ధి సాధించాలని భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీకి చెందిన కేవీఐసి ఛైర్మన్ మనోజ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం అనంతపురం నగరంలోని న్యూటౌన్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద, విజయవాడలోని ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ రాష్ట్ర కార్యాలయం వారు నిర్వహించిన శిక్షణ పూర్తి చేసుకున్న మొత్తం 430 మంది సాంప్రదాయ చేతివృత్తి కళాకారుల లబ్ధిదారులకు పనిముట్లు/పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల ఎమ్మెస్ ఎం ఇ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీకి చెందిన కేవీఐసి ఛైర్మన్ మనోజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేవీఐసి ఛైర్మన్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ అనంతపురంలో ఖాదీ గ్రామ పరిశ్రమల కమిషన్ కే వి ఐ సి ఆధ్వర్యంలో 'ఆత్మనిర్భర్ భారత్' ఉత్సవం ఘనంగా నిర్వహించబడిందన్నారు. 'వోకల్ ఫర్ లోకల్', 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' 'వికసిత్ భారత్' సంకల్పంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇది కేవలం రాజకీయ కార్యక్రమం కాదు, మన సంస్కృతిని స్వయంశక్తిని చాటిచెప్పే ఉత్సవం అని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనేకమంది చేతివృత్తుల కళాకారులకు ఆధునిక యంత్రాలు పనిముట్లను పంపిణీ చేశామన్నారు. ఉపకరణాలు పొందని వారు తమ వివరాలను కార్యాలయంలో సమర్పించాలని, శిక్షణ అనంతరం ప్రతి ఒక్కరికీ ఆధునిక పనిముట్లు అందజేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. గత 11 ఏళ్లలో ఖాదీ ఉత్పత్తుల విక్రయాలు గణనీయంగా పెరిగాయని, గతంలో 30–32 వేల కోట్లుగా ఉన్న అమ్మకాలు, ప్రస్తుతం 1.70 లక్షల కోట్లకు చేరడం విశేషమన్నారు. ఖాదీ కేవలం ఒక వస్త్రం మాత్రమే కాదు, అది ఒక ఉద్యమం మరియు ఒక గొప్ప ఆలోచన అని ఆయన పేర్కొన్నారు. మహాత్మా గాంధీ వారసత్వమైన ఖాదీని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత 11 ఏళ్లలో ఎంతో ఉన్నత స్థానానికి తీసుకెళ్లారని కొనియాడారు. ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, వడ్రంగులు మరియు కుమ్మరి వంటి సంప్రదాయ వృత్తుల వారికి ప్రభుత్వం శిక్షణ మరియు పనిముట్లు అందజేస్తోందని చెప్పారు. వారికి శిక్షణతో పాటు మార్కెటింగ్ సౌకర్యాలు, ఎగ్జిబిషన్లు, ఆన్లైన్ విక్రయాలు పి ఎం ఈ జి పి పథకం ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత ఉద్యోగాల కోసం బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, వారి ఇంటి వద్దే ఉపాధి పొందేలా పటిష్టమైన వ్యవస్థను ప్రధాని రూపొందించారని ఆయన అన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంతో తమ బృందం దేశవ్యాప్తంగా పర్యటిస్తోందని, నిన్న ఛత్తీస్గఢ్లో, అంతకుముందు గుజరాత్, మహారాష్ట్ర, హర్యానా, అస్సాం, కేరళ వంటి రాష్ట్రాల్లో కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. అనంతపురంలో సుమారు 500 మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్లు మరియు ఇతర పనిముట్లు పంపిణీ చేశామని, ?మిషన్లు అందని మహిళలకు తదుపరి విడతలో ఖచ్చితంగా అందజేస్తామని, భవిష్యత్తులో పిండి గిరణి వంటి యంత్రాలను కూడా అందిస్తామన్నారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని, ప్రతి భారతీయుడిని స్వయంశక్తివంతుడిగా మార్చడమే తమ లక్ష్యమన్నారు. యువత కేవలం ఉద్యోగాల కోసం వెతకడమే కాకుండా, ఇతరులకు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం పి ఎం ఇ జి పి ద్వారా 50 లక్షల వరకు రుణం 35 శాతం వరకు సబ్సిడీ పొందే అవకాశం ఉందని వివరించారు. అతిగా మొబైల్ వాడకానికి దూరంగా ఉండాలని, సంతోషంగా ఉంటూ ఇతరులను నవ్వించాలన్నారు. చివరగా 'భారత్ మాతా కీ జై' మరియు 'జై శ్రీరామ్' నినాదాలతో ప్రసంగాన్ని ముగించారు. ఈ సందర్భంగా 430 మంది సాంప్రదాయ చేతివృత్తి కళాకారుల లబ్ధిదారులకు 414 పనిముట్లు/పరికరాలను కేవీఐసి ఛైర్మన్ పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీఐసి డిప్యూటీ సీఈవో మదన్ కుమార్ రెడ్డి, డిప్యూటీ సీఈవో నల్లముత్తు, స్టేట్ డైరెక్టర్ క్రీప్, బెంగళూరు డైరెక్టర్ మోహన్ రావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాసయాదవ్, చేనేత జౌళి శాఖ ఏడి వరప్రసాద్, హ్యాండ్లూమ్స్ అభివృద్ధి అధికారి బసవరాజు, కేవీఐసి రవి, దాదాపు 80 ఖాదీ సంస్థలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.






# కన్నులపండువగా సీతారాముల కళ్యాణోత్సవం

## -భక్తులతో కిటకిటలాడిన రామాలయాలు -పెద్ద ఎత్తున ప్రసాద వితరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్
శ్రీ రామనవమిని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలో పలు ప్రాంతాలలో వెలసిన ఆంజనేయ, శ్రీరామాలయాల్లో వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం జరిగింది. సూగూరు అంజినేయ స్వామి, ముద్దిరెడ్డి పల్లిలోని శ్రీపాండురంగనాథ స్వామి, త్యాగరాజ్ నగర్, డిఆర్ కాలనీ తదితర ప్రాంతాలలో వెలసిన శ్రీరాముని ఆలయాల్లో ఉత్సవాలు పెద్ద ఎత్తున జరిగాయి.



ఉత్సవ కమిటీ ప్రతినిధులు, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు. సూగూరు అంజినేయ స్వామి ఆలయంలో స్వామి వారి శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా కళ్యాణోత్సవం, రథోత్సవం జరిగింది. స్థానిక పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ వైసీ చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తదితరులు ఎంపీకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. సీతా లక్ష్మణ సమేత శ్రీరామ ఆంజనేయ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ శుభ ముహూర్తంలో సీతారాముల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఉట్ల పరుష నిర్వహించారు. ఇందులో విజేతలకు బహుతమతితో పాటు బంగారు డాలరును అందించారు. సూగూరులో జరిగిన సీతా రాముల కళ్యాణోత్సవంలో బాలకృష్ణ పీఏలు వీరయ్య, బాలాజీ, ఆలయ కమిటీ అధ్యక్షులు వైసి చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మెన్ రమేష్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, సంబూరి సతీష్ తో పాటు టిడిపి నాయకులు, పలువురు మాజీ కౌన్సిలర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి 7 గంటల నుండి లంకాదహన కార్యక్రమము అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు వివిధ ప్రజా, రాజకీయ, కుల, తదితర సంఘాల ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాదంతో పాటు పానకం, పెసర బ్యాళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి నరసింహమూర్తి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. దీనికి తోడు ముద్దిరెడ్డిపల్లి రుక్మిణి పాండురంగ స్వామి దేవాలయంలోజరిగిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జయప్ప, అధ్యక్షులు పల్లా లక్ష్మి కుమార్, శ్రీధర్ బాబు, రఘు, రంగనాయకులు, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.





మేళాపురంలోని బైలాంజినేయస్వామి ఆలయ ఆవరణంలో కళ్యాణోత్సవం జరిగింది. పట్టణంలోని మోడల్ కాలనీలో వెలసిన శ్రీ వ్యాసరాయ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త రమేష్ రెడ్డి మాట్లాడుతూ, మన ఋషులు, పండితులు, పూర్వీకులు చెప్పిన ప్రకారం సీతారాముల కళ్యాణోత్సవం చేసిన, చూ సిన, వినిన గొప్ప అదృష్టంగా భావించే సంస్కృతి ఉందన్నారు. అనంతరం భక్తాదులకు శ్రీరామనవమి సందర్భంగా పానకాలు, పెసర బ్యాళ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని త్యాగరాజ్ నగర్ లో జరిగిన కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా టిడిపి వార్డ్ ఇంచార్జ్ అశోక్, వైసిపి నాయకుడు దాదాపీర్, ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షులు డిస్కో నాగరాజు, సంఘం అధ్యక్షుడు బి.ఎన్ మూర్తి, సంఘం కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, ఆలయ కార్యదర్శి విఎల్ గోపి, ట్రెజరర్ బిఎన్ నారాయణప్ప, మంజునాథ్, ఉపాధ్యక్షులు శ్రీధర్, రఘు, నాయి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు జంగాలపల్లి రామాంజనేయులు, గంగాధరప్ప, యం.ఆర్. రఘు, రాధాకృష్ణ తదితరులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పట్టణంలో వివిధ ఆలయాల్లో జరిగిన కళ్యాణోత్సవాల్లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. మెయిన్ బజార్, వివిధ ఆలయాల వద్ద పలువురు పెసరబ్యాళ్లు, పానకం భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంచనీ య సంఘటనలు జరగకుండా డిఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో సిఐలు అబ్దుల్ కరీం, రాజగోపాల్ నాయుడు, అంజినేయులు, జనార్ధన్ లు తమ సిబ్బందితో ప్రత్యేక బందో బస్తు ఏర్పాటు చేశారు.

# అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల ప్రత్యేక నిఘా

## -నైట్ విజన్ డ్రోన్ కెమెరాలతో పరిశీలన

ప్రజాభూమి, హిందూపురం టౌన్
జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పీ కేవీ మహేష్ నేతృత్వంలో హిందూపురం పట్టణ వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులు, ఓపెన్ డ్రింకింగ్ పై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా నైట్ విజన్ డ్రోన్ కెమెరాలతో పోలీసు శాఖ ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించింది. హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్ తమ సిబ్బందితో పట్టణంలోని తిలక్ నగర్, మోడల్ కాలనీ తదితర ప్రధానమైన ప్రాంతాల్లో నిఘా నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, ప్రజా భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారు. పలు ప్రాంతాలలో నైట్ విజన్ డ్రోన్ ద్వారా అ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, అనుమానాస్పదంగా కనిపించే చలనాలను రికార్డు చేయడం చేశారు. పోలీసు అధికారుల సమాచారం ప్రకారం, ఎటువంటి డ్రోన్ పర్యవేక్షణలు తరచూ నిర్వహించడం ద్వారా మండలంలో నేర కార్యకలాపాలను అరికట్టడంలో ఎంతో దోహదపడుతుందని పోలీసు అధికారులు తెలిపారు. ప్రజలు ఎటువంటి అనుమానాస్పద చలనం గమనించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. శాంతి భద్రతల పర్యవేక్షణకు పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని డిఎస్పీ మహేష్ స్పష్టం చేశారు.





# ముదిగుబ్బలో వైభవంగా శ్రీ సీతారాముల తిరుకళ్యాణ మహోత్సవం

## వేలాదిగా దర్శించుకున్న భక్తులు



ప్రజాభూమి ముదిగుబ్బ:
ముదిగుబ్బ పాతఊరులోని శ్రీ సూర్యచంద్ర అభయాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో శుక్రవారం శ్రీరామనవమి నవమి సందర్భంగా శ్రీ సీతారాముల తిరుకళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడుతూ, భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది. వేకువజామునే కార్యక్రమాలు ప్రారంభమై, యువకులు భక్తి భావంతో స్వామివారి మూలవిరాటికి 101 బిందెల పవిత్ర జలాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం పురోహితులు వేద మంత్రోచ్చారణల నడుమ పంచామృతాలతో అభిషేకం చేసి, ఆలయ వాతావరణాన్ని పవిత్రతతో నింపారు. వివిధ రకాల సుగంధ పుష్పాలతో స్వామివారిని అద్భుతంగా అలంకరించగా, భక్తులు ఆ దృశ్యాన్ని ఆస్వాదిస్తూ ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. వేద పండితులు బాలరంగాచార్యులు బృందం ఆధ్వర్యంలో శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయోధ్య తరహాలో శ్రీ సీతారాముల తిరుకళ్యాణాన్ని ఘనంగా నిర్వహించగా, వేద మంత్రాల నడుమ సాగిన ఈ పవిత్ర కల్యాణ వేడుక భక్తులను పరవశం పజేసింది. ఈ మహోత్సవానికి పరిసర గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం పొందారు. భక్తులకు ఆలయ కమిటీ తరఫున తీర్థప్రసాదాలు, అన్నదానం విస్తృతంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీతమ్మవారి పట్టుచీర, శ్రీరాములు వారి పట్టు పంచ, కండువా, కలశం చెంబు వాటిని బహిరంగ వేలం ద్వారా భక్తులు వేలాది రూపాయలు చెల్లిస్తూ దక్కించుకున్నారు. భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొని, శ్రీరామనామ స్మరణతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఇదే విధంగా శ్రీ సీతారాముల తిరుకళ్యాణాన్ని నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్నామని తెలిపారు. మొత్తం కార్యక్రమం భక్తి, సంప్రదాయం, ఆధ్యాత్మికత కలగలిసి విశేషంగా నిలిచింది.



ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమయ్య 7
శనివారం 28 మార్చి 2025

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు-వైభవంగా సీతారాముల కళ్యాణం

## రాములోరి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మనోహర్ రెడ్డి





ప్రజాభూమి, పులివెందుల

పట్టణంలోని నగరి గుట్ట లో ఉన్న అతి పురాతన మైన ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలను ఆలయ ధర్మకర్త రామచంద్రారెడ్డి నిర్వాహకులు చెన్నారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయ అర్చకులు శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. రాములోరిని దర్శించుకునేందుకు భక్తులు అధికంగా పాల్గొని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయ నిర్వాహకులలు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. జై సీతారామ లక్ష్మణ్ మహారాజ్ కి జై అంటూ స్వాము లవారును భక్తులు వేడుకున్నారు. సాయంత్రం శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలతో బ్యాండు వాయిద్యాల మధ్య గ్రామోత్సవాన్ని పురవీధుల గుండా అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ గ్రామోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం**

పట్టణంలోని నగిరిగుట్టలో వెలిసిన శ్రీ శ్రీ కోదండ రామ స్వామి ఆలయంలో శ్రీ సీతారాములోరిని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త రామచంద్రారెడ్డి దంపతులు పట్టు వస్త్రాల ను ముత్యాల తలంబ్రాలను సమర్పించడంతో అర్చకులు మఠం రుద్రా స్వామి లకు సీత రాములో రి ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త రామచంద్రారెడ్డి దంపతుల చేతు లు మీదుగా కళ్యాణాన్ని వేదమంత్రోచ్చారణల మధ్య కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి ముత్యా ల తలంబ్రాలను స్వీకరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**రాములోరి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మనోహర్ రెడ్డి**

పట్టణంలోని నగిరిగుట్టలో వెలిసిన శ్రీ శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో రాములోరిని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్ మనోహర్ రెడ్డి, వైఎస్ బన్నీలు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందుకున్నారు . అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని తిలకించారు. వీరితోపాటు ఈ కళ్యాణోత్సవంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైకాపా నాయకులు హాల్ గంగాధర్ రెడ్డి, కోడి రమణ, పార్నపల్లి కిషోర్ తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పూజలు




ప్రజాభూమి,పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం,కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంత రం అమ్మవారు విశేష పూల అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకించి ఆలయున ఉదయం 10.30 నిమిషము లకు రాహుకాల దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు..ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ ప్రతి శుక్ర,పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చీర,వడిబయ్యము, కుంకు మార్చన,బోనాలు సమర్పించి తమ మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు.శ్రీరామ నవ మి పండుగ సందర్భముగా శ్రీరామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు పానకము,వడపప్పు ప్రసాదము వితరణ చేయుట జరిగినది..ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ,భక్తాదులందరూ పాల్గొన్నారు.

# డ్రోన్ల సాయంతో కట్టుదిట్ట పర్యవేక్షణ

## - సీఐ టి. నరసింహులు





ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి పోలీసులు వినూత్న చర్యలు చేపట్టారు. గండి రోడ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిసరాలు, శ్రీ గవి మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంతాల్లో డ్రోన్ల సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సీఐ టి. నరసింహులు తెలిపారు. డ్రోన్ సర్వేలెన్స్ ద్వారా అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించి, వెంటనే అవసరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని సీఐ. నరసింహులు తెలిపారు. ముఖ్యంగా సాయంత్రం మరియు రాత్రి వేళల్లో ఈ తనిఖీలు మరింత కట్టుదిట్టం చేస్తామని అన్నారు. అందుకు తోడుగా, ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులు కి సమాచారం అందించాలని సీఐ విజ్ఞప్తి చేశారు. శాంతి, భద్రతలను కాపాడటం పోలీసుల ప్రధాన కర్తవ్యం అని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం



ప్రజాభూమి, వేంపల్లె

శ్రీరామ నవమి పురస్కరించుకొని స్థానిక పట్టణంలోని 122 సంవత్సరాల చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శ్రీరామనవమి ఉత్సవాలు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ మరియు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు రాయవరం సుబ్బు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు, ఆలయంలో వెలసిన 51 సంవత్సరాల చరిత్ర గల శ్రీ సీతారాముల వారి కోసం, ఆలయ అర్చకులు సువర్ణ కంకణ బిరుదాంకిత ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో శాశ్వత ఉభయదారులు కీ.శే. బైరిశెట్టి, గంగిశెట్టి కుటుంబ సభ్యులచే శ్రీ సీతారాముల కల్యాణోత్సవం వేద మంత్రోచ్చరణలో తాళమేలాల మధ్య ఘనంగా నిర్వహించబడింది. అంతకు ముందు, వేంపల్లె పట్టణ పురవీధుల్లో శ్రీ సీతారాముల వారి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించామని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొని మాంగళ్యధారణ ఘట్టం ను తిలకించారు. భక్తులకు వడపప్పు, పానకం కూడా పంచారు. ఈ కార్యక్రమంలో బైరిశెట్టి వెంకటకృష్ణయ్య, బైరిశెట్టి బాల గంగాధర్, సునీల్, అలాగే ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, అవోపా, ఆర్యవైశ్య మహిళా మండలి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని స్థిత ప్రజ్ఞ కాలనీలో వెలసిన (టీచర్స్ కాలనీలోని) శ్రీ రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా శ్రీ సీతారాముల వారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.అర్చకులు మురళీ నేతృత్వంలో వేద మంత్రోచ్చారణతో మంగళవాయిద్యాల,అశేష జన సందోహం నడుమ కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంత వారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రోజామాలలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. స్వామివారికి నివేదన, మహా మంగళ హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణంలో తలంబ్రాలు, పానకం, వడపప్పు పంపిణీ చేశారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ సీఐ శ్రీరామ్



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండలం ఎర్రబల్లె హరిజనవాడలో ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి నల్లపురెడ్డి పల్లె గ్రామానికి చెందిన దాతలు డిష్ వెంకట్ రెడ్డి లింగారెడ్డి ఉమ్మారెడ్డి లు శ్రీరామనవమి సందర్భం గా ఏర్పాటు చేసిన నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ సీఐ శ్రీరామ్ హాజరై నిరుపేద కుటుంబానికి అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భర్త చనిపోయి నలుగురు బిడ్డలతో పోషణ బరువై ఇబ్బందులు పడుతున్న ఆమె పరిస్థితిని గుర్తించి దాతలు సహాయ సహకారాలు అందించడం చాలా అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు సీఐ శ్రీరామ్ తెలియజేశారు. ఇలాంటి పేదవారిని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీపీ హరిజనవాడ ప్రజలు తదితరు లు పాల్గొన్నారు.

# పండుగ రోజున కూడా మారుతి నగర్‌లో తాగునీటి సమస్య



ప్రజాభూమి, వేంపల్లె

శ్రీ రామ నవమి పండుగ రోజున కూడా ఇడుపులపాయ గ్రామ పంచాయతీ పరిధిలోని మారుతి నగర్ కాలనీ వాసులకు తాగునీటి సమస్య తప్పలేదు. కాలనీలో సుమారు ఐదు రోజుల క్రితం తాగునీటి పైప్‌లైన్ పగిలిపోవడంతోనే నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆ కాలనీ ప్రజలు గత ఐదు రోజులుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను వైకాపా నాయకుడు పోతిరెడ్డి మహేష్ జడ్పిటిసి మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం పోతిరెడ్డి మహేష్ స్వంత నిధులు వెచ్చించి తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా మారుతి నగర్ కాలనీ వాసులకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. అయితే సమస్య ప్రారంభమైనప్పటి నుంచి అధికారులు స్పందించకపోవడంతో స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పైప్‌లైన్ మరమ్మత్తులు చేపట్టకపోవడంతో పండుగ రోజున కూడా ప్రజలు నీటి కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. పోతిరెడ్డి మహేష్ పండుగ రోజున కూడా ట్యాంకర్ ద్వారా తాగునీటిని సరఫరా చేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పైప్‌లైన్‌ను మరమ్మత్తు చేసి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# లీలావతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం



ప్రజాభూమి, పులివెందుల

మండలంలోని ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న శ్రీ లీలావతి ట్రస్ట్ వృద్ధాశ్రమంలో కొడిదల హుస్సేనమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు విశ్రాంత తహశీల్దార్ కుళ్లాయప్ప కుటుంబ సభ్య లతో కలిసి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. కుమారుడు కొడిదల కుల్లాయప్ప (రిటైర్డ్ తహశీల్దార్), ఆయన సతీమణి కోడిదల మహా బున్ని , కుమారుడు రాజా, కోడలు జాస్మిన్, మనవడు విహాన్ బంధుమిత్రులు పాల్గొని వృద్ధుల తో కలిసి సమయం గడిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ హుస్సేనమ్మ వర్ధంతి సందర్భంగా ఆమెను స్మరించుకుంటూ ప్రతి ఏటా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయోథెరపీ రిటైర్డ్ డాక్టర్ వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు బాబు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా శ్రీ బాల శ్రీరాముని శోభా యాత్ర

## జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ మార్మోగిన పులివెందుల

ప్రజాభూమి,పులివెందుల

శ్రీరామనవమి పండగ పురస్కరించుకొని హిందూ బంధువులు శ్రీ బాల రాముని శోభయాత్ర భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం శ్రీరామనవమి పండగ సందర్భంగా సాయంత్రం శ్రీ పడమటి ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుంచి శ్రీ బాల రాముని విగ్రహంని వాహనంపై ఏర్పాటు చేసి ప్రత్యేక పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం హిందూ సోదరులు భారీగా చేరుకొని శ్రీ బాల రాముని శోభయాత్రను పులివెందుల పురవీధులలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ శోభయాత్రలో జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ పవిత్ర నినాదాలతో పులివెందుల పురవీధులు మర్మోగిపోయాయి.



# మాధవరం-1 గ్రామంలో వైభవంగా సీతారాముల గ్రామోత్సవం

## ఘనంగా జయంతి ఉత్సవాలు



ప్రజాభూమి, సిద్దవటం:

మండల పరిధిలోని మాధవరం-1 గ్రామంలో వెలసిన శ్రీ భద్రావతి భావనారాయణ సమేత శ్రీ సీతారాముల దేవస్దానంలో శుక్రవారం శ్రీరామ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వాముల ఉత్సవ మూర్తులను పూలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఊరేగింపుగా బయలుదేరిన స్వాములకు గ్రామస్థులు కొబ్బరికాయలు సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం సాయంత్రం ఆలయంలో శాస్త్రోక్తంగా సీతారాముల జయంతి నిర్వహించి భక్తులకు వడపప్పు, పానకం, విసనకర్ర, దోస, కర్బూజ అందచేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఉభయదాతలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆలీ నగర్‌లో పగిలిన పైపు..

## వృథాగా తాగునీరు!



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 పంచాయతీ పరిధిలో గల ఆలీ నగర్‌లో గత నెల రోజులుగా మంచినీటి కొరత తీవ్రంగా ఏర్పడింది. గ్రామానికి నీటిని సరఫరా చేసే ప్రధాన ఐరన్ పైపు పగిలిపోవడంతో, తాగునీరు భారీగా వృథాగా పారుతోంది. దీనివల్ల రాబోయే రోజుల్లో గ్రామమంతటా నీటి సరఫరా నిలిచిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా వేసవి కాలం కావడంతో నీటి ఎద్దడి పెరగకముందే సంబంధిత అధికారులు స్పందించి, వెంటనే పైపుకు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు చొరవ తీసుకుని ఈ నీటి వృథాను అరికట్టాలని కోరుతున్నారు.

# ఒంటిమిట్టలో వైభవంగా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల ప్రారంభం



ప్రజాభూమి, ఒంటిమిట్ట: కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ధ్వజారోహణంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9:30 నుండి 10:15 గంటల మధ్య వృషభ లగ్నంలో అర్చకులు శాస్త్రోక్తంగా గరుడ పటాన్ని ప్రతిష్టించి, ధ్వజస్తంభానికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రాది దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ వేద పండితులు చతుర్వేద పారాయణం చేశారు. తెల్లవారుజాము నుండే భక్తులు స్వామివారి దర్శనానికి పోటెత్తారు. టీటీడీ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్న ఈ ఉత్సవాలు నేటి నుండి వైభవంగా సాగనున్నాయి.

# సిద్ధవటం 11వ పోలీస్ పటాలయం వద్ద వైభవంగా శ్రీ సీతారాముల గ్రామోత్సవం



ప్రజాభూమి, సిద్ధవటం: శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని సిద్ధవటం మండలంలోని భాకరాపేటలో ఉన్న ఏపీఎస్పీ 11వ పోలీస్ పటాలయం ఎదురుగా వెలసిన శ్రీ రామలింగేశ్వర సీతారాముల ఉత్సవ మూర్తులకు శుక్రవారం సాయంత్రం గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ పోలీస్ కమాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ.. సీతారాముల ఉత్సవ మూర్తుల విగ్రహాలకు వేదమంత్రాల సాక్షిగా శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించినట్లు తెలిపారు. కల్యాణం అనంతరం భక్తుల సందర్శనార్థం ప్రత్యేక కోలాటాల మధ్య గ్రామోత్సవం నిర్వహించామని పేర్కొన్నారు. కమ్మపాలెం గ్రామానికి చెందిన మహిళలు ప్రదర్శించిన ప్రత్యేక కోలాట ప్రదర్శనలు వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. లోకకళ్యాణం కోసం జరిగిన ఈ వేడుకల ద్వారా ప్రతి ఒక్కరికి శ్రీరాముని ఆశీస్సులు లభించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పోలీస్ పటాలయం సిబ్బంది, స్థానిక ప్రజలు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# సిద్ధవటం మండలంలో వైభవంగా సీతారాముల కళ్యాణం

## పాల్గొన్న చమర్తి జగన్ మోహన్ రాజు

ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని కడపాయపల్లె, లింగంపల్లి గ్రామాల్లోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సీతారాముల ఉత్సవమూర్తులకు శుక్రవారం వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ వేడుకలో రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిధి గా పాల్గొనగా, ఆలయ కమిటీ ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించింది. ఈ సందర్భంగా జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ.. రెండు గ్రామాల ప్రజలు ఐకమత్యంతో లోక కళ్యాణం కోసం ఈ ఉత్సవాన్ని నిర్వహించడం సంతోషకరమన్నారు. సీతారాముల అనుగ్రహంతో రైతులకు మంచి దిగుబడి రావాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# శ్రీ కోదండరామాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

## తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఉదయం మూలవర్లకు అభిషేకం చేశారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు ఊంజల్ మండపంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామివారి మఠం నుండి అర్చకులు నూతన వస్త్రాలను తీసుకొని విమాన ప్రదక్షిణగా వచ్చి స్వామివారి మూలవర్లకు, ఉత్సవర్లకు సమర్పించారు. ఆ తరువాత శ్రీరామ జన్మపురాణం, ఆస్థానం నిర్వహించారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీరామచంద్రమూర్తి తన ప్రియభక్తుడైన హనుమంత వాహనాన్ని అధిష్టించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సురేష్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మార్చి 30న నాయుడుపేట పుదూరు గ్రామం నందు టిడ్కో గృహాలను ప్రారంభోత్సవశీ చేయనున్న గౌ.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**– పర్యటన ఏర్పాట్లను ఎస్పీ సుబ్బరాయుడు తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్**
**– ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాటు చేయాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



మార్చి 30 వ నాయుడుపేట పుదూరు గ్రామం నందు టిడ్కో గృహాలను ప్రారంభోత్సవశీ చేయనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం సాయంత్రం నాయుడుపేటలోని పుదూరు గ్రామం



వద్ద నిర్మించిన టిడ్కో గృహాలను జిల్లా ఎస్.పి ఎల్.సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, అడిషనల్ ఎస్.పి రవిమనోహరాచారి, నాయుడుపేట డి.ఎస్.పి చెంచు బాబు, సూళ్లూరు పేట ఆర్.డి. ఓ దేవేంద్ర రెడ్డి లతోకలిసి ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను, పారిశుద్యం, మొక్కలు నాటడం, మౌలిక సదుపాయాల వంటి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. మార్చి 30 వ నాయుడుపేట మండలం పుదూరు గ్రామం నందు టిడ్కో గృహాలను ప్రారంభోత్సవశీ, గృహప్రవేశం చేయనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటించు అన్ని ప్రదేశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి పనులను పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి ప్రారంభించనున్న గృహాలన్నిటికీ త్రాగునీరు, మరుగుదొడ్లు , విద్యుత్ సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట హౌసింగ్ పి.డి శ్రీనివాసరావు, తహసీల్దార్ రాజేంద్ర , మున్సిపల్ కమిషనర్ ఫజల్ ఉల్ల, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# 3216 ఇళ్లు... కానీ సౌకర్యాలు లేవు!

## శేషాద్రినగర్ కాలనీలో రేషన్ షాప్, అంగన్‌వాడి లేక ప్రజల ఆవేదన



ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి.
చంద్రగిరి నియోజకవర్గంలోని పాటపేట గ్రామపంచాయతీ పరిధిలోని శేషాద్రినగర్ కాలనీలో ప్రాథమిక సౌకర్యాల కొరత తీవ్రంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2018లో సుమారు 3216 ఇళ్లు నిర్మించి పంపిణీ చేసినప్పటికీ, ఇప్పటికీ రేషన్ షాప్, ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడి కేంద్రం ఏర్పాటు కాలేదు.దీంతో ప్రజలు ప్రతి నెల 3--4 కి.మీ దూరం వెళ్లి రేషన్ తీసుకురావాల్సి వస్తుండగా, వృద్ధులు, మహిళలు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంగన్‌వాడి లేక గర్భిణీలు, చిన్నపిల్లలు పోషకాహారం, ఆరోగ్య సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇళ్లు ఇచ్చినంత మాత్రాన బాధ్యత పూర్తికాదని, కనీస సౌకర్యాలు కూడా కల్పించాలని హిందూ జర్నలిస్టు ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. శేషాద్రినగర్ కాలనీలో వెంటనే రేషన్ షాప్, అంగన్‌వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పాడిపేటలో అభివృద్ధి జోరు -- ఎన్నో ఏళ్ల కల సాకారం, సీసీ రోడ్డు -కాలువ పనులతో ప్రజల్లో ఆనందం...



ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి.
చంద్రగిరి నియోజకవర్గంలోని పాడిపేట గ్రామ ప్రజల ఎన్నో సంవత్సరాల కల నెరవేరింది. రోడ్డు పక్కన కాలువ సౌకర్యం లేక సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాడిపేట ప్రజల సమస్యను స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని గమనించి, దానికి శాశ్వత పరిష్కారం చూపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, పాడిపేటలో గ్రామం మొదటి నుంచి చివరి వరకు సీసీ రోడ్డు మరియు కాలువ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ అభివృద్ధి పనులు గ్రామ ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పును తీసుకువచ్చాయి.ఈ కార్యక్రమాల అమలులో పాడిపేట పంచాయతీ సెక్రటరీ గోపి చొరవ విశేషంగా నిలిచింది. వారి సమన్వయం తో పాటు ఎమ్మెల్యే పులివర్తి నాని . నాయకత్వంలో పాడిపేట పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయి.దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, తమ ఎన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే పులివర్తి నాని కి మరియు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.పాడిపేట అభివృద్ధి పనులు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.


# ఆంధ్రప్రదేశ్ సి పి ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్

## అందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు






ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ 'మే' 1 వ తేదిన కడప లో "మహా సంకల్ప గర్జన" – ఆంధ్రప్రదేశ్ సి పి ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్. గత 21 సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాలుగు లక్షల మంది సిపిఎస్ ఉద్యోగులు పెన్షన్ లేకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యపై గత ప్రభుత్వం హామీ ఇచ్చి నిర్లక్ష్యం వహించిందన్నారు, కనీసం ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం అయినా దృష్టి సారించి ఉద్యోగులకు జీవన్మరణ సమస్య అయిన ఈ సమస్యను పరిష్కరించాలని, లక్షలాది మంది సిపిఎస్ ఉద్యోగుల కళ్ళలో ఆనందం నింపాలని, ప్రభుత్వం పెద్దలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ . ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ సి పి ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్ విజ్ఞప్తి చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కనీసం వృద్ధులకు ఇచ్చే సామాజిక పెన్షన్ల లో సగం కూడా 30 నుండి 40 ఏళ్ల పాటు సర్వీస్ చేసిన ప్రభుత్వ ఉద్యోగికి పెన్షన్ ఇవ్వకపోవడం అత్యంత బాధాకరమని, సిపిఎస్ రద్దు చేయాలని ఒక వైపు పోరాటాలు చేస్తుంటే అంతకంటే నష్టం చేకూర్చే విధంగా జిపిఎస్ పేరుతో మరియు యుపిఎస్ పేరుతో మభ్య పెట్టాలని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చూడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ మరియు త్రిపుర వంటి రాష్ట్రాలు సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించిందని చీర్ల కిరణ్ తెలిపారు. 57 గవర్నమెంట్ మెమో ప్రకారం 2003లో ఎంపిక అయిన వాళ్లకు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం పాత పెన్షన్ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి దాదాపు రెండు సంవత్సరములు పూర్తయినప్పటికీ సిపిఎస్ రద్దు పై ఉద్యోగులతో కనీసం చర్చలు జరపడం గాని, స్పష్టమైన హామీ ఇవ్వడం గాని జరగలేదన్నారు. "ఐ.ఆర్, పిఆర్సి, డిఏ," ల ఊసే లేదని పై సమస్యలపై ప్రశ్నిస్తుంటే ఉద్యోగ సంఘాల నాయకులపై సమస్యలు సృష్టించి ఉద్యోగ, ఉపాధ్యాయులను మానసికంగా బాధపెడుతున్నారని చీర్ల కిరణ్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గతంలో చేసిన పోరాటాల ఫలితంగా 2017 లో ముఖ్యమంత్రిగా ఉన్న ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు . పెద్ద మనస్సుతో సిపిఎస్ లో ఉన్న నాలుగు జి ఓ లలో రెండు జి ఓ లు అనగా మరణించిన సిపిఎస్ ఉద్యోగి కుటుంబానికి ఫ్యామిలీ పెన్షన్ మరియు డెత్ గ్రాట్యుటీ ని మంజూరు చేస్తూ రెండు జి ఓ లను రద్దు చేయడం జరిగిందని, తద్వారా కనీసం చనిపోయిన సిపిఎస్ ఉద్యోగులకైనా ఊరట కలిగిందని, అంటే పెన్షన్ కావాలంటే మనిషి చనిపోవాలా అని వాపోయారు. మిలిగి ఉన్న రెండు జి ఓ లు అనగా సర్వీస్ పెన్షన్, రిటైర్మెంట్ గ్రాట్యుటీ లను కూడా మంజూరు చేసి ఈ సిపిఎస్ ను పూర్తిగా రద్దు చేయాలని కోరారు. సిపిఎస్ ఉద్యోగుల పై ఉన్న అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఉద్యోగులకు ఇవ్వాల్సిన "ఐ.ఆర్, డి ఏ", బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, పి.ఆర్.సి ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 'మే' డే సందర్భంగా 'మే' 1వ తేదిన కడప లో "మహా సంకల్ప గర్జన" కార్యక్రమం చేపడుతున్నట్టు, పెద్ద ఎత్తున నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ఉద్యోగులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో "మహా సంకల్ప గర్జన" పోస్టర్లను ఉద్యోగులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ జూా ఎంప్లాయిస్ అసోసియేషన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు వంకీపురం పవన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జయచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి మోహన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నక్క రామచంద్ర, పాషా మొహమ్మద్, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో మిస్సింగ్ బాలుడు గుర్తింపు

## - రాష్ట్రాల మధ్య సమన్వయంతో కేసు పరిష్కారం.

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల.



కర్ణాటక రాష్ట్రం, యాదగిరి జిల్లా, బిరనకల్ల తండాకు చెందిన కార్తీక్ (16 సంవత్సరాలు), తండ్రి తాపా రాథోడ్ అనే బాలుడిని తిరుమల పోలీసులు తిరుమల పరిధిలో ఫోటో ఆధారంగా గుర్తించారు. సదరు బాలుడు 9వ తరగతి చదువుచుండగా, తల్లిదండ్రులు మందలించిన కారణంగా 20.03.2026 న ఇంటి నుండి వెళ్లిపోయినట్లు తెలిసింది. ఈ విషయమై 23.03.2026 న యాదగిరి మహిళా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కూడా చేశారు. దర్యాప్తులో భాగంగా యాదగిరి పోలీసుల నుండి అందిన సమాచారం మేరకు తిరుమల 2 టౌన్ పోలీసులు వెంటనే స్పందించి తిరుమల పరిధిలో బాలుడిని గుర్తించారు. అనంతరం బాలుడిని మంగళం లోని ప్రభుత్వ బాలుర గృహానికి భద్రతార్థం అప్పగించారు. తదుపరి చర్యల కోసం కర్ణాటక పోలీసులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్., మాట్లాడుతూ తిరుమల వంటి ప్రాధాన్యత గల క్షేత్రంలో ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు రాకపోకలు జరుగుతుంది. తప్పిపోయిన వారు మరియు ఇంటి నుండి అలిగి వచ్చిన వారిని. గుర్తించడం పోలీసులకు ఒక సవాల్ అయినప్పటికీ, తిరుమల పోలీసు సిబ్బంది అంకితభావంతో, సమన్వయంతో పని చేస్తూ అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు అని అన్నారు. అలాగే 24ఐ7 కమాండ్ కంట్రోల్ సెంటర్ సిబ్బంది అప్రమత్తత, టిటిడి విజిలెన్స్ విభాగం సహకారం, మరియు పోలీసు సిబ్బంది తక్షణ స్పందన వల్ల ఇటువంటి కేసులను త్వరితగతిన ఛేదించగలుగుతున్నాముఈ విధమైన సమర్థ వంతమైన పోలీసింగ్ ప్రజల్లో పోలీసు వ్యవస్థపై మరింత భరోసా కల్పించేలా ఉందని అన్నారు. అదేవిధంగా, తిరుపతి జిల్లా /తిరుమల పోలీసులు ఇలాంటి కేసుల్లో ఇతర జిల్లాలు మరియు ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుంటూ, సరైన సమయంలో సమాచారాన్ని పంచుకుంటూ పని చేస్తున్నారు. ఈ సమన్వయం ద్వారా ప్రజల విశ్వాసం మరింత పెరుగుతోంది. ఇది అభినందనీయం" అని తెలిపారు. ఈ సందర్భంగా తిరుమలలో సేవలందిస్తున్న ఉన్నతాధికారులతో పాటు పోలీసు సిబ్బందిని కూడా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే తిరుమల ×× టౌన్ పోలీసుల వేగవంతమైన చర్యలను మరియు యాదగిరి పోలీసులతో సమన్వయాన్ని ఆయన ప్రశంసించారు.

# నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ ని అరికట్టండి.. సిపిఎం



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం
సత్యవేడు నియోజకవర్గం లో అక్రమ పద్ధతులలో డబ్బు సంపాదనే ధ్యేయంగా గ్రావెల్ ,ఇసుక అక్రమంగా తరలిస్తూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని సిపిఎం పార్టీ సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ విమర్శించారు. తక్షణమే జిల్లాస్థాయి అధికారులు జోక్యం చేసుకొని అక్రమ మైనింగ్ ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. సత్యవేడు మండలం లో గ్రావెల్ త్రవ్వకాలు జరిపి భారీ యంత్రాలతో రోడ్ల మీదకు రావడం వల్ల తారు రోడ్లు మట్టి రోడ్లుగా మారి ఆయా గ్రామాల ప్రజలకు నరకం చూపిస్తున్నారని విమర్శించారు. పిచ్చాటూరు మండలంలో ఎస్ ఎస్ బి పేట వద్ద అక్రమ ఇసుక ను తరలిస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నారని విమర్శించారు. రైతులు నీటిమట్టం తగ్గిపోతుందని ఆందోళన చేస్తున్న పట్టించుకోని ఇసుక మాఫియా యదేచ్ఛగా అనుమతులకు మించి అక్రమంగా రవాణా చేస్తున్నారని జనార్ధన్ తెలిపారు. యంత్రాలతో ఇసుక త్రవ్వకాల ఆపాలని చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ అవేవీ పట్టించుకోకుండా ఇసుకాసురులు బరితెగిస్తున్నారని విమర్శించారు. పిచ్చాటూరు మండలం కారూరు వద్ద గ్రావెల్ తవ్వకాల యజమానులు భారీ వాహనాలు యంత్రాలతో రోడ్లు పాడైపోయే విధంగా రవాణా చేస్తూ డబ్బు సంపాదించడమే ప్రధానశీ గా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సత్యవేడు నియోజకవర్గంలో ఇంత భారీ స్థాయిలో అక్రమంగా మట్టి, ఇసుక రవాణా జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం కళ్ళు మూసుకుని డ్యూటీలు చేస్తున్నారని విమర్శించారు. చిన్నచిన్న గొడవలకి పెద్దపెద్ద కేసులు పెట్టే పోలీసులు ఇలాంటి అక్రమా రవాణాలను అరికట్టడంలో పూర్తిగా విఫలమైనారని జనార్ధన్ మండిపడ్డారు. ఒకవైపు ప్రజా జీవితానికి ఆటంకం కలిగిస్తూ మరోవైపు ప్రభుత్వ రాబడి కి గండి కొడుతూ అక్రమ పద్ధతుల్లో మైనింగ్ నిర్వహిస్తుంటే జిల్లాస్థాయి అధికారులు కూడా పట్టి పట్టనట్లు వ్యవహరించడం దారుణం అన్నారు. ఎవరికి చెప్పుకున్నా కూడా సమస్య పరిష్కారం కాలేదని ప్రజలు నిస్సహాయ స్థితిలో ఉన్నారని తెలిపారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా లేకుండా అక్రమ రవాణా కొనసాగుతున్నదని ఇందులో ఏ ప్రభుత్వమైనా డబ్బు సంపాదన ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తక్షణమే జిల్లాస్థాయి అధికారులు ఇప్పటికైనా జోక్యం చేసుకొని అక్రమ రవాణాలను అరికట్టి రోడ్లను కాపాడాలని, ప్రజల ఆరోగ్యాలను కూడా కాపాడాలని జనార్ధన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అధికారులు స్పందించకపోతే ప్రజలతో కలిసి ఎక్కడికక్కడ అక్రమ రవాణాలను అడ్డుకుంటామని హెచ్చరించారు.

# సమ్మెకైనా సైతం సిద్ధంలివెనక్కి మాత్రం తగ్గం -- పండుగ పూట స్విమ్స్ కార్మికుల ప్రతిజ్ఞ

## 29వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు -- సమస్య పరిష్కారం వరకు పోరాటం కొనసాగింపు: సీఐటీయూ





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
స్విమ్స్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 29వ రోజుకు చేరుకున్నాయి. ఈరోజు శ్రీరామనవమి సందర్భంగా దీక్షా శిబిరంలోనే పండుగను జరుపుకున్న కార్మికులు, తమ సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యేంతవరకు వెనక్కి తగ్గబోమని ప్రతిజ్ఞ చేశారు. పండుగ సందర్భంగా కార్మికులందరూ ఒకటిగా చేరి, "సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం ఆగదు, అవసరమైతే సమ్మెకు సైతం సిద్ధమే" అని స్పష్టం చేశారు. ఈ పోరాటాన్ని మరింత ఉధృతంగా ముందుకు తీసుకెళ్లి, ఐక్యతతో హక్కులను సాధించుకుంటామని దృఢంగా ప్రకటించారు.ఈ సందర్భంగా సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు కే. వేణుగోపాల్ మాట్లాడుతూ, స్విమ్స్ కార్మికుల దీక్ష ఫిబ్రవరి 27న ప్రారంభమై నేటికి 29 రోజులు పూర్తి చేసుకుందని తెలిపారు. ఈ కాలంలో మహిళా దినోత్సవం, భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల వర్ధంతి, స్వాతంత్ర సమరయోధుల వర్ధంతి జయంతులతోపాటు పండుగలు సైతం ఉగాది, రంజాన్, ఇప్పుడు శ్రీరామనవమి వంటి పండుగలన్నీ కార్మికులు దీక్షా శిబిరంలోనే జరుపుకోవడం వారి పోరాట నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఏ పండుగ వచ్చినా, ఏ పరిస్థితి వచ్చినా కార్మికులు తమ పోరాటాన్ని విడిచిపెట్టరని, అదే సంకల్పంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఎక్కడికీ వెళ్లకుండా, ఇక్కడే ఉండి, ఇక్కడే తిని, ఇక్కడే పడుకుని పోరాటాన్ని కొనసాగిస్తామని కార్మికులు స్పష్టంగా తెలియజేస్తున్నారని చెప్పారు.

స్విమ్స్ యాజమాన్యం, టీటీడీ యంత్రాంగం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇక ఆలస్యం చేయకుండా సానుకూల నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలని కోరారు. కార్మికుల ఐక్యతే ఈ పోరాటానికి బలం అని, "పోరాడితే పోయేదేమీ లేదు... బానిస సంకెళ్ళు తప్ప" అనే నినాదంతో మరింత ఉత్సాహంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విజయం సాధించేంతవరకు ఈ పోరాటం ఆగదని, అవసరమైతే సమ్మె సహా అన్ని రూపాల్లో పోరాటాన్ని విస్తరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు యూనియన్ సెక్రటరీ రవి, సూరి, ముత్తు, గోపి, కోటయ్య, మునికృష్ణ, మునేంద్ర, జనార్దన్, వెంకటేష్, జయమ్మ, మంజుల, రాజా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముల వారి ఆలయం కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు





ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.
ఏర్పేడు మండలంలోని పాపా నాయుడు పేటలో శ్రీరాముల ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన ఆలయ కుంభాభిషేక మహోత్సవంలో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీస్వామివారికి విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. కాగా ఆలయ నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గోగినేని భాస్కర్ నాయుడు, మాజీ కౌన్సిలర్ అంజూరు సుధాకర్, కయ్యూరి శివ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ శక్తి పీఠంలో శ్రీరామనవమి వేడుకలు

## పుత్రకామేష్టి యాగం, కనుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం





ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం రాయలచెరువు కట్ట దగ్గర వెలిసి ఉన్న శ్రీ శక్తి పీఠంలో కుర్తాళ శ్రీ సిద్దేశ్వరీ పీఠాధిపతులు, శ్రీ శక్తి పీఠ వ్యవస్థాపక పరమాచార్యులు, నడిచే దైవంగా భక్తులు కొలిచే జగద్గురువులు శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి వారి దివ్య ఆశీస్సులతో, మంత్ర మహేశ్వరి, శ్రీ శక్తి పీఠాధీశ్వరి శ్రీ రమ్యానందభారతీ మహాస్వామిని వారి ప్రత్యక్ష సన్నిధిలో రాయలచెరువు శ్రీ శక్తి పీఠంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని అత్యంత వైభవంగా పలు ధార్మిక కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ శుభసందర్భంగా పీఠ ఆధ్వర్యంలో పుత్రకామేష్టి యాగం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. వివాహిత దంపతులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాగంలో ఆహుతులు సమర్పించారు. యాగానంతరం హోమాగ్నిలో తయారుచేయబడిన పాయసాన్నం పవిత్ర ప్రసాదంగా దంపతులందరికీ అందజేయబడింది. ప్రముఖ సాహితీవేత్త శ్రీమతి అనంతలక్ష్మి నేతృత్వంలో బృందం సమర్పించిన "రమణీ రామాయణం" రూపక ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తిరస భరితమైన ఈ ప్రదర్శన భక్తులందరి మనస్సులను రంజింపజేసింది. అనంతరం శ్రీ సీతారాముల కల్యాణం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడింది. అనంతరం శ్రీ తారా దేవి జయంతి సందర్భంగా ప్రత్యేక అభిషేక హోమములు వేదమంత్రోచ్చారణల మధ్య జరుపబడినవి. ఈ కార్యక్రమాలలో వందలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి, శ్రీ మాతాజీ వారి ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమ సమాప్తి అనంతరం పీఠ నిర్వాహకులు వచ్చిన సమస్త భక్తులకు వివిధ రకాల అన్నప్రసాదాలు అందించారు.

# ఎక్స్‌ప్రెస్ హైవే ఓపెన్ కాకముందే డామేజ్ అవుతుందా?

# టిప్పర్లతో అక్రమ గ్రావెల్ రవాణా పై గ్రామస్థుల ఆందోళన

- అనుమతి 4000 క్యూబిక్ మీటర్లు... తరలింపు మాత్రం 10 రెట్లు? గ్రావెల్ మాఫియా గుట్టు రట్టు!
- పిచ్చాటూరు మండలంలో గ్రావెల్ మాఫియా దందా -- అధికారుల ముందే సాగుతున్న గ్రావెల్ మట్టి రవాణా?
- చోద్యం చూస్తున్న జిల్లా మైన్స్ , విజిలెన్స్, వాహన తనిఖీ అధికారులు



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండల పరిధిలోని కారూరు పంచాయితీ కృష్ణగిరి గ్రామాల వద్ద గ్రావెల్ మట్టి అక్రమ రవాణా జరుగుతున్నట్లు స్థానిక గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నేషనల్ ఎక్స్‌ప్రెస్ హైవే మార్గంగా భారీ టిప్పర్లతో రోజూ మట్టి తరలింపులు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. సర్వే నంబర్లు 55/4, 55/5, 55/7 లో ఉన్న భూమిలో మధు రాజు అనే కాంట్రాక్టర్ మైన్స్ శాఖ నుంచి సుమారు 4000 క్యూబిక్ మీటర్లకు మాత్రమే తాత్కాలిక అనుమతి (టెంపరరీ పర్మిట్) పొందినట్లు సమాచారం. అయితే, ఆ అనుమతులకు మించి దాదాపు 10 రెట్లు ఎక్కువగా గ్రావెల్ మట్టిని తవ్వి తమిళనాడుకు తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కొంతమేరకు మాత్రమే రాయల్టీ బిల్లులు తీసుకుని, మిగతా టిప్పర్లకు బిల్లులు లేకుండానే రవాణా చేస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ముఖ్యంగా నేషనల్ ఎక్స్‌ప్రెస్ హైవే పై భారీ టిప్పర్లు ఎలాంటి అనుమతులు లేకుండా సంచరిస్తున్నా, మైన్స్ శాఖ, రాయల్టీ చెక్‌పోస్ట్ అధికారులు, విజిలెన్స్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఇంకా గ్రామస్థుల సమాచారం ప్రకారం, భారీ డ్రైనేజీ కాలువను మూసివేసి టిప్పర్లు వెళ్లేందుకు ప్రత్యేకంగా దారి ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ మార్గం ద్వారా రోజుకు వందల సంఖ్యలో టిప్పర్ లారీలతో మట్టి రవాణా జరుగుతుండటంతో, ఇంకా పూర్తిగా ప్రజలకు అందుబాటులోకి రాకముందే హైవే రోడ్డు దెబ్బతినే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రావెల్ అక్రమ తవ్వకాల వల్ల సహజ వనరుల నాశనం మాత్రమే కాకుండా, భారీ టిప్పర్ల రాకపోకలతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ అక్రమ రవాణాపై జిల్లా మైన్స్ శాఖ, విజిలెన్స్ అధికారులు మోటార్ వెహికల్ అధికారి వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కూటమి నాయకులు రాజకీయ విశ్లేషకులు డిమాండ్ చేస్తున్నారు.

# శ్రీరామ నవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో

# ఘనంగా నిర్వహించిన చిత్తూరు జిల్లా ఎ.ఆర్. పోలీసులు







ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు

చిత్తూరు పట్టణంలోని టాప్ లైన్ పోలీస్ క్వార్టర్స్‌లో ఉన్న శ్రీ సీతారామ దేవాలయంలో శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని చిత్తూరు జిల్లా ఏ.ఆర్. పోలీసులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవం పోలీసు కుటుంబ సభ్యులు మరియు భక్తజనుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమానికి చిత్తూరు జిల్లా ఎస్.పి. తుషార్ డూడి, ఐపీఎస్, జిల్లా కలెక్టర్ శ్రీ సుమిత్ కుమార్, ఐఏఎస్, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ నరేంద్ర పాడల్, ఐఏఎస్ కుటుంబ సమేతంగా హాజరై భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారాములకు పట్టు వస్త్రాలను సమర్పించి పూజలు నిర్వహించారు. "జై శ్రీరామ్" నినాదాలతో జై శ్రీరామ్ నినాదాలతో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఆలయంలో పూజారులు వేద మంత్రోచ్చారణల మధ్య విశేష ఆలయం అంతటా భక్తి పరవశం నెలకొంది. పూజారులు నృత్యరూపంలో భక్తి గీతాలు ఆలపిస్తూ, నింపారు.కళ్యాణ మహోత్సవం అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకున్న అనంతరం, జిల్లా ఎస్.పి., కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, ఏ ఎస్ పి మరియు అడిషనల్ ఎస్పీలు కలిసి సుమారు 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ సీతారామ కళ్యాణమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఏ.ఆర్. అధికారులు మరియు సిబ్బందిని అభినందించారు. ఈ వేడుకలకు హాజరైన పోలీసు కుటుంబ సభ్యులు మరియు భక్తులకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ సీతా రామ కళ్యాణోత్సవంలో ఏఎస్పి తరుణ్ పహ్వా, ఐపిఎస్ అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ రాజశేఖర్ రాజు, ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ దేవదాస్, చిత్తూరు డి.ఎస్పీ టి.సాయినాథ్, డి.టి.సి డి.ఎస్పీ జె.రాంబాబు, ఏ.ఆర్. డి.ఎస్పీ శ్రీ చిన్ని కృష్ణ, 1వ పట్టణ ఇన్స్పెక్టర్ మహేశ్వర్, 2వ పట్టణ ఇన్స్పెక్టర్ నెట్టికంటయ్య, ఎస్.బి. ఇన్స్పెక్టర్ మురళీ మోహన్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు, క్రైమ్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర రావు, సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్.ఐ.లు సుధాకర్, వీరేశ్, చంద్రశేఖర్ పట్టణ ఎస్.ఐ. లు, ఆర్.ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకోదండ రామచంద్రస్వామి ఆలయంలో కన్నుల పండుగగా శ్రీసీతారాముల కల్యాణోత్సవం


## జయరామ జైజై రామ అంటూ పులకించిన భక్తులు



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణంలోని శ్రీకోదండ రామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీసీతారాముల కల్యాణోత్సవం వేడుకలు కన్నుల పండుగగా జరిగింది. పట్టణంలోనే చావడి వీధిలో ప్రసిద్ధిగాంచిన శ్రీకోదండ రామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని శ్రీసీతారాముల కల్యాణోత్సవ వేడుకలు వైభవ్యతంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ఉత్సవమూర్తులను ఆలయ ప్రాంగణంలోని మండప వేదికపై ప్రతిష్టించి వివిధ రకాల పుష్పాలతో ఆలయ అర్చకులు అలంకరించారు. దీంతోపాటు బంగారు ఆభరణాలను తొడిగారు.ఈ నేపథ్యంలో సరిగ్గా శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో అభిజిత్ లగ్నమందు అర్చకుల వేద మంత్రోచ్చారణల మంగళ వాయిద్యాల నడుమ భక్తుల శ్రీరామ శ్రీరామ జయజయ రామ అంటూ జయజయధ్వానాల మార్మోరబోతుండగా సీతారాముల కళ్యాణోత్సవ ప్రక్రియ కొనసాగింది. కళ్యాణోత్సవంలో భాగంగా స్వామివారు సీతాదేవి మెడలో మాంగళ్యధారణ చేయడం,పూలదండలు మార్చుకోవడం,తర్వాత తలంబ్రాల వేడుక జరగడంతో వందలాది మంది భక్తులు పులకింతులయ్యారు.సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొనడానికి పట్టణంలోనే కాక,సమీప ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతకు మునుపు భక్తులు సీతారాముల మూలవిరాట్ స్వామి వారిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవం నేపథ్యంలో ఉభయదారులుగా వెంకటరాజుల కండ్రిగ గ్రామానికి చెందిన దాత పి.రామరత్నం,రాజేశ్వరి దంపతులు వ్యవహరించారు. కల్యాణోత్సవ ఘట్టానికి ముందు వీరితో ప్రత్యేక హోమాన్ని అర్చకులు నిర్వహించారు. గత కొన్ని ఏళ్లుగా శ్రీసీతారాముల కల్యాణోత్సవం ఘట్టానికి ఉభయ దారులుగా రామరత్నం దంపతులు వ్యవహరిస్తూ వస్తున్నారు.ప్రతి ఏట సీతారాముల కల్యాణోత్సవ వేడుకలకు అవసరమైన పూజా సామాగ్రి,సుగంధ ద్రవ్యాలు వంటివి సమకూర్చుతో శ్రీసీతారాముల కల్యాణోత్సవ ప్రక్రియను జరిపిస్తున్నారు. అలాగే కల్యాణోత్సవం పురస్కరించుకొని ఆలయాన్ని సందర్శించిన భక్తులందరికీ సత్యవేడు పట్టణంలోని జిఎం విజయ్ బాబునాయుడు, గిరిజ,యశ్వంత్ నాయుడు,కీర్తన, చెన్నైకి చెందిన కార్తీక్ నాయుడు–శాలిని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉభయదారులుగా వ్యవహరిస్తున్నారు. దీంతోపాటు విఆర్ కండ్రికకు చెందిన బాషా నాయుడు–గీత,వినోద్ నాయుడు– తులసి తదితరులు ఉభయదారులుగా వ్యవహరిస్తూ ప్రసాదాన్ని పంచి పెట్టారు. అరణ్ఓయల్కు చెందిన బాలాజీనాయుడు–దివ్య,చెన్నైకి చెందిన ధరణి కుమార్ నాయుడు–జీవితేజస్వి దంపతులు పసుపుదారాలు,గాజులను కళ్యాణోత్సవంలో పాల్గొన్న మహిళ భక్తులకు పంపిణీ చేయడం జరిగింది.

# తిరుపతి జిల్లా ప్రజలకు- శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ ...



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పవిత్ర పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభాగ్యం నింపాలని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు., ఐపిఎస్. ఆకాంక్షించారు. పండుగను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, వదంతులను నమ్మకుండా పరస్పర సహకారంతో నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా దేవాలయాలు, ర్యాలీలు జరిగే ప్రాంతాల్లో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సీసీటీవీ, డ్రోన్ పర్యవేక్షణతో పాటు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే డయల్ 112 కు సమాచారం అందించాలని కోరారు. శ్రీరామనవమి పండుగను శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.

# వృద్ధాశ్రమంలో శ్రీరామ నవమి వేడుకలు: అల్పాహారం పంపిణీ చేసిన 'స్వేచ్ఛ ఫౌండేషన్'



ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వికృత గ్రామంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలో స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఫౌండేషన్ వాలంటీర్ల సహకారంతో ఆశ్రమ వికలాంగులకు ఉదయం అల్పాహార వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా స్వేచ్ఛ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వంశీ యాదవ్ మాట్లాడుతూ.. పండుగ పూట వృద్ధుల మధ్య సమయాన్ని గడపడం, వారికి స్వల్ప సాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. వాలంటీర్ల చొరవతో ఈ కార్యక్రమం విజయవంతమైందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, వాలంటీర్లు మరియు ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు. తమకు అండగా నిలుస్తున్న స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులకు వృద్ధులు ధన్యవాదాలు తెలియజేశారు.

# నాయుడుపేట లో సినీ నటుడు సత్యప్రకాష్



ప్రజాభూమి ప్రతినిధి
నాయుడుపేట టౌన్

తిరుపతి జిల్లా నాయుడుపేటలో నూతనంగా ఏర్పాటు చేయబడిన వి కప్ టి కేఫ్ ప్రారంభించడానికి విచ్చేసిన సినీ నటుడు సత్య ప్రకాష్ కు నాయుడుపేటలో ఘన స్వాగతం పలికారు. ఎన్నో సినిమాలలో విలన్ గా నటించిన సత్య ప్రకాష్ నాయుడుపేట వాసి కావడంతో ఆయన అభిమానులు భారీగా నాయుడు పేటలోని ఆంధ్ర బ్యాంక్ మార్గంలో గల వి కప్ కేఫ్ దగ్గరకు చేరుకున్నారు. ఆయనతోపాటు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాయుడుపేట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు రఫీ,సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్,జనసేన పార్టీ నాయకులు అట్ల కృష్ణారావు,ఆకుల కుబేర్ మణి,చిరంజీవి శెట్టి,పాల్గొన్నారు. అనంతరం సత్య ప్రకాష్ మాట్లాడుతూ నాయుడుపేట కి నాకు చాలా అనుబంధం ఉందంటూ ఇలాంటి మంచి కార్యక్రమాలకు నేను హాజరు కావడం చాలా సంతోషకరమని అన్నారు. అంతేకాకుండా జనసేన పార్టీ వీర మహిళ రోహిణి నూతనంగా ఏర్పాటు చేయబడిన కేఫ్ ప్రారంభోత్సవానికి రావడం దగ్గర బంధువులను కలవడం చాలా సంతోషకరంగా ఉందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కుంపటి శీను, శేఖర్, సతీష్, రెడ్డి శ్రీనివాసులు,బాలు శెట్టి,పవన్ కళ్యాణ్, మున్నా, సుమతీరావు, వీర మహిళ హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సీఎం పై ఆ శ్రీరామచంద్రునీ కరుణాకటాక్షం మెండుగా ఉండాలని పూజలు చేయించిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

## రాష్ట్ర భవిష్యత్తుకోసం సీఎం రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు -- చంద్రబాబు పరిపాలనపై ప్రశంసలు జల్లు కురిపించిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ





ప్రజా భూమి ప్రతినిధి
వెంకటగిరి.

రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. వెంకటగిరి పట్టణములోని బంగారుపేట నందు శుక్రవారం నాడు శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీ కోదండరామస్వామి ఆలయంలో స్వామివార్లకు నిర్వహించిన కళ్యాణ కార్యక్రమం లో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్ని స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వేదపండితుల ఆయనకు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ .మీడియాతో మాట్లాడుతూ... గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని విమర్శించారు. అప్పులపాలై బ్యాంకులు సైతం రుణాలు ఇవ్వలేని దుస్థితికి చేరుకుందని ఆరోపించారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు ధైర్యంగా ముందడుగు వేస్తున్నారని కొనియాడారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు ముఖ్యమంత్రి తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు భరోసానిస్తున్నాయని అన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీరామచంద్రుడి ఆశీస్సులతో పాటు ప్రజల మద్దతు సీఎం చంద్రబాబుకు లభించాలని ఆకాంక్షించారు. అలాగే వెంకటగిరి నియోజకవర్గంలోని ప్రజలందరూ సుభిక్షంగా, సుఖశాంతులతో జీవించాలని ఆయన ఆ శ్రీరాముని వేడుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్, పట్టణ అధ్యక్షులు, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్, మాజీ పట్టణ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు,పట్టణ నాయకులు,స్థానిక వార్డు నాయకులు, మహిళలు, భక్తులు, పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో ఆంజనేయస్వామి గుడి వద్ద నీటి సదుపాయం



ప్రజాబలం ఎన్ పి కుంట

పి కొత్తపల్లి పంచాయతీలోని దిగవతుపల్లి స్టేజి వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి గుడి వద్ద నీటి సదుపాయం కోసం బోరు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బోరు వేయించినట్లు మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవతో పలు గ్రామాలను అభివృద్ధి పనులు చురుగ్గా చేస్తున్నట్లు తెలిపారు మండలంలో ఎక్కడ నేటి సమస్య తలత్తకుండా చూస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి, సర్పంచ్ చంద్రకళ, గడికట్ల వేణుగోపాల్ , భాస్కర్ నాయుడు, సుధాకర్ నాయుడు మరియు గ్రామస్తులు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శనివారం 28 మార్చి 2025

# సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్లపై తీర్పు పట్ల ఆందోళన - కేవీపీస్

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



24-3-2026 వ తేది సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్లు మరియు మత మార్పిడి అంశంపై ఇచ్చిన తాజా తీర్పుపై కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షులు దేశాండి అరుణాచలం ఒక ప్రకటన లో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అరుణాచలం మాట్లాడుతూ: సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్లపై ఇచ్చిన తీర్పు రిజర్వేషన్లను మతంతో అనుసంధానం చేయడం పూర్తిగా అభ్యంతరకరం. గౌరవ న్యాయస్థానం ఈ తీర్పును వెంటనే రివ్యూ చేయాలని కోరారు . అలాగే కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి, మతానికి, రిజర్వేషన్లకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టంగా పేర్కొనాలి. రిజర్వేషన్లు ఎందుకు వచ్చాయో గుర్తు చేసుకోవాలి. శతాబ్దాలుగా దళితులు ఎదుర్కొంటున్న అంటరానితనం, సామాజిక వివక్ష, ఆర్థిక-విద్యా వెనుకబాటుతనం నుండి బయటపడేందుకు రాజ్యాంగం ప్రత్యేక హక్కుగా రిజర్వేషన్లను కల్పించింది. ఇవి మతానికి సంబంధించినవి కాదు; ఇవి సామాజిక న్యాయం సాధించడానికి తీసుకున్న చారిత్రక చర్యలు అనీ తెలియజేసారు. మన దేశంలో అందరికీ మత స్వేచ్ఛ ఉంది. ఎవరైనా ఏ మతాన్ని అనుసరించవచ్చు. కానీ అదే స్వేచ్ఛ దళితులకు వర్తించదా? మతం మారితే రిజర్వేషన్లు కోల్పోవాల్సి వస్తుందా? ఇది స్పష్టమైన అన్యాయం. ఒకవైపు మత స్వేచ్ఛను కల్పిస్తూ, మరోవైపు హక్కులను కత్తిరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అని ఆవేదన వేక్తం చేసారు. దళితులు ఇతర మతాలలోకి మారితే ఎస్సీ రిజర్వేషన్లు వర్తించవు అనే తీర్పు తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. ఈ తీర్పును అమలు చేయవద్దని సుప్రీంకోర్టును కోరుతున్నాము అని కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రాజ్యాంగ సవరణ ద్వారా ఈ అన్యాయాన్ని సరిదిద్దాలి. సమాజంలో ఇంకా దళితులపై వివక్ష కొనసాగుతోంది. వారు మతం మార్చుకున్నా ఆ వివక్ష తగ్గదు. కాబట్టి మతాన్ని ఆధారంగా చేసుకుని హక్కులను నిరాకరించడం పూర్తిగా తప్పు డు నిర్ణయం అని ఈ తీర్పు ఆయుధంగా మారి, దళితులపై దాడులు మరింత పెరగడానికి దారి తీసే ప్రమాదం ఉంది. అంటరానితనాన్ని నిర్మూలించడానికి వచ్చిన రిజర్వేషన్లను బలహీనపరచే ఏ చర్యనైనా అంగీకరించలేం. సామాజిక న్యాయం స్థానంలోకి మనుధర్మాన్ని ప్రోత్సహించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు స్పందించాలి. రెండు తెలుగు రాష్ట్రాల అసెంబ్లీలు ఈ అంశంపై తీర్మానాలు ఆమోదించి, కేంద్రానికి రాజ్యాంగ సవరణ కోసం పంపాల అని విజ్ఞప్తి చేసారు. దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ దళితులను గుడిలోకి అనుమతించని పరిస్థితులు ఉన్నాయి. ఈ కారణంగానే వారు చర్చిలకు వెళ్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వివక్ష కొనసాగుతోంది. దళితులు మతం మార్చుకున్నా వివక్ష పోదు. కాబట్టి సామాజిక న్యాయం సాధించాలంటే కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి, దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి.అని డిమాండ్ చేసారు.

# గ్యాస్ డెలివరీ ఆలస్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీసీ వెల్ఫేర్ డైరెక్టర్

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



గ్యాస్ డెలివరీలో జాప్యంపై బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ ఆగ్రహం రేణిగుంటలోని భారత్, హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీల తనిఖీ వినియోగదారులకు సకాలంలో సేవలు అందించాలని జీపాలెం తేజోవతి హెచ్చరిక. రేణిగుంట మండలంలోని గ్యాస్ వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై రాష్ట్ర బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ జీపాలెం తేజోవతి స్పందించారు. శుక్రవారం ఆమె రేణిగుంటలోని భారత్ గ్యాస్, హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలను స్వయంగా సందర్శించి, సిలిండర్ల పంపిణీలో జరుగుతున్న జాప్యంపై క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా జి పాల్యం తేజవతి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ ఏజెన్సీలకు తగినంత స్టాక్ సరఫరా చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజలకు సకాలంలో డెలివరీలు అందకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. వినియోగదారుల మొబైల్ ఫోన్లకు బుకింగ్ కన్ఫర్మేషన్ ఎస్ఎంఎస్లు, ఓటీపీలు వచ్చినప్పటికీ, సిలిండర్లు చేరడానికి రోజులు, వారాల తరబడి సమయం పడుతోందని విమర్శించారు. గ్యాస్ డెలివరీ సిబ్బంది ఫోన్లు స్విచ్ ఆఫ్ చేయడం వల్ల ప్రజలు సరైన సమాచారం లేక ఇబ్బందులు పడుతున్నారని, ఏజెన్సీల పరిపాలనలో సమన్వయం లోపించిందని ఆమె మండిపడ్డారు. గృహ వినియోగం కోసం కేటాయించిన గ్యాస్ సిలిండర్లను నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య అవసరాలకు మళ్లిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, ఇలాంటి చర్యలు సహించేది లేదని తేజోవతి స్పష్టం చేశారు. తక్షణమే లోపాలను సరిదిద్దుకుని, ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన సేవలు అందించాలని, సంబంధిత అధికారులను, ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బీడి బాలాజీ, మండల అధ్యక్షుడు ప్రేమ్ రెడ్డి, యతీంద్ర రెడ్డి, జాన్ మధుకర్, జాన్ జ్యోతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ తనిఖీలలో పాల్గొన్న తిరుపతి జిల్లా కలెక్టర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



చీఫ్ ఎలక్షన్ కమిషనర్ సి ఈ సి ఆదేశాల మేరకు నేడు తిరుపతి జిల్లా కలెకర్ ఎస్ వెంకటేశ్వర్ .వారి ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల వారు పాల్గొనగా ఈవీఎం గోడౌన్ ఈవీఎంల తనిఖీ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీవో డిప్యూటీ రెవెన్యూ కలెక్టర్ ఆఫీసు వారి సౌజన్యంతో నేడు 26 మార్చి 26 తేదీన గౌడెంలోని ఈవీఎంలను వాటి నిక్షిప్తత పరిశీలన విధానాలను గౌడన్ ఇంచార్జ్ రమేష్ . గౌడన్ గార్డులు అందరూ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు .పరిశీలన కొనసాగించి తగు సూచనలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు



చెంగయ్య చింత., జనసేన నాయకులు ఆనంద్ పోటీకూరి . బిజెపి నాయకులు బీడీ బాలాజీ . వైఎస్సార్సీపీ నాయకులు గోపాల్ రెడ్డి , ఆమ్ ఆద్మీ నాయకులు డాక్టర్ ఎస్ కె అహ్మద్ ముహుద్దీన్ , కమ్యూనిస్ట్ నాయకులు హరినాథ్, ఈశ్వరి, భారతి , కాంగ్రెస్ నాయకులు చిరంజీవి తదితరులు పాల్గొని విచ్చేసిన అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ అధికారులు ఇచ్చిన సూచనలను సలహాలు ను లిఖించుకున్నారు ఈ సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ కి కలెక్టర్ కి ఆర్డిఓ కి డిప్యూటీ రెవెన్యూ కలెక్టర్ కి విచ్చేసిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# కమనీయం.. శ్రీ సీతారాముల కల్యాణం..!

- పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలతో గ్రామోత్సవం
- కల్యాణ తంతు జరిపించిన చెవిరెడ్డి దంపతులు
- కల్యాణ వేడుకకు పెద్ద ఎత్తున హాజరైన భక్తజనం
- అలరించిన కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు





ప్రజా భూమి ప్రతినిధి,
తిరుపతి రూరల్



తిరుపతి రూరల్: శ్రీరామ నవమి సందర్భంగా తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీ సీతారాముల కల్యాణం నేత్రపర్వంగా సాగింది. కల్యాణం సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వార్లకు ఆలయ వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. చెవిరెడ్డి నివాసం నుంచి గ్రామంలో ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామి, అమ్మవార్లకు సమర్పించారు. అప్పటికే కల్యాణ వేదికపైకి వచ్చిన శ్రీసీతారామ సమేతలక్ష్మణులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళ శాసనం ఆ తర్వాత ఉత్సవ మూర్తులకు కల్యాణం నిర్వహించారు.

**అత్యంత వేడుకగా పట్టాభిషేకం**

శ్రీసీతారాముల కల్యాణం ముగిసిన తరువాత శ్రీరాముని పట్టాభిషేకం ఘట్టాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల శ్రీరామ నామ స్మరణల మధ్యన శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవంను అర్చకస్వాములు శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. కల్యాణ రాముడు మహారాజుగా పట్టాభిషక్తుడయ్యే అద్భుత ఘట్టాన్ని చూసిన భక్తులు తరించారు. శ్రీరామ పట్టాభిషేకం తరువాత భక్తులు అందరికీ



అక్షతలు, తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

**అత్యద్భుతంగా విందు ఏర్పాటు**

ఆలయం వద్ద శ్రీసీతారాముల కల్యాణం, శ్రీ రామ పట్టాభిషేకంను కనులారా వీక్షించిన భక్తులు అందరికీ చెవిరెడ్డి కుటుంబీకులు అత్యద్భుతమైన విందు ఏర్పాటు చేశారు. పది రకాల వంటకాలతో తయారైన పసందైన విందును అందరికీ అందించడంతో భక్తులు అందరూ సంతృప్తి వ్యక్తం చేశారు. విందు భోజనంను చెవిరెడ్డి కుటుంబీకులతో పాటు గ్రామస్తులు దగ్గరుండి భక్తులు అందరికీ పంపిణీ చేశారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

శ్రీసీతారాముల కల్యాణం, పట్టాభిషేకం మహోత్సవాలు జరిగిన తరువాత కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీరాముని జీవితం, అరణ్యకాష్టాలు, శ్రీసీతారముల కల్యాణం, పట్టాభిషేకం వరకు వివిద రకాల నృత్యాలతో భక్తులు అందరికీ అర్థమయ్యేలా ప్రదర్శించారు. ఎస్వీ మ్యూజిక్ కాలేజీ నుంచి వచ్చిన గాయకులు శ్రీరామునిపై పలు రకాల పాటలు పాడుతూ భక్తులను భక్తి సాగరంలో ముంచెత్తారు. అలాగే ఆలయం వద్ద నిర్మించిన కల్యాణ వేదిక భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తుల సౌకర్యార్థం ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసి అతి దగ్గరగా స్వామి, అమ్మవార్ల కల్యాణం చూసే ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి రోజున స్వామి,అమ్మవార్ల కల్యాణం, పట్టాభిషేకం చూసి తరించే అవకాశం కల్పించినందుకు చెవిరెడ్డి కుటుంబం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# తిరుపతి రాఘవేంద్ర నగర్ లో శ్రీరామనవమి సందర్భంగా స్వామివారికి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతిలో షిరిడి సాయిబాబా మందిరంలో రాఘవేంద్ర నగర్ లో ఈరోజు శ్రీరామ నవమి సందర్భంగా స్వామివారికి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగినది భక్తులు సుమారు 2000 మంది కళ్యాణోత్సవానికి పాల్గొని స్వామివారిని అంగరంగ వైభవంగా శ్రీ రాములవారికి



పట్టాభిషేకం లో పాల్గొన్నారు . ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం తీర్థప్రసాదాలు ప్రతి ఒక్కరికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సాయిబాబా స్వామి ఆలయానికి సంబంధించినటువంటి శివశంకర్ కళ్యాణోత్సవం చేసిన స్వాములు గురు రాజు భట్. శిరిడి సాయి ఆలయ కమిటీ సభ్యులు మోహన్ రాజ్ కుమార్ . శ్రీనివాసులు రాజు .జయ చంద్రయ్య వెంకటస్వామి . బాలకృష్ణ . సుదర్శన్ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# చిన్న వయసులోనే భరతనాట్యంలో ప్రతిభ చాటుతున్న పద్మనాభం రంజిత -

## - తల్లిదండ్రులు, గురువులకు కృతజ్ఞతలు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



ఎస్.ఆర్. పద్మనాభం, పి. హరి ప్రియా దంపతుల కూతురు పద్మనాభం రంజిత చిన్న వయసు నుంచే భరతనాట్యం పట్ల ప్రత్యేకమైన ఆసక్తిని కనబరుస్తూ తన ప్రతిభను చాటుతోంది. బాల్యదశ నుంచే క్రమశిక్షణతో సాధన చేస్తూ పలు సందర్భాల్లో తన నృత్య నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది.ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో కూడా నృత్య ప్రదర్శనలు ఇచ్చి, తన ప్రతిభను విస్తృత స్థాయిలో పరిచయం చేసింది. భరతనాట్యంలో ఉన్న నైపుణ్యం, అభినయం, లయబద్ధతతో రంజిత ప్రత్యేక గుర్తింపు పొందుతోంది.ఈ విజయాల వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత్వం ఎంతో కీలకమని రంజిత భావిస్తోంది. చిన్న వయసులోనే తన ఆసక్తిని గుర్తించి ప్రోత్సహించిన తల్లిదండ్రులు ఎస్.ఆర్. పద్మనాభం, హరి ప్రియా గారికి, అలాగే తనకు భరతనాట్యం నేర్పించిన గురువులకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.భవిష్యత్తులో కూడా భరతనాట్యంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుని కృషి చేస్తున్నట్లు రంజిత తెలిపింది. కళాప్రియుల ఆశీస్సులతో మరిన్ని విజయాలు సాధించాలని ఆమె ఆకాంక్షించింది.

# భక్తులతో కిటకిటలాడిన పల్లమాల కోదండరామస్వామి ఆలయం

ప్రజాభూమి ప్రతినిధి,
బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని పల్లమాలలో వెలిసిన శ్రీ కోదండ రామాలయం భక్తులతో కిటకిటలాడింది. మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు



తరలివచ్చి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం 5 గంటల నుంచే ఆలయ ద్వారాలు తెరుచుకోగా, భక్తులు భారీగా క్యూలలో నిలబడి స్వామివారి దర్శనం పొందారు. ఆలయ పరిసరాలు భక్తజనసందోహంతో సందడిగా మారాయి. ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించబడగా, అర్చకులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో వివిధ కైంకర్యాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయబడగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఉభయ దారులు భక్తులకు తగిన సౌకర్యాలు కల్పిస్తూ సేవలు అందించారు. గ్రామ సర్పంచ్ జొన్నల గడ్డ వెంకటరమణమ్మ గోపాల్ రెడ్డి, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు కార్యక్రమంలో పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, క్యూలైన్, పార్కింగ్ వంటి సౌకర్యాలను సమకూర్చారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కంటే ఈసారి మరింత ఘనంగా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. ఆలయానికి భారీగా తరలివచ్చిన భక్తులతో పల్లమాల గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

# శ్రీ దేశమ్మ ఆలయములో లలితా సహస్రనామ పారాయణం..!

ప్రజాభూమిప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరిలో ని శ్రీ దేశమ్మ దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం అమ్మవారికి ఉదయం సుగంధద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రములు



కట్టి, బంగారుఆభరణములు, సువాసనలు గొలిపి పుష్పాలతో సింగారించి, అష్టోత్తరాలతో కుంకుమార్చన గావించి, ధూప, దీప ,నైవేద్య, మంగళ హారతులు ఇచ్చిభక్తులకు దర్శన ఏర్పాట్లుగావించిరి. అనంతరం సాయంత్రం పూసల గౌరమ్మ ఆధ్వర్యంలో మహిళ భక్తుల బృందం వారిచే లలితా సహస్ర నామపారాయణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రాగూరు చంద్రశేఖర్ భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

# శ్రీరామనవమి వేడుకల్లో శిల్పారామం వేదికగా శివనాట్య కళానిలయం అద్భుత నృత్యప్రదర్శన



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుపతి శిల్పారామంలో శివ నాట్య కళానిలయం (తిరుమలి శాలివాహన ట్రస్ట్ ఆధ్వర్యంలో) కళాకారులు అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. సాంప్రదాయ నృత్యానికి ఆధునిక భావవ్యక్తీకరణను జోడిస్తూ కళాకారులు అందించిన ప్రదర్శనకు ప్రేక్షకుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుమలి శాలివాహన ట్రస్ట్ చైర్మన్ రూపేష్ బాబు, నాట్య గురువు మరియు సెక్రటరీ సంధ్య హాజరై కళాకారులను అభినందించారు. వారి ప్రోత్సాహంతో దాదాపు 30 మంది చిన్నారులు వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించడం విశేషం. శివనాట్య కళానిలయం అనేది సాంప్రదాయ భారతీయ నృత్య కళలను సంరక్షిస్తూ, కొత్త తరానికి అవగాహన కల్పించే ఒక ప్రముఖ వేదికగా నిలుస్తోంది. చిన్నారుల్లో కళాప్రేమను పెంపొందిస్తూ, వారికి శిక్షణ ఇవ్వడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. గురువుల అంకితభావం, శిష్యుల కృషి కలిసి ఇలాంటి అద్భుత ప్రదర్శనలకు కారణమవుతున్నాయని పలువురు కళాభిమానులు అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, తమ పిల్లలు ఇంత గొప్ప వేదికపై నృత్య ప్రదర్శన ఇవ్వడం గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని వారు ఆకాంక్షించారు. మొత్తంగా, ఈ నృత్య ప్రదర్శన శ్రీరామనవమి ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

శ్రీరామనవమి సందర్భంగా లోటస్ ల్యాండ్ మార్క్ సెక్టార్ వన్ పదో రోడ్ లో గల శ్రీ కార్యసిద్ధి దాసాంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో అశేష భక్తజన సందోహం మధ్య వేదమంత్రాల ఘోషలో రామాయణ ప్రాశస్త్యం గురించి



వ్యాఖ్యానం జరుగుతుండగా అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణం ఘనంగా జరిగింది. విశేషంగా 21 మంది దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా భక్తితో ఉత్సవంలో పాల్గొన్నారు. కిక్కిరిసిన జనం యొక్క జై శ్రీరామ్ నినాదాలతో కళ్యాణం సుసంపన్నమైంది. ఆలయ ట్రస్ట్ సభ్యులు మనోహర్ ,సాయిరెడ్డి శ్రీరామనవమి ఉత్సవాల,ఆలయ విశిష్టతను గురించి వివరించారు. అనంతరం ఆలయ ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన పసందైన విందు లో వేలాదిమంది భక్తులు పాల్గొని అన్నప్రసాదం గ్రహించి ధన్యులయ్యారు.

# కూటమి ప్రభుత్వంతోనే వడ్డెర్ల సంక్షేమం

### -మైనింగ్ లీజుల కేటాయింపు పట్ల హర్షాతిరేకాలు --సీఎం, లోకేష్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కూటమి ప్రభుత్వంలోని వడ్డెర సంక్షేమం సాధ్యమని ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు. వడ్డెర్ల సొసైటీలకు మైనింగ్ లీజులను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం స్థానిక శ్రీకంఠాపురం వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ, నారా లోకేష్ చారిత్రాత్మక





నిర్ణయం వడ్డేరల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులలికేటాయింపుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల వడ్డేర సామాజిక వర్గం అంతటా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం వడ్డేర్ల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ తమ పాదయాత్రలో వడ్డేర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని మాట తప్పని నేతగా నిలిచారని కొనియాడారు. ఇచ్చిన హామీ ప్రకారం వడ్డేర సొసైటీలకు మైనింగ్ లీజులను కేటాయించడంలో చొరవ చూపిన లోకేష్, కూటమి ప్రభుత్వ పెద్దలకు సామాజిక వర్గం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. ?వడ్డెర్ల అభ్యున్నతి కోసం తీసుకున్న ఈ నిర్ణయం సాహసోపేతం, లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం మైనింగ్ లీజులను కేటాయించడం సామాజిక వర్గానికి దక్కిన గౌరవంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట ఆంజనప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి పరిగి హనుమప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి దుర్గా నవీన్, సంఘం నాయకులు వడ్డే ప్రసాద్, కెంచప్ప, సునీల్ కుమార్, అసెంబ్లీ కార్యదర్శి దుర్గ నాని, వెంకటేష్, శివ, గురు, శంకర్, గంగాధర్, శ్రీనివాస్, చంద్రాయుడు, పోతన్న, జ్యోతి కుమార్, మల్లికార్జున, నందీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు నాటక రంగానికి పూర్వవైభవం తెస్తాం:మంత్రి కందుల దుర్గేష్

- ప్రపంచ రంగస్థల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- తెలుగు నాటక రంగ వికాసానికి కూటమి ప్రభుత్వ కార్యాచరణ సిద్ధం చేస్తోందన్న మంత్రి దుర్గేష్
- నాటకం అనేది సమాజానికి అద్దం పట్టే కళ... ఈ కళాకారుల ప్రతిభను గుర్తించి, వారిని ఆర్థికంగా నిలబెట్టడమే

**కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్న మంత్రి కందుల దుర్గేష్**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ తెలుగు నాటక రంగ లోకానికి, కళాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ నాటక రంగాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలుగు నాటక రంగానికి పూర్వ వైభవం తీసుకువచ్చేలా కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కసరత్తు చేస్తోందని, త్వరలోనే ఇందుకు సంబంధించిన విధివిధానాలను ప్రకటిస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. గత ప్రభుత్వం విస్మరించిన ప్రతిష్టాత్మక 'కందుకూరి వీరేశలింగం పంతులు' పురస్కారాలను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించిందని, ఏప్రిల్ 16న తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా ఒక పర్యాయం అర్హులైన కళాకారులకు, రచయితలకు, సాంకేతిక నిపుణులకు అందజేసిందని ఆయన గుర్తుచేశారు. త్వరలోనే మరో దఫా కందుకూరి పురస్కారాలు అందిస్తామని స్పష్టం చేశారు. నంది అవార్డులు, నంది నాటకోత్సవాలను నిర్వహిస్తామన్నారు. ఆ దిశగా కసరత్తు మొదలైందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్వయంగా కళాకారుడైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో కళలకు, కళాకారులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. నాటకం అనేది కేవలం వినోదం మాత్రమే కాదని, అది సామాజిక మార్పుకు ఒక శక్తివంతమైన ఉత్ప్రేరకమని అభివర్ణించారు. భూత, భవిష్యత్, వర్తమానాలకు వారధిగా నిలిచే ఏకైక కళారూపం నాటకమని కొనియాడారు.రంగస్థల



నటుడిగా ఇటీవల తాను ప్రదర్శించిన బాలచంద్రుడి, వీరపాండ్య కట్టబొమ్మన ఏకపాత్రాభినయ పాత్రలను మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ, నవరసాలను పండించే నాటక కళ పట్ల తనకున్న మక్కువను చాటుకున్నారు. ప్రతిభ గల కళాకారులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పాటునందిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ పునరుద్ఘాటించారు. సాంప్రదాయ నాటక కళకు ఆధునిక సాంకేతికతను జోడించడం ద్వారా నేటి తరానికి నచ్చేలా నాటకాలను తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఉన్న కళాక్షేత్రాలను, ఆడిటోరియంలను అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునీకరించాలని భావిస్తున్నామని, తద్వారా కళాకారులకు మెరుగైన వేదికలు, ప్రేక్షకులకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాటక పరిషత్తులను ప్రోత్సహించడం ద్వారా మరుగున పడిపోతున్న పౌరాణిక, చారిత్రక, జానపద నాటకాలను, కళారూపాలను పునరుద్ధరించేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.నాటకం అనేది సమాజానికి అద్దం పట్టే కళ అని పేర్కొంటూ వరల్డ్ థియేటర్ డే సందర్భంగా ఈ కళాకారుల ప్రతిభను గుర్తించి, వారిని ఆర్థికంగా నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

# విద్యుత్ టారిఫ్ తో వినియోగదారులకు ఊరట

- విద్యుత్ రెవిన్యూ లోటును పూడ్చేందుకు ప్రభుత్వం అంగీకారం
- గృహ, వాణిజ్య వినియోగదారులకు భారీ ఉపశమనం
- 8 లక్షల ఎస్సీ,ఎస్టీ గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్తు
- ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి (ఎపిఇఆర్సీ) 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇటీవల విడుదల చేసిన విద్యుత్ టారిఫ్ ఆర్డర్ ద్వారా ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు భారీ ఉపశమనం లభిస్తోందని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ ఢ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి వెల్లడించారు. విద్యుత్ వినియోగదారుల శ్రేయస్సును దృష్టిలో వుంచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థల రెవిన్యూ లోటును భర్తీ చేసేందుకు వీలుగా ఈ యేడాది మార్చి 12వతేదీన ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో వినియోగదారులకు విద్యుత్ బిల్లుల్లో ఆదా చేసేందుకు అవకాశం ఏర్పడింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.8,238 కోట్ల రూపాయల రెవిన్యూ లోటుతో ఎపిఎస్పిడిసిఎల్ తన ప్రతిపాదనల్ని ఎపిఇఆర్సికి సమర్పించింది. ఈ పరిస్థితుల్లో విద్యుత్ సంస్థల రెవిన్యూ లోటును భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపడంతో విద్యుత్ టారిఫ్ ను పెంచాల్సిన అవసరం లేకుండా ఎపిఇఆర్సి టారిఫ్ ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం, ఎపిఇఆర్సి ఉత్తర్వుల ద్వారా ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో 53.84 లక్షల గృహ వినియోగదారులకు విద్యుత్ చార్జీల పెంపు నుంచి ఉపశమనం లభించడంతోపాటు 12.15 లక్షల వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా విద్యుత్తును సరఫరాను కొనసాగించడం జరుగుతోంది. అదేవిధంగా సంస్థ పరిధిలో 8 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు, క్షురకులకు, దోభీ ఘాట్లకు ఉచిత విద్యుత్తు సరఫరా కొనసాగుతోంది. సంస్థ పరిధిలో వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు యూనిట్ ధరను రూ.12.25 నుంచి రూ. 9.95పై॥ లకు అంటే ఒక్కో యూనిట్టుకు రూ. 2.30పై॥లు తగ్గించడంతో వాణిజ్య వినియోగదారులకు విద్యుత్ బిల్లుల నుంచి భారీ ఉపశమనం లభిస్తోంది. అదేవివధంగా మర మగ్గాలకు సంబంధించి లోడ్ లిమిట్ ను 10 హెచ్ పి నుంచి 20 హెచ్ పికి పెంచడంతో సంస్థ పరిధిలో సుమారు 18 వేల మంది నేతన్నలకు లబ్ధి చేకూరుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సోలార్ విద్యుత్ పరికరాల తయారీ సంస్థలకు ప్రత్యేక సబ్ కేటగిరీని అమలు చేయడం ద్వారా సంప్రదాయేతర ఇంధన వనరుల ఏర్పాటుకు తోడ్పాటునందించేందుకు అవకాశం ఏర్పడుతోంది. అదేవిధంగా నీటి శుద్ధి కేంద్రాలు, ముద్రణా కేంద్రాలను వాణిజ్య కేటగిరీ నుంచి పారిశ్రామిక కేటగిరీకి మార్పు చేయడంతో వారికి కూడా లబ్ధి చేకూరుతుంది. జాతీయ రహదారుల వెంట విద్యుద్దీపాలకు సరఫరా చేసే విద్యుత్తును కేటిగిరి-॥ (వాణిజ్య) నుంచి కేటగిరీ-4 (ఎ) యుటిలిటీస్ గా వర్గీకరణను మార్పు చేశారు. ఇక ఈము పక్షుల కేంద్రాలను కూడా సీజనల్ ప్రాసెసింగ్ యూనిట్ కిందకు మార్చడంతోపాటు కోళ్ళఫారంలలో ఫీడ్ మిక్సింగ్ ఎప్లాంట్లకు ప్రత్యేకంగా సబ్-మీటరును ఏర్పాటు చేసుకునే వెసులుబాటు అందుబాటులోకి రావడంతో కోళ్ళఫారాల యాజమానులకు ఊరట లభిస్తోంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ టారిఫ్, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ట్రూఅప్ /ట్రూడౌన్ సర్దుబాటు చార్జీలపై ఎపిఇఆర్సి ఈనెల 25వతేదీన విడుదల చేసిన టారిఫ్ ఆర్డర్ ద్వారా ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో నెలకు 500 యూనిట్ల వినియోగం పైన వున్న 41,510 మంది వాణిజ్య వినియోగదారులకు, 883 మంది ప్రకటనల హటర్డింగ్ వినియోగదారులకు, 2,307 మంది ఎల్టి/ హెచ్ టి ఫంక్షన్ హాల్స్ వినియోగదారులకు, 52 మంది గ్రీన్ పవర్ వినియోగదారులకు, 423 మంది ప్రారంభ దశ హెచ్ టి వినియోగదారులకు విద్యుత్ బిల్లుల నుంచి భారీ ఉపశమనం లభిస్తోంది. సంస్థ పరిధిలో లబ్ధి పొందే వినియోగదారుల వివరాలు కింది విధంగా వున్నాయి.



# రేణిగుంటలో శ్రీరామ నవమి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట పట్టణంలోని రామాలయంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ లైన్ వీధిలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయం భజన మందిరంలో మార్చి 27వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఆరు రోజుల పాటు శ్రీ కోదండరామస్వామి తిరునక్షత్ర మహోత్సవ వేడుకల ఉత్సవ కార్యక్రమాన్ని ఆలయ నిర్వహికులు చేపట్టారు. నవరాత్రుల మహోత్సవంలో భాగంగా ప్రతినిత్యం ప్రత్యేక అలంకరణ, అభిషేక కార్యక్రమాలు జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం సీతారాముల విగ్రహాలకు ప్రత్యేకంగా




అలంకరించి అభిషేకం నిర్వహించారు. 29 వ తేదీ సాయంత్రం 6 గంటలకు కళ్యాణోత్సవ కార్యక్రమం, 31వ తేదీ సాయంత్రం 6 గంటలకు పట్టాభిషేక కార్యక్రమం , ఏప్రిల్ ఒకటవ తేదీ సాయంత్రం 6 గంటలకు సత్యనారాయణ వ్రతం హోమం, ఏప్రిల్ మూడవ తేదీ సాయంత్రం 6 గంటలకు వుంజల సేవ , ఏప్రిల్ 4వ తేదీ మధ్యాహ్నం పేదలకు అన్నదాన కార్యక్రమం , సాయంత్రం సీతారామ విగ్రహాలను పూరేగింపు కార్యక్రమం ఉంటుందని ఆలయ నిర్వహకులు తెలిపారు. శనివారం రేణిగుంట సాయిబాబా ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం పేదలకు ఆలయ నిర్వహకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిపారు.

# ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్

### ట్రస్ట్ నిర్వహణలో దాతలు, సిబ్బంది సహకారం మరువలేనిది

ప్రజాభూమి ప్రతినిధి,కుప్పం:

ఎన్టీఆర్ ఆశయ సాధనలో ముందుం టామని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. ఆపన్నులను ఆదుకునేందుకు ట్రస్ట్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా పలు గ్రామాల్లో భువనేశ్వరి




పర్యటించారు. అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహిళలతో సమావేశమయ్యారు. 4వ రోజు పర్యటనలో ముందుగా శ్రీరామ నవమిని పురస్కరించుకుని కుప్పంలో కోదండరామ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుప్పంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారి బాల్య స్నేహితుడు చంద్రశేఖర్ ఇంటికి భువనేశ్వరి వెళ్లారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త బాల కుమార్ కుటుంబసభ్యులను పరామర్శించారు. టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో, సీఎం చంద్రబాబు సహకారంతో ట్రస్ట్ సేవలు కొనసాగిస్తున్నామని నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం టీటీడీ కళ్యాణ మండపంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వయం ఉపాధికి చేయూత కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు.

# "పట్టాలు ఇచ్చి వదిలేసారా? లిడ్రైనేజీ లేదు - రోడ్లు లేవు -- లైట్లు లేవు...

### పందుల మధ్య జీవిస్తున్న మంత్రి పాలెం ప్రజలు!"

ప్రజాభూమి ప్రతినిధి:-అనకాపల్లి: పరవాడ మండలంలోని మంత్రి పాలెం కాలనీ (సర్వే నం. 266, వార్డ్ నం. 85)లో నివసిస్తున్న ప్రజలు తీవ్ర సమస్యలతో నరకయాతన అనుభవిస్తున్నారు. 1992లో ప్రభుత్వం ఇచ్చిన పట్టాలు ఉన్నప్పటికీ, ఇప్పటికీ కనీస మౌలిక వసతులు అందలేదు.





డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురుగు నీరు నిల్వై కాలనీ మొత్తం అపరిశుభ్రంగా మారింది. ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకుని పందులు గుంపులు గుంపులుగా తిరుగుతూ, అదే ప్రదేశాలను నివాసంగా మార్చుకున్నాయి. ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కాలనీలో రోడ్లు లేకపోవడం, అప్రోడ్ కూడా లేకపోవడం, వీధి లైట్లు లేకపోవడం వల్ల ప్రజలు రోజువారీ జీవనంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది.

ప్రజల ఆవేదన: "పట్టాలు ఇచ్చి బాధ్యత పూర్తయిందా? మేము 25--30 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం. కానీ మాకు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలో మాత్రమే నాయకులు కనిపిస్తారు... తర్వాత మమ్మల్ని మర్చిపోతారు" అంటూ కాలనీ ప్రజలు మండిపడుతున్నారు.

ప్రజల డిమాండ్లు:
- వెంటనే డ్రైనేజీ కాలువలు నిర్మించాలి
- రోడ్లు మరియు అప్రోడ్ వేయాలి
- వీధి లైట్లు ఏర్పాటు చేయాలి
- పందుల సమస్యను వెంటనే పరిష్కరించాలి

అధికారులకు గట్టి హెచ్చరిక: ఇప్పటికైనా స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగే పరిస్థితి నెలకొంది. "మాకు కనీస సౌకర్యాలు కల్పించండి... మమ్మల్ని పట్టించుకోండి" అంటూ మంత్రి పాలెం కాలనీ ప్రజలు గళమెత్తుతున్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణం



ప్రజాభూమి ప్రతినిధి,గాజువాక: 68వ వార్డ్ మింది గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాస్ పాల్గొన్నారు. వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడివాడ లతీష్ మాట్లాడుతూ శ్రీరాముడు మనిషికి ఆదర్శప్రాయమైన జీవితం ఎలా ఉండాలో చూపించిన మహానుభావుడని అన్నారు. ధర్మానికి కట్టుబడి ఉండటం, మాట తప్పకపోవడం, తల్లిదండ్రుల పట్ల భక్తి, వినయం వంటి లక్షణాలు ప్రతి ఒక్కరూ ఆచరించాలని తెలిపారు. శ్రీరాముని మార్గాన్ని అనుసరిస్తే మన జీవితాల్లో శాంతి, సంతోషం, విజయాలు సహజంగా వస్తాయని చెప్పారు. గాజువాక ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. జి. శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీరాముడు చూపిన ధర్మం, ప్రేమ, సహనం మన జీవితాలను సార్థకం చేయాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంట్లో శాంతి, సౌఖ్యం, ఆనందం నిండి ఉండాలని కోరుకుంటూ జర్నలిస్టులందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోదండ రామాలయ కమిటీ సభ్యులు గుడివాడ జోగారావు, వరి వెంకట్రావు, గానుగుల శ్యామలరావు, సిగటాపు వెంకట్రావు, రెడ్డిపల్లి రవి, వరుపల్లి శ్రీనివాసరావు తదితరులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీకోదండరామునికి చెవిరెడ్డి సారె సమర్పణ

**-- ఆలయంకు వెళ్లిన చెవిరెడ్డి లక్ష్మీ, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి**
**-- సాదర స్వాగతం పలికిన నెన్నూరు గ్రామస్తులు**

ప్రజా భూమి ప్రతినిధి
రామచంద్రపురం

రామచంద్రాపురం మండలం నెన్నూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామస్వామి, శ్రీకృష్ణస్వామి, శ్రీ మహాగణపతి ఆలయాల



కుంభాభిషేక మహోత్సవంకు చెవిరెడ్డి కుటుంబీకులు హాజరయ్యారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి శుక్రవారం చెవిరెడ్డి లక్ష్మీ, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు పట్టు వస్త్రాలు తీసుకువచ్చి సమర్పించారు. ఆలయం వద్దకు చేరుకున్న చెవిరెడ్డి కుటుంబీకులకు గ్రామస్తులు సాదర స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేయించారు. చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి తన తల్లి చెవిరెడ్డి లక్ష్మీతో కలసి ఆలయంలో నూతనంగా ప్రతిష్టచేసియున్న శ్రీసీతాసమేత కోదండ రాముల వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ఆలయ వైశిష్ట్యాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

జనరల్

శనివారం, మార్చి 28, 2026

12


# పవిత్ర కృష్ణా తీరంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

### - సీతానగరం ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని, పవిత్ర కృష్ణా నదీ తీరంలో కొలువైన శ్రీమత్వీరాంజనేయస్వామి వారి ఆలయంలో వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ప్రకృతి రమణీయతతో కూడిన కృష్ణా తీరంలో వెలసిన ఈ పురాతన ఆలయం శుక్రవారం ఉదయం నుం డే రామనామ స్మరణతో మారుమోగింది. మధ్యాహ్నం సరిగ్గా 12 గంటలకు అభిజిత్ లగ్నంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. పవిత్ర నదీ తీరంలోని ఈ వేదికపై జరిగిన కల్యాణ క్రతువును



వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా జరిగిన ఈ వివాహ మహోత్సవం భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తింది.ఈ విశేష కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) దంపతులు పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఈవో శీనా నాయక్ దంపతులు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, కృష్ణా తీరంలోని ఈ పవిత్ర క్షేత్రంలో స్వామివారి కల్యా ణం నిర్వహించడం లోక కల్యాణానికి శుభ సూ చకమ ని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, ఇంద్రకీలాద్రి దేవస్థాన సిబ్బంది మరియు పరిసర ప్రాంతా ల స్థానికులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. నదీ తీరంలో ఏర్పాటు చేసిన అనంతరం భక్తులందరికీ పానకం, వడపప్పు మరియు తీర్థప్రసాద వితరణ, అన్న ప్రసాదం వితరణ జరిగింది.



## జొన్నలవారి మోడిలో బండి రామకృష్ణ పర్యటన

### గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం

మచిలీపట్నం ప్రజాభూమి రూరల్:

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కృష్ణా జిల్లా మచిలీపట్నం రూరల్ పరిధిలోని జొన్నలవారి మోడి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా గ్రామంలోని రామాలయాన్ని మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు DCMS చైర్మన్ బండి రామకృష్ణ సందర్శించారు.స్వామివారి దర్శనం - గ్రామస్థులతో భేటీఆలయానికి విచ్చేసిన బండి రామకృష్ణకు గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నెలకొన్న మౌలిక సదుపాయాల కొరత, వ్యవసాయ పనుల గురించి మరియు కాలువ గురించి గ్రామస్తులు బండి రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లారు.పార్టీ దృష్టికి సమస్యలు: ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను సావధానంగా విన్నానని, వీటిని తక్షణమే పార్టీ అధిష్టానం మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధిలో జొన్నలవారి మోడి గ్రామానికి ప్రాధాన్యత ఉంటుందని, ప్రజల అవసరాలను తీర్చడమే జనసేన లక్ష్యమని బండి రామకృష్ణ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాలిశెట్టి రవిశంకర్‌కు 'ప్రజా భూమి' పత్రిక అందజేత

తాళ్లపాలెం, మచిలీపట్నం రూరల్:



తాళ్లపాలెం పంచాయతీ మాజీ నాయకులు వాలిశెట్టి రవిశంకర్ ను 'ప్రజా భూమి' దినపత్రిక ప్రతినిధి అనంత సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజా భూమి దినపత్రిక ప్రతులను అందజేసి, పత్రికా విశేషాలను వివరించారు.పత్రికలోని వార్తా కథనాలను మరియు విశ్లేషణలను పరిశీలించిన రవిశంకర్, ప్రజా భూమి దినపత్రిక పనితీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పత్రికలు బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని పేర్కొన్నారు.

ప్రజాపక్షం: సామాన్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో 'ప్రజా భూమి' ముందుండాలని ఆయన ఆకాంక్షించారు.గ్రామీణ వార్తలు: తాళ్లపాలెం వంటి గ్రామాల్లోని మౌలిక వసతులు, రైతాంగ సమస్యలపై పత్రిక ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమని కొనియాడారు.పత్రికా విలువలను కాపాడుతూ, నిష్పక్షపాతంగా వార్తలు అందిస్తున్న ప్రతినిధి అనంత సురేష్‌ను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.నిరంతరం ప్రజల గొంతుకగా నిలుస్తూ, ప్రజా భూమి దినపత్రిక మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని వాలిశెట్టి రవిశంకర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తితో కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ

### - మొక్కజొన్న రైతులకు భారీ ఊరట దిశగా కీలక ప్రయత్నం



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను గమనించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రైతుల అభ్యున్నతే లక్ష్యంగా వెంటనే చర్యలు చేపట్టారు. 2025-26 రబీ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4.83 లక్షల హెక్టార్లలో సాగు జరిగి 37 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి నమోదైనప్పటికీ, మార్కెట్ ధరలు కనీస మద్దతు ధర కంటే తక్కువగా ఉండటంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని మంత్రి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అత్యవసర అవసరాల నిమిత్తం రైతులు తక్కువ ధరలకు పంటను అమ్ముకోవాల్సి వస్తోందని వివరించిన మంత్రి, ఈ పరిస్థితుల్లో తక్షణమే కేంద్రం జోక్యం అవసరమని ముఖ్యమంత్రి కి స్పష్టం చేశారు. రైతులకు న్యాయమైన ధర కల్పించాలనే లక్ష్యంతో ధర లోపం చెల్లింపు (పిడీపీఎస్ స్కీం) ను మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (ఎమ్ ఐ ఎస్) ద్వారా అమలు చేయాలని, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌కు 100% నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భరించేలా చేయాలని, అలాగే ప్రస్తుత 25% పరిమితిని 100% ఉత్పత్తికి విస్తరించి, జూన్ 2026 వరకు పథకాన్ని కొనసాగించాలని మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి, కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి లేఖ రాసి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక శోభ

### - ఆధ్యాత్మిక విశేష ప్రవచనం ఏర్పాటు

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:




శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న వసంత నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని, శ్రీరామనవమి పర్వదినాన శుక్రవారం సాయంత్రం రాజగోపురం వద్ద ఉన్న కళావేదికపై ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ప్రముఖ భాషా ప్రవీణ మరియు సంస్కృత భాషా ప్రచారకులు శ్రీ మైలవరపు లక్ష్మీనరసింహం గారు ఈ ప్రవచనాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు "త్రిశక్తి వైభవం" మరియు "శ్రీరామనవమి విశిష్టత" గురించి భక్తులకు వివరించారు. దుర్గామల్లేశ్వరుల సన్నిధిలో రామకథను వినడం భక్తులకు కనువిందుగా నిలిచింది. అమ్మవారి శక్తికి, రాముని ధర్మానికి ఉన్న అవినాభావ సంబంధాన్ని వారు తమ ప్రసంగంలో చక్కగా విశ్లేషించారు.కార్యక్రమం అనంతరం ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) మరియు ఈవో శీనా నాయక్ ప్రవచనకర్త మైలవరపు లక్ష్మీనరసింహంని శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ స్థానాచార్య విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు శంకర శాండిల్య మరియు ఇతర దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం వేళ అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో ఈ ప్రవచన కార్యక్రమాన్ని వీక్షించి ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు.

## కొనకళ్ళ నాగరాజుకు ప్రజాభూమి పత్రిక అందజేత

తాళ్లపాలెం (మచిలీపట్నం రూరల్):



కృష్ణా జిల్లా మచిలీపట్నం రూరల్ తాళ్లపాలెం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు కొనకళ్ళ నాగరాజు ను ప్రజా భూమి దినపత్రిక ప్రతినిధి అనంత సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజా భూమి దినపత్రిక ప్రతులను అందజేసి, పత్రికా విశేషాలను వివరించారు. పత్రికలోని వార్తా కథనాలను పరిశీలించిన కొనకళ్ళ నాగరాజు, ప్రజా భూమి దిన పత్రిక పనితీరును మరియు సామాజిక బాధ్యతను ప్రత్యేకంగా అభినందించారు.అభివృద్ధిపై ప్రజా భూమి దృష్టి అభినందనీయంఈ సందర్భంగా కొనకళ్ళ నాగరాజు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పత్రికలు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా బీచ్ అభివృద్ధి: మచిలీపట్నం తీర ప్రాంతంలో ప్రభు త్వం చేపడుతున్న బీచ్ అభివృద్ధి పనుల గురించి పత్రికలో సమగ్రంగా రిపోర్ట్ చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు.తాళ్లపాలెం అభివృద్ధి: తాళ్లపాలెం పంచాయతీ పరిధిలో జరుగుతున్న మౌలిక వసతుల కల్పన మరియు గ్రామ అభివృద్ధిని పత్రికా ముఖంగా వెలుగులోకి తెస్తున్నందుకు ప్రతినిధి అనంత సురేష్‌ను ఆయన అభినందించారు.ప్రజా సమస్యలే ప్రాతిపదికగా: ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడమే కాకుండా, జరుగుతున్న అభివృద్ధిని కూడా వివరించడం పత్రికా ధర్మం. ప్రజా భూమి పత్రిక ఆ దిశగా అడుగులు వేయడం సంతోషకరం అని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో కూడా పత్రికా విలువలను కాపాడుతూ, నిరంతరం ప్రజాపక్షం వహించాలని ఆకాంక్షించారు.

## చల్లపల్లి శ్రీరామ నవమి వేడుకల్లో మండలి వెంకట్రామ్

చల్లపల్లి ప్రజాభూమి ప్రతినిధి

చల్లపల్లి పడమర వీధిలోని రాఘవాపు రపు వెంకట కృష్ణమ్మ జానకి రామాలయంలో శుక్రవారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. జనసేన పార్టీ మండల నాయకుడు పసుపులేటి రవికు మార్- విజయ నాగదుర్గ దంపతులు రాముల వారి





కళ్యాణం జరిపించారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని పూజలు జరిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ పెద్దలు, అర్చకులు ఘనంగా సత్కరించారు.

కార్యక్ర మంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ప్యాక్స్ చైర్మన్ బొందలపాటి వీరబాబు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే స్వగ్రామంలో శ్రీరామనవమి వేడుకలు

### భావదేవరపల్లిలో వైభవంగా సీతారామ కళ్యాణం







ప్రజాభూమి ప్రతినిధి ,నాగాయలంక: అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తమ స్వగ్రామం నాగాయలంక మండలం భావదేవర పల్లిలో శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్నారు. భావదేవరపల్లి పెద్దూరులోని శ్రీరామ మంది రంలో సీతారామ కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు, గ్రామ సర్పంచ్ మం డలి ఉదయ భాస్కర్ - స్వర్ణ దంపతులు, మండలి వెంకట్రామ్ - కృష్ణవేణి దంపతులు, మండలి వెంకట కాళేశ్వరరావు - విజయలక్ష్మి దంపతు లు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ రాముల వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు. బ్రహ్మశ్రీ వఝుల నాంచారయ్య శాస్త్రి స్వామివారి కళ్యాణం జరిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు ఆలయంలో రాముల వారిని దర్శించుకుని పూజలు జరిపించుకున్నారు. కళ్యాణమూర్తులకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పల్లకి సేవ చేశారు.

అచ్చిరెడ్డి ముఠా పెద్దలు, బండ్రెడ్డి వారి ముఠా పెద్దలు, కృష్ణారెడ్డి ముఠా పెద్దలు, బావిరెడ్డి వారి ముఠా పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ ఘనత వైయస్ జగన్‌దే

### వైయస్సార్సీపీ హయాంలోనే రూ. 217 కోట్ల వ్యయం

### ఆస్పత్రి నిర్మాణంపై బహిరంగ చర్చకు సిద్ధమా? :కూటమి నాయకులకు కాసు మహేష్‌రెడ్డి సవాల్

ప్రజాభూమిప్రతినిధి,నరసరావుపేట:

పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ ఏర్పాటు ఘనత ముమ్మాటికీ వైయస్సార్సీపీకే దక్కుతుందని, జగన్‌గారు సీఎంగా ఉండగానే రూ.217 కోట్లు వెచ్చించి 90 శాతం పనులు పూర్తి చేశారని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి స్పష్టం చేశారు. నరసరావుపేటలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే 2024 జూన్‌లోనే కాలేజీని ప్రారంభించి ఉండే వారమని, దాని ద్వారా స్థానికంగా మంచి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేవని ఆయన తెలిపారు. 2019లో వైయస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పాటైన రెండు నెలల కే పల్నాడులో మెడికల్ కాలేజీ, ఆస్పత్రి ఏర్పాటు చేయాలని వైయస్ జగన్ గారిని కోరితే తొలి బడ్జెట్‌లోనే రూ.200 కోట్లు కేటాయించారని, వెంటనే 50 ఎకరాలు భూములు సేకరించి కోవిడ్ సంక్షోభం ముగిసిన వెంటనే పనులు ప్రారంభించినట్టు చెప్పారు.ప్రెస్‌మీట్‌లో కాసు మహేష్‌రెడ్డి

**ఇంకా ఏం మాట్లాడారంటే..:**

బహిరంగ చర్చకు సిద్ధమా?:మా ప్రభుత్వ హయాంలో పిడుగురాళ్లలో మెడికల్ కాలేజీ కోసం చిత్తశుద్ధితో పని చేస్తే, ఆ కాలేజీ ప్రాశస్త్యం తెలియకుండా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు ఎద్దేవా చేస్తూ.. పోస్టుమార్టమ్ చేయడానికా, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అని మాట్లాడారు. మళ్లీ ఇప్పుడు పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ తమ ఘనత అంటూ నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారు. వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమంతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కుట్రలు వికటించడంతో గతిలేని పరిస్థితుల్లోనే 90 శాతం పూర్తయిన పిడుగురాళ్ల మెడికల్ కాలేజీని రెండేళ్ల తర్వాత ప్రారంభించాలని నిర్ణయించారు. కూటమి నాయకులకు దమ్ముంటే మెడికల్ కాలేజీ నిర్మా ణంపై బహిరంగ చర్చకు సిద్ధమా? ప్రజారోగ్యంపై చంద్రబాబుకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే అన్ని మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రభుత్వమే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి.

**మా హయాంలో 7 మెడికల్ కాలేజీలు పూర్తి:**

పల్నాడుతో పాటు రాష్ట్రంలోని అనేక వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించే లక్ష్యంతో జగన్‌గారు పని చేశారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 17 కొత్త మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టడంతోపాటు వైయస్సార్సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి 7 మెడికల్ కాలేజీలను పూర్తి చేసి 5 కాలేజీల్లో అడ్మిషన్లు కూడా ప్రారంభించడం జరిగింది. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు ఎక్కడికక్కడ ఆపేయడమే కాకుండా పీపీపీ మోడల్‌లో ప్రైవేటుపరం చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ నిర్ణయంపై వైయస్సార్సీపీ పెద్ద ఎత్తున ఆందోళనకు దిగడంతో, టెండర్లలో పాల్గొనడానికి ఏ ఒక్కరూ ముందుకు రాలేదు. వైయస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక టెండర్లను రద్దు చేసి మెడికల్ కాలేజీలను మళ్లీ ప్రభుత్వపరం చేస్తామన్న జగన్ గారి హెచ్చరికలతో ప్రైవేటు సంస్థలు వెనకడుగు వేశాయి.

**ప్రైవేటీకరణకు కేంద్రం అంగీకరించలేదని..:**

వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే పిడుగురాళ్ల మెడికల్ కాలేజీని ప్రారంభిస్తున్నట్టు కూటమి ప్రభుత్వం



గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. కేంద్ర ప్రభుత్వ సాయంతో నిర్మాణం జరుపుకొన్న పిడుగురాళ్ల మెడికల్ కాలేజీని ప్రైవేటుపరం చేస్తామంటే కేంద్రం అంగీకరించక పోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో దాన్ని పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం ముందుకొచ్చింది. కాలేజీలను పూర్తి చేసేందుకు ప్రైవేటు సంస్థలు ముందుకు రాక, ప్రైవేటీకరణకు కేంద్రం ఒప్పుకోకపోవడంతో గతిలేని పరిస్థితుల్లోనే దాదాపు పూర్తయ్యే దశలో ఉన్న పిడుగురాళ్ల మెడికల్ కాలేజీని ప్రారంభించడానికి చంద్రబాబు ముందు కొచ్చారు. అంతే కానీ ఈ ప్రాంత ప్రజలపై ప్రేమ వల్ల కాదు. చంద్రబాబు నాలుగో సారి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేస్తున్నా నేటి వరకు కనీసం ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ఆస్పత్రిని ఏర్పాటు చేసింది లేదు. ఆనాడే ఆస్పత్రి నిర్మాణం.

**పరికరాల ఏర్పాటు:**

వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో కోవిడ్ అయిపోయిన వెంటనే పిడుగురాళ్లలో జాతీయ రహదారి పక్కన 50 ఎకరాల్లో మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. భవనాలు నిర్మాణం పూర్తి చేయడంతో పాటు, ఆస్పత్రికి కావాల్సిన అత్యాధునిక పరికరాలు ఏర్పాటు చేయడం జరిగింది. మెడికల్ కాలేజీ మాత్రమే కాకుండా నర్సింగ్ కాలేజీ ఏర్పాటుకు కూడా కేంద్రం నుంచి అనుమతి లభించింది. వాటి భవన నిర్మాణ పనులు కూడా పూర్తి చేయడం జరిగింది. 2024 జూన్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యే నాటికి గురజాల మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం రూ. 217 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చాక పిడుగురాళ్ల మెడికల్ కాలేజీని రెండేళ్లుగా పక్కన పెట్టేయడంతో కూటమి ప్రభుత్వం, పల్నాడు ఎమ్మెల్యేలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే డిపాజిట్లు కూడా దక్కే పరిస్థితి ఉండదని గ్రహించి గతి లేని పరిస్థితుల్లో, ఈ కాలేజీ ప్రారంభించడానికి ప్రభుత్వం ముందుకొచ్చిందని కాసు మహేష్‌రెడ్డి వివరించారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

# కన్నుల పండువగా సుందర సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణం

- గిరిజన సాంప్రదాయ నృత్యాలు, కోలాటం, మంగళవాయిద్యాలతో స్వామివారి ఊరేగింపు
- వేలాది మంది భక్తుల హర్షధ్వానాల మధ్య స్వామివారి కల్యాణం
- భక్తులతో పోటెత్తిన శ్రీరామగిరి గ్రామం
- తొక్కిసలాట జరుగకుండా పోలీసుల బందోబస్తు
- మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు

ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం

రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన, శబరీ గోదావరి జీవనదుల సంగమ తీరంలో శ్రీరామగిరి గ్రామం వద్ద గల కొండపైన వెలిసి యున్న, శ్రీ సుందర సీతారామ చంద్ర స్వామి వారి తిరుకల్యాణంను మండల స్థాయి అధికారులు, దేవాదాయ శాఖ, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో శుక్రవారం అభిజిత్ లగ్నమందు అంగ రంగ వైభవంగా భక్తుల అర్షధ్వానాల మధ్య ఘనంగా జరిగింది. సీతారాముల కళ్యాణ మహోత్సవం పురస్కరించుకుని భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి ఆలయంలోని కోదండ రాముని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పట్టు వస్త్రాలు తలంబ్రాలు కొండపై నుంచి మేళతాళాలతో వేద పండితుల మంత్రోచరణలతో, కోలాటాలతో, గిరిజన సంప్రదాయ నృత్యాలతో కళ్యాణ మండపం వరకు పల్లకిలో ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. గ్రామంలోని కళ్యాణ మండపం వద్ద సీతారాముల కళ్యాణం నీ భక్తుల రామనామ స్మరణలతో మంగళ వాయిద్యాలతో వేద పండితుల మంత్రోచ్ఛరణలతో స్వామివారి కళ్యాణానికి కన్నుల పండుగ నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా కళ్యాణ మండపం వద్ద, గ్రామంలో, ఆలయ ప్రాంగణం చుట్టూ చలువ పందిళ్లను నిర్మించారు. శ్రీరామనవమి పర్వదినమును పురస్కరించుకొని పక్క మండలాలైన వేలేరు పాడు, కూనవరం, చింతూరు తదితర దూర ప్రాంతాల నుంచి కూడా వేలాదిమంది భక్తులు రాములవారిని దర్శించుకుని కల్యాణాన్ని కన్నులారా తిలకించి పునీతులయ్యారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణార్థమై చైత్రశుద్ధ నవమి



నాడు ఐదు గ్రహాలు ఉచ్ఛస్థితిలో ఉన్న కాలమందు పునర్వసు నక్షత్రంతో కూడిన కర్కాటక లగ్నంలో పగటి సమయాన సాక్షాత్తు ఆ శ్రీహరియే కౌసల్యాపుత్రుడై ఈ భూమిపైన జన్మించిన పర్వదినాన్ని మనం 'శ్రీరామనవమి'గా విశేషంగా జరుపుకోవటం అనాదిగా వస్తున్న ఆచారం. కోదండ రాముని కళ్యాణం పురస్కరించుకొని ఐటీడీఏ పీవో స్మారన్ రాజు, ఆలయ చైర్మెన్ పెందుర్తి సుదర్శనరావు, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు వి గాంధీబాబు, మాజీ మండల టీడీపీ మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాసరావు తదితరులు పట్టు వస్త్రాలను తీసుకొని వచ్చి స్వామివారికి సమర్పించారు. శ్రీ కృష్ణ చైతన్య సంఘం వారు, కోరుకొండ కల్యాణ అప్పారావు బృందం స్వామివారికి పంపించిన, గోటి తలంబ్రాలను స్వామి వారి కల్యాణంలో ఉప యోగించారు. భక్తులకు ఎటువంటి ఆసకర్యం కలుగ కుండా ఎస్ఐ సంతోష్ కుమార్ తమ పోలీసు సిబ్బందితో తొక్కిస లాటలు జరగకుండా పహారా నిర్వహించారు. అలాగే భద్రాచలం కూరగాయల మార్కెట్ వారు ప్రతి ఏటా శ్రీరామనవమికి వచ్చే భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు, అదేవిధంగా ఈ ఏడాది కూడా దాదాపు ఆరు వేల మందికి వారు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి హేమంత్, ఎటపాక సిఐ కన్నప్ప రాజు, సీఐ దుర్గా ప్రసాద్, కూనవరం ఎస్ఐ రామకృష్ణ, మొతుగూడెం ఎస్ ఐ హుసేన్, డొంకరాయ్ ఎస్ ఐ, ఎటపాక ఎస్ఐ అప్పల రాజు,ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం, స్థానిక పోలీసు సిబ్బంది, స్థానిక తహశీల్దార్ సరస్వతి, ఎంపీడీవో ఇమ్మానియేల్, కూటమి నాయకులు, జడ్పీటీసీ వాళ్ల రంగా రెడ్డి, సి పి ఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, తదితర మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చింతూరులో ఇంటిగ్రేటెడ్ వెహికల్ చెకింగ్



ప్రజాభూమి ప్రతినిధి – చింతూరు

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పోలీసు శాఖ, రవాణా శాఖ, అగ్నిమాపక శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ వెహికల్ చెకింగ్ నిర్వహించారు.. పోలీస్ ఉన్నతాధికారులైన డిజిపి హరీష్ గుప్తా,పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఎ ఎస్పి బొడ్డు హేమంత్ సిఐ గోపాల కృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై రమేష్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెల్లారావు ఆధ్వర్యంలో ప్రైవేటు బస్సులను తనిఖీ నిర్వహించారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా ప్రైవేటు బస్సుల్లో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతో అగ్ని ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. ఈ అగ్ని ప్రమాదంలో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు.ఈ నేపథ్యంలో చింతూరు ఎస్సై రమేష్ శుక్రవారం చింతూరు మీదుగా వచ్చే,వెళ్లే ప్రైవేట్ లగ్జరీ బస్సులను తనిఖీలు నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు బస్సుల్లో నివారణ కోసం వాడే పరికరాలను పరిశీలించారు. అలాగే బస్సులో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కేసులు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తో పాటు పోలీసు సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి

ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు – కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

రావులపాలెంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే ముఖ్యోద్దేశంగా శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు డి.ఎస్.పి సుంకర మురళీమోహన్, హైవే పిడి బి కృష్ణమూర్తి, ఆర్ అండ్ బి డి ఈ రాజేంద్రప్రసాద్, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఎమ్మార్వో ముక్తేశ్వరరావు, రావులపాలెం పంచాయతీ సెక్రటరీ దుర్గాప్రసాద్ తదితర అధికార బృందంతో రావులపాలెం ఎంపీడీఓ కార్యాలయం వద్ద సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలన్నారు. రహదారి ఆక్రమణలను తొలగించాలన్నారు. సర్వీస్ రోడ్లను వెడల్పు చేసి, డ్రెయిన్లు నిర్మించి సౌకర్యవంతంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ను కూడా తరలించాల్సి ఉందన్నారు. ప్రమాదాల నివారణకు తగిన విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం రహదారి ఆక్రమణలను అధికారులతో కల్సి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, జక్కంపూడి బాలాజీ, కొప్పిశెట్టి ప్రసాద్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేళ సాయిబాబా ఆలయంలో వైభవంగా చందనోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని సింగన్న గూడెం బస్ స్టాప్ సమీపంలోని శ్రీ సర్వ కార్యసిద్ధి షిరిడి సాయిబాబా ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం సాయంత్రం చందనోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా సాయిబాబా వారికి హారతి నిర్వహించి, అనంతరం డప్పు వాయిద్యాల నడుమ పల్లకి సేవను ఘనంగా చేపట్టారు. తదుపరి చందనోత్సవాన్ని భక్తులకు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయ ప్రధాన సేవకులు దేవులపల్లి నరసింహమూర్తి సమర్థవంతంగా నిర్వహించగా, ఆలయ కమిటీ సభ్యులు కంభంపాటి శ్రీనివాసరావు–సునీత దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కానుళ్ల కోటేశ్వరరావు, పోతుకూరి కోటేశ్వరరావు, చిమట రాజేష్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించారు.

## సీతారాముల వారి కళ్యాణంలో పాల్గొన్న చిర్ల జగ్గిరెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సీతారాముల వారి దివ్య కళ్యాణ మహోత్సవంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి గోపాలపురం, రావులపాలెం ఊబలంక గ్రామాలలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. శ్రీరామనవమి పర్వదినం మనకు ధర్మం, నిజాయితీ, న్యాయం అనే విలువలను గుర్తుచేస్తుందని తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని సీతారాముల వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రావులపాలెంలో వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం

ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

రావులపాలెం ముసలి రామాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో శుక్రవారం శ్రీరామ నవమి పర్వదిన సందర్భంగా స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తుల నడుమ బ్రహ్మశ్రీ పెద్దింటి కార్తీక్ బ్రహ్మత్వంలో పడాల భాస్కరరెడ్డి, సుశ్మిత దంపతుల చేతుల మీదుగా వైఖానస ఆగమ శాస్త్ర విధానంలో శాస్త్రోక్తంగా కళ్యాణ వేడుకను నిర్వహించారు. పడాల కొండారెడ్డి, లీలావతి దంపతులు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కళ్యాణం అనంతరం స్వామి వారి రథోత్సవం పురవీధుల్లో కన్నుల పండువగా జరిగింది. భజన, నృత్య, గాన, కోలాట నృత్యాలు, బాణసంచా కాల్పులతో రథోత్సవం సాగింది. సాయంత్రం ఆలయ అర్చకులు పాణింగపల్లి జనార్దన కేశవమూర్తి, పాలపర్తి శ్రీనివాసాచార్యులు, రెడ్డి శ్రీ వేంకటేశ్వర మాణిక్యాలరావు బ్రహ్మత్వంలో సీతాదేవి అమ్మ వారికి ప్రత్యేక కుంకుమార్చన, హోమం, బలిహరణ తదితర పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది. భక్తులకు విసన కర్రలు, వాటర్ బాటిళ్ళు, కూల్‌డ్రింక్స్, మజ్జిగ పేకెట్లు అందజేశారు. జ్వాలా సుబ్రహ్మణ్య శర్మ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ ఛైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి, సభ్యులు చిన్న కేవి, మల్లిడి కోటేశ్వరరెడ్డి, కర్రి రెడ్డియ్య పర్యవేక్షించారు.

## సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### చోడవరంలో ఉచిత చలివేంద్రాన్ని ప్రారంభించిన సత్యం

ప్రజాభూమిప్రతినిధి – రామచంద్రపురం

సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. రామచంద్రపురం రూరల్ చోడవరం గ్రామంలో వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన ఉచిత చలివేంద్రాన్ని ఆయన నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మజ్జిగ, తాగునీటిని ప్రజలకు, ప్రయాణికులకు పంపిణీ చేశారు. ముఖ్యంగా వేడి తీవ్రంగా పెరుగుతున్న ఈ




కాలంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజల కు ఎంతో ఉపశమనం కలిగిస్తాయని పేర్కొ న్నారు. సమాజం పట్ల బాధ్యతతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆదర్శప్రా యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కె ఆశా కుమార్, బ్రదర్ కె సంతోష్ కిరణ్, కె జ్యోతి బాబు, ఎం రాజారావు, కె స్వరూప, కే ప్రదీప పలువురు నాయకులు, స్థానికులు, యువత పాల్గొన్నారు. ప్రతి ఒక్క రూ తమ వంతుగా సమాజానికి సేవ చేయా లని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సహకారం, మానవతా విలువలను పెంపొం దిస్తాయని ఆయన అన్నారు.

## భక్తులకు పలు సౌకర్యాలు కల్పించిన పలువురు దాతలు




ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్,పురం.

రెండోవ భద్రాద్రిగా పేరుగాంచిన ఏజెన్సీ ప్రజల ఆరాధ్యదైవం, శబరి గోదావరి సంగమ తీరంలో శ్రీరామగిరి గ్రామంలో వెలసియున్న ఆలయం వద్ద జారుతున్న శ్రీరామ నవమి ఉత్సవాలకు, పలువురు భక్తులకు పలు సౌకర్యాలను శుక్రవారం కల్పించారు. సీతారాముల కళ్యాణాన్ని పురస్కరించుకొని, వేలాది మంది భక్తులు శ్రీరామగిరి పుణ్యక్షేత్రానికి వచ్చి స్వామివారిని దర్శించుకుని, సీతారాముల కళ్యాణం నీ తిలకించి పునీతులయ్యారు. భక్తులతో పోటెత్తిన శ్రీరామగిరి గ్రామం వద్ద జీడిగుప్ప పి హెచ్ సీ మెడికల్ ఆఫీసర్ నిరంజన్ ఆధ్వర్యంలో సిబ్బంది రెండు చోట్ల ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. కల్యాణ మండపం వద్ద, గోదావరి రేవుకు వెళ్ళే దారివద్ద మరోచోట వైద్య శిబిరాలను నిర్వహించారు. అదేవిధంగా ఓంకార్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ, దద్దోజనం, పానకంను భక్తులకు అందించారు. మండుతున్న ఎండలకు భక్తుల దాహార్తిని గుర్తించిన, భద్రాద్రి పాపి కొండలు బోట్ యూనియన్ వారు ( కూలింగ్) చల్లటి త్రాగునీటి బాటిళ్లను సరఫరా చేశారు. అలాగే భద్రాచలం కూరగాయల మార్కెట్ వారు శ్రీరామగిరి పుణ్యక్షేత్రానికి స్వామివారి కల్యాణాన్ని తిలకించడానికి వచ్చే భక్తుల ఆకలిని ప్రతి ఏటా తిరుస్తుంటారు, ప్రతిఏటాలాగానే ఈ ఏడాది కూడా దాదాపు ఐదు వేల మందికి అన్నదానం చేసి, ఆశ్రీరామ చంద్రుని కృపకు పాత్రులు అయ్యారు.

## మాజీ రిజిస్ట్రార్, చిత్తూరుసబ్ రిజిస్ట్రార్‌ని బ్లాక్ మెయిల్ చేసిన కేసులో నకిలీ విలేకరి, మాజీ రిజిస్ట్రార్ అరెస్ట్

ప్రజా భూమి ప్రతినిధి–అన్నమయ్య జిల్లా

మదనపల్లె సబ్ రిజిస్ట్రార్ గురుస్వామి నాయుడును బ్లాక్ మెయిల్ చేసిన కేసులో నకిలీ విలేకరి, మాజీ రిజిస్ట్రార్ లను శుక్రవారం మదనపల్లె ఒకటో పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ మేరకు స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో నిందితులను అరెస్ట్ చూపుతూ వివరాలను సీఐ రాజారెడ్డి, ఎస్ఐ రహీముల్లాలు మీడియాకు వెల్లడించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మదనపల్లె సబ్ రిజిస్ట్రార్ గా పనిచేస్తున్న గురుస్వామి నాయుడును చిత్తూరు జిల్లా,గంగాధర నెల్లూరుకు చెందిన నకిలీ విలేకరి దొరస్వామి, మదనపల్లె సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో గతంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన కోదండరామయ్యలు ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడ్డారన్నారు.చాలా అవకతవకలకు పాల్పడి, ఆస్తులు సంపాదించావని,నీ గుట్టు మాకు తెలుసని,మాకు రూ.50 లక్షలు నగదు కానీ లేదా అంత విలువైన స్థలం కానీ ఇవ్వాలని లేదంటే నిన్ను బజారు కీడుస్తామంటూ తరచూ ఫోన్లు,చేయడం,వాట్సాప్ సందేశాల ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారన్నారు.దీంతో సబ్ రిజిస్ట్రార్ గురుస్వామి నాయుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నారన్నారు.దీంతో నిందితులిద్దరిని అరెస్టు చేసి రిమాండుకు తరలించామన్నారు. లక్ష్యాలను అధిగమిస్తున్న సబ్ రిజిస్ట్రార్ గురుస్వామి నాయుడు .

సబ్ రిజిస్టర్ శాఖలో గత 27 ఏళ్లుగా పనిచేస్తున్న గురుస్వామి నాయుడు ఏడుమార్లు ఉన్నత ఉద్యోగిగా ప్రభుత్వం నుంచి అవార్డులు అందుకున్నాడు.రాయచోటిలో పనిచేసిన సమయంలో కలెక్టరేట్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడిన రికార్డు ఉంది.తప్పుడు రిజిస్ట్రేషను కు వచ్చిన వారిని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసి ప్రభుత్వ భూములు కాపాడిన దాఖలాలు ఉన్నాయి.ఇలా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉన్నత లక్ష్యంతో పనిచేస్తున్న గురుస్వామి నాయుడుని అభాసపాలు చేసి,మదనపల్లి నుంచి బదిలీ చేయించాలనే దురుద్దేశం,కుట్రతోనే అతనిపై తప్పుడు ఆరోపణలు చేసి బ్లాక్ మెయిలింగ్ దిగినట్లు తెలిసింది. నకిలి విలేకరిపై గతంలో రెండు కేసులు నమోదు.చిత్తూరు జిల్లా,గంగాధర నెల్లూరుకు చెందిన దొరస్వామి కొన్ని పత్రికల్లో పనిచేస్తూ బ్లాక్ మెయిలింగ్ పాల్పడడంతో అతనిపై చిత్తూరు వన్ టౌన్ లోను,కృష్ణాజిల్లా



కూచిపూడిలోను బ్లాక్ మెయిలింగ్ కేసులు నమోదయ్యాయి.దీంతో అతన్ని తొలగించడంతో సోషల్ మీడియా ద్వారా నకలి విలేకరి అవతారం ఎత్తి తాజాగా మదనపల్లె సబ్ రిజిస్ట్రారును బ్లాక్ మెయిల్ చేయడంతో కటకటాలపాలయ్యాడు. రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ కోదండరామయ్య ఆదినుంచి వివాదాస్పుడే.మదనపల్లెలో సీనియర్ అసిస్టెంటుగా పనిచేస్తూ రిటైర్డ్ అయిన కోదండరామయ్య ఆయన పనిచేసిన సమయంలో స్థానికంగా ఉంటున్న మార్పురి వెంకటేష్ కు సంబంధించిన ఆస్తులను మరొకరికి అంటగట్టడంలో కీలకంగా వ్యవహరించాడు.అంతేకాకుండా పాకాలలో సబ్ రిజిస్ట్రార్ సస్పెండ్ కావడానికి పరోక్షంగా కారణమయ్యాడు.ఇతను ముందు నుంచి వివాదాస్పుడిగానే ఉంటూ బ్లాక్ మెయిలింగ్ పాల్పడుతుండడంతో కటకటాల పాలయ్యాడు.పోలీసులు వీరి పాత కేసులను పరిశీలించి అరెస్ట్ చేసి రిమాండ్ పంపించారు.

# క్రైస్తవ మతంపై సుప్రీంకోర్టు తీర్పుతో పత్రికల్లో కథనాలు నిజం కాదు

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

దళితులు క్రైస్తవ మతంలోకి మారితే వారికున్న ప్రత్యేక సదుపాయాలను కోల్పోవలసి వస్తుందని ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుతో వివిధ మీడియా ఛానల్లు ప్రసారాలను చూసి దళితులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ గెడ్డం సంపత్ రావు అన్నారు. శుక్రవారం అమలాపురంలో త్రిరత్న బుద్ధ విహార్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా అధ్యక్షులు భూషి జాన్ మోషే అధ్యక్షతన ఇటీవల సుప్రీం కోర్టు వెలవరించిన అట్రాసిటీ కేసు తీర్పుపై స్పందిస్తూ మీడియా సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కోఆర్డినేటర్ గెడ్డం సంపత్ రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అనుసరించి సుప్రీంకోర్టు తీర్పులు వెలువరిస్తాయని 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ పేరా మూడు అనుసరించి ఇచ్చిన తీర్పు మొదటిది కాదు చివరిది కాదని దీనిపట్ల మీడియా అత్యుత్సాహం నిమ్న వర్గాల హక్కులు కోల్పోతే ఆనంద పడడానికి నిదర్శనంగా కనిపిస్తుందని ఆయన అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ దేశ పౌరులందరికీ సమానత్వాన్ని సౌభ్రాతృత్వాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని,దళిత క్రైస్తవులు ను ఎస్సి లుగా గుర్తించాలని మతం మారినంత మాత్రాన కులవివక్ష తొలగిపోదని అన్నారు.దళిత ఓట్లతో గెలిచిన అధికార పక్షం ప్రతిపక్షం దళిత హక్కులకు విగాతం కలిగిస్తున్న ప్రెసిడెన్షియల్ ఆర్డర్కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ వెయ్యాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.



ఇప్పటికైనా బహుజన వర్గాలు అంతా తమ హక్కులు రక్షించు కోవడానికి అధికారం వైపు అడుగులు వేయాలని అందరికీ సమానత్వం కల్పించే బహుజన సమాజ్ పార్టీ వైపు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి కుసుమ వెంకటేశ్వరకరావు ఉపాధ్యక్షులు జుత్తిక సత్యనారాయణ ట్రెజరర్ కాంద్రేగుల గంగరాజు కొత్తపేట నియోజకవర్గ అధ్యక్షులు గుబ్బపు కొత్తియ్య అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరి మోహన్ బాబు వాకపల్లి హరీష్ రాజోలు ఇంచార్జ్ ఆకుమర్తి భూషణం గంటా బాలాజీ మోకా శ్రీనుబాబు జనిపల్లి సత్యానందం దాకే సాగర్ కూరటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి శోభా యాత్ర



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరంగ్రామ శివారు లింగంపర్తి రోడ్ లో సత్తమ్మతల్లి గుడి వద్ద నుండి డొక్కా సీతమ్మ సేవాసమితి సభ్యులు మెల్లిపాక నాగేంద్ర ఆధ్వర్యంలో శ్రీరామ నవమి శోభ యాత్ర శుక్రవారం ప్రారంభమైంది. ఈ యాత్ర యాత్రలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు,వాసవి క్లబ్ సభ్యులు, ఆర్ఎస్ఎస్ సభ్యులు,దయానంద సేవ ఆశ్రమ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా శ్రీరామనవమి రోజు బైకులతో ర్యాలీగా నవమి శోభ యాత్ర చేయడం జరుగు తుందని,సత్తమ్మ తల్లి గుడి వద్ద నుండి లింగంపర్తి, ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్, పురవీధుల గుండా ఈ యాత్ర కొనసాగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో గోవిందు,గట్టెం వెంకట రమణ,సిరి ఫుడ్ కృష్ణ,పిరాట్ల రవి,పాబోలు దేవి,పాదుర్తి సురేష్, ప్రగళ్లపాటి కామేష్,కటకం కిరీటి తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు సాయం చేయడంలోనే సంతృప్తి

- మంత్రి రామానాయుడు.
- 9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు 214 ఉచిత సైకిళ్లు అందజేత.



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ఆపదలో, కష్టాల్లో, ఇబ్బందుల్లో, సమస్యల్లో ఉన్న ప్రజలకు మేలు జరిగేలా సాయం అందించడంలోనే నిజమైన సంతృప్తి కలుగుతుంది. ధర్మారావు ఫౌండేషన్ తో పాటు మంత్రిగా నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు మేలు జరిగే పనులకే అధిక ప్రాధాన్యతనిస్తూ పని చేస్తున్నానని, నా వ్యక్తిగత లబ్ధి కోసం ఏనాడు పనిచేయలేదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రాంగణంలో శుక్రవారం మంత్రి నిమ్మల ఆధ్వర్యంలో మండవ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ నిధులతో లంకలకోడేరు, శివదేవుని చిక్కాల జడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన 214 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఆయన ఉచితంగా సైకిళ్లను అందజేశారు. విద్యార్థిని విద్యార్థులతో మంత్రి మమేకమై సరదాగా కొద్దిసేపు గడిపారు. పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించడంతోపాటు మంత్రిగా అవకాశం కల్పించిన నియోజకవర్గ ప్రజల తీర్చుకునేలా రోజుకు 18 గంటల పాటు శ్రమిస్తున్నానని, అందులో భాగంగానే నియోజకవర్గ అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలు నిధులు తీసుకువస్తున్నానని చెప్పారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి అప్పుల పాలు చేసాడన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గంలో ముఖ్యమైన పనులతో పాటు ప్రజలకు మేలు జరిగే కార్యక్రమాలకు వివిధ కంపెనీలు, ఏజెన్సీలు ద్వారా సి ఎస్ ఆర్ నిధులను తీసుకువచ్చేలా కృషి చేస్తున్నానని, అందులో భాగంగానే మండవ ఫౌండేషన్ ద్వారా సైకిళ్లకు సిఎస్ఆర్ నిధులను ఇచ్చింది అన్నారు. నియోజకవర్గంలో 9వ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు దశలవారీగా సైకిల్లు అందజేయడం జరుగుతుందన్నారు. పరిపాలన దక్షత గల చంద్రబాబు, ఆయనకు తోడు పవన్ కళ్యాణ్, వీరికి అండగా మోడీల కలయికతో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలన రాక్షసతత్వంగా, వేధింపులు కక్షలు, అత్యాచారాలు హత్యలతో సాగిందని, అటువంటి పరిస్థితి భవిష్యత్తులో మన పిల్లలకు ఎదురు కాకూడదంటే మంచి కూటమి ప్రభుత్వం ను మరో పదిహేనేళ్లు కొనసాగేలా ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధియే కాకుండా ఎన్నో ఏళ్లుగా ధర్మారావు ఫౌండేషన్ ద్వారా వేసవి లో చలివేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉచిత భోజనాలు, 110 వరకు రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, కైలాస రథం, పేజర్ బాక్సులు, అగ్నిప్రమాదం, వరదలో వంటి ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో సాయం, టిడ్కో కాలనీ వాసులకు ఉచిత వాహనం, పలు శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా వంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నామని మంత్రి రామానాయుడు చెప్పుకొచ్చారు. మండవ ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడుతూ ఫౌండేషన్ సభ్యులైన బి సుబ్బారావు, .మూర్తి లను మంత్రి సన్మానించారు. ముందుగా మంత్రి రామానాయుడుకు పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, సర్పంచ్ చొప్పల రజని, ఎంపీటీసీ ఆకుల ధనలక్ష్మి, ఎంపీటీసీ సాగ సత్యనారాయణ, నాయకులు పాముల రజని కుమార్, పెచెట్టి బాబు, పెచెట్టి బాబు , మామిడి శెట్టి పెద్ది రాజు,,గొట్టు ముక్కల సూర్య నారాయణరాజు, బొప్పన హరి కిషోర్,ఎంఈఓ వీరాస్వామి, కర్నేన రోజారమణి, నెక్కంటి అది నారాయణ, పెనుమత్స సత్యానా రాయణరాజు, సర్పంచ్ చొప్పల రజని,మామిడిశెట్టి పెద్దిరాజు, పెనుమత్స శ్రీనివాసరాజు, కలిదిండి రామచంద్ర రాజు, పెండ్యాల భవాని, కడలి గోపాలరావు, ఇంటి శ్రీరాముడు, పెనుమత్స రాంబద్ర రాజు, తదితరు నాయకులు పాల్గొన్నారు

# ధనకొండని బాంబులతో పేల్చి చేస్తున్నారు

- బాబోయ్ కాపాడండి... అధికారులారా...
- కాకినాడ జిల్లా లో కలెక్టర్, మండల తహసీల్దార్‌లు ఉన్నారా...



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఎర్రవరం రెవిన్యూ పరిధి లోకి వచ్చే సీ.పీ.ఎఫ్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్నా ప్రభుత్వ అధీనం లో ఉన్నా ధనకొండను (సర్వే నెంబర్ 366 లో 42.65 సెంట్లు) భూమిని బాంబు బ్లాస్టింగ్ తో పేల్చి ఆక్రమించు కుంటున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త బిక్కవోలు గ్రామానికి చెందిన పల్ల వెంకటరెడ్డి పై తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎం ఎల్ వినోద్ మిశ్రా పార్టీ గిరిజన సంఘం ఆందోళన వ్యక్తం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించింది. ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామ రెవిన్యూ పరిధిలో 16 వ జాతీయ రహదారీ కి చేరి ఉన్న పూర్వం ఒకప్పుడు ఘన చరిత్ర కలిగిన ప్రభుత్వ ధనకొండను బాంబులు తో పెట్టి బ్లాస్టింగ్ చేస్తున్నా పల్ల వెంకటరెడ్డి వ్యక్తి పైచర్య తీసుకోవాలని ఏలేశ్వరం మండల తాసిల్దార్ కి కాకినాడ జిల్లా కలెక్టర్ కి జిల్లా మైనింగ్ అధికారులకు ఎర్రవరం పంచాయతీ సెక్రెటరీ కి పిర్యాదు చేసినా ఏ చర్య తీసుకోవటం లేదని సి పి ఐ ఎం ఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆరోపించారు . ఈ విషయం ఏలేశ్వరం మండల తాసిల్దారు కి జిల్లా కలెక్టర్ కి పిర్యాదు జేసినప్పటికీ నేటికీ కూడా పట్టించుకోలేదని వారు ఆరోపించారు. యధావిధిగా ప్రముఖ పారిశ్రామికవేత్త బిక్కవోలు గ్రామానికి చెందిన పల్లా వెంకటరెడ్డి ధనకొండ పక్కన సర్వే నెంబర్. 392.లో10. ఎకరాల 70 సెంట్లు భూమిని కొనుగోలు చేసి ప్రక్కన ఉన్న ధనకొండ ను బాంబు బ్లాస్టింగ్ పెట్టి పేల్చివేసి రాత్రి సమయంలో ఎకరం సుమారుగా ఆక్రమించి తన సొంత భూమిలో కలుపుకొని ప్లాట్ చేసుకొంటూన్నాడు. ఈ విషయం తవ్వుతున్న ప్రొక్లైన్ మిషన్లు తో సహా ఫోటోలు తీసి ఏలేశ్వరం మండల తాసిల్దార్ కి పెట్టినప్పటికీ కనీసం బాంబు బ్లాస్టింగ్ని నిలుపుదల చేయించలేక పోయారు. రాత్రి సమయంలో పళ్ళ వెంకటరెడ్డి బాంబు బ్లాస్టింగ్ పెట్టి ప్రభుత్వ కొండను తవ్వుతూ ఉంటే ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు. తక్షణం బాంబు బ్లాస్టింగ్ నిలుపుదల చేసి జిల్లా స్పెషల్ సర్వే జరిపించి కొండ చుట్టూ ఫినిషింగ్ వేయించి ఆక్రమించిన భూమిని స్వాధీనం చేసుకునే వరకు అచ్చట ఏటువంటి పనులు చేయకుండా తగిన చర్యలు తీసుకుని ఘన చరిత్ర కలిగిన పూర్వ ప్రభుత్వ ధనకొండను రక్షించాలని సిపిఐ ఎంఎల్ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు విజ్ఞప్తి చేసారు . ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి గండేటి పెదనాగమని గిరిజన సంఘం నాయకులు సోమల కుశల మాడెం బాబురావు వల్లి కొండలరావు కందుల క్రాంతి కుమార్ కందుల కృపా ప్రసాద్ పడాల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మను దర్శించుకున్న తాప్సీ ఉపాధ్యాయ
## "ఒబెసిటీ ముక్త్ భారత్ - మిషన్ హెల్దీ భారత్" లక్ష్యంతో దేశవ్యాప్త యాత్ర



ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన కోసం "ఒబెసిటీ ముక్త్ భారత్ – మిషన్ హెల్దీ భారత్" నినాదంతో రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్‌పై భారత్ యాత్ర చేస్తున్న యువ బైకర్ తాప్సీ ఉపాధ్యాయ ఈరోజు సాయంత్రం విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు.? దేశంలో ఊబకాయం పట్ల అవగాహన కల్పించడం మరియు ఆరోగ్యకరమైన భారతదేశాన్ని నిర్మించాలనే ఆశయంతో ఆమె ఈ సుదీర్ఘ బైక్ యాత్రను చేపట్టారు. అమ్మవారిని దర్శించుకున్న తాప్సీ ఉపాధ్యాయకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయ ఈవో శీనా నాయక్ ఆమెను అమ్మవారి శాలువాతో గౌరవపూర్వకంగా సత్కరించి, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు.?తన యాత్రలో భాగంగా దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శిస్తూ, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక స్పృహను పెంపొందించడం తన లక్ష్యమని తాప్సీ తెలిపారు.?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇంద్రకీలాద్రిపై అమ్మవారిని దర్శించుకోవడం తనకు ఎంతో మానసిక ప్రశాంతతను మరియు శక్తిని ఇచ్చిందని పేర్కొన్నారు. అతి చిన్న వయసులో సామాజిక బాధ్యతతో ఆమె చేస్తున్న ఈ సాహసోపేత యాత్రను ఆలయ అధికారులు, భక్తులు మనస్ఫూర్తిగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 30న నిడదవోలు, కొవ్వూరు వాహనాల బహిరంగ వేలం

-జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్. సురేష్

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

నిడదవోలు కొవ్వూరు ప్రాంతాలలో నిర్బంధిత వాహనములకు సంబంధించి బహిరంగ వేలం నిర్వహించ నున్నట్లు జిల్లా రవాణాశాఖాధికారి ఆర్. సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి 30 వ తేది మధ్యాహ్నం 2 గంటలకు ఏ పి ఎస్ ఆర్ టీ సి డిపోలో నిడదవోలు టాక్స్ బకాయిలు, ఫిట్నెస్, పర్మిట్లు లేకపోవడం వంటి కారణాలతో పలు వాహనములు నిర్బంధించబడినవి.వాహనాలు తేలిక వాహనాలు, ఆటోలు, మోటార్ సైకిళ్లువేలానికి ముందు వాహనాల పరిశీలనకు అవకాశంధరావత్తు రూ. 2,200 రూపాయలు చెల్లించాలి.అదే రోజున పూర్తి చెల్లింపు చేయాలి. జి.ఎస్.టి. తప్పనిసరి రోడ్డు యోగ్యమైన వాహనాలకు మాత్రమే రికార్డులు జారీ చేయబడును, రద్దు (స్క్రాప్) వాహనాలకు ఎటువంటి రికార్డులు ఇవ్వబడవు.నిర్బంధిత వాహనాలు ప్రస్తుతం రాజమహేంద్రవరం సీజర్ యార్డ్‌లో బస్సులు, క్యాబ్స్, మోటార్ కార్లు నిల్వ చేయబడగా, తేలిక వాహనాలు, ఆటోరిక్షాలు మరియు మోటార్ సైకిళ్లు రాజమహేంద్రవరం, గోకవరం, నిడదవోలు, కొవ్వూరు ప్రాంతాలలోని ఏ పి ఎస్ ఆర్ టీ సి డిపోలలో నిల్వ ఉంచబడినట్లు అధికారులు తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు ఆయా ప్రదేశాలలో ముందస్తుగా వాహనాలను పరిశీలించవచ్చని సూచించారు.

## మచిలీపట్నం - తిరుపతి రైలును వెంటనే పునరుద్ధరించాలి

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన ఎంపీ వల్లభనేని బాలశౌరి

కోవిడ్ కాలం నుంచి నిలిచిపోయిన సర్వీసులపై ఎంపీ ఆవేదన

చిలకలపూడి, రామవరప్పాడు వంటి స్టేషన్లలో హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి

నియోజకవర్గంలో 10 రైల్వే ఓవర్ బ్రిడ్జిల మంజూరుపై మంత్రికి కృతజ్ఞతలు

ప్రజాభూమి ప్రతినిధి-మచిలీపట్నం

మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలోని పలు కీలక రైల్వే సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి, వినతి పత్రం సమర్పించారు.

**తిరుపతి భక్తుల ఇబ్బందులను తీర్చండి**

కోవిడ్-19 సమయంలో నిలిపివేయబడిన మచిలీపట్నం - తిరుపతి రైలు సేవలను ఇప్పటికీ పునరుద్ధరించకపోవడం వల్ల భక్తులు పడుతున్న ఇబ్బందులను ఎంపీ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.డైరెక్ట్ రైలు లేకపోవడం వల్ల ప్రయాణికులు గుడివాడలో ప్లాట్‌ఫారమ్స్ మారాల్సి వస్తోందని, దీనివల్ల వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలు నానా అవస్థలు పడుతున్నారని వివరించారు.ఈ రైలును తక్షణమే పునరుద్ధరించి భక్తుల కష్టాలను తీర్చాలని కోరారు.

**కీలక స్టేషన్లలో రైళ్ల నిలుపుదల**

కృష్ణా జిల్లా పరిధిలోని చిలకలపూడి, రామవరప్పాడు, వెంట్రప్రగడ మరియు మోటూరు రైల్వే స్టేషన్లలో కొన్ని ముఖ్యమైన రైళ్లకు నిలుపుదల కల్పించాలని ఎంపీ కోరారు. దీనివల్ల స్థానిక ప్రయాణికులకు రవాణా సౌకర్యం పెరగడమే కాకుండా, ప్రాంతీయంగా ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

**రైల్వే ఓవర్ బ్రిడ్జిల మంజూరుపై హర్షం**

మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గతంలో ప్రతిపాదించిన 10 రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసినందుకు ఎంపీ బాలశౌరి కేంద్ర మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గుడివాడ-కవుతరం, నిడమానూరు యార్డ్, నిడమానూరు-ఉప్పులూరు, ఉప్పులూరు యార్డ్, పెడన--మచిలీపట్నం, పొట్టిపాడు, వేలేరు, పురుషోత్తమపట్నం, పెద అవుటపల్లి, మరియు వీరవల్లి.సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఎంపీ బాలశౌరి వినతులపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. తిరుపతి రైలు పునరుద్ధరణ మరియు రైళ్ల నిలుపుదల అంశాలను పరిశీలిస్తామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా రైల్వే సేవలను విస్తరించేందుకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.

# ఇది నవ భారతం.. శత్రువుల గుండెల్లో నిదురపోయే ధురంధరుల గడ్డ

- కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ
- భీమవరంలో 'ధురంధర్ 2' చిత్రాన్ని కుటుంబ సభ్యులు, బిజెపి శ్రేణులతో వీక్షించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ
- డియేటర్లో మారుమోగిన 'భారత్ మాతా కీ జై' నినాదాలు



ప్రజాభూమి ప్రతినిధి-భీమవరం

ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం ఎంతటి శక్తివంతంగా ఉందో ధురంధర్ సినిమా ప్రతిబింబించిందని, యువతలో దేశభక్తిని పెంపొందించే సినిమా అని కేంద్ర ఉక్కు, భారీపరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. శుక్రవారం భీమవరం మల్టీప్లెక్స్‌లో 'ధురంధర్ 2' చిత్రాన్ని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ కుటుంబ సభ్యులు, భారీ సంఖ్యలో తరలివచ్చిన బిజెపి శ్రేణులతో కలిసి వీక్షించారు. సినిమా ప్రదర్శన సమయంలో దేశభక్తిని చాటిచెప్పే సన్నివేశాలు, భారత దేశం కోసం సాహసోపేతమైన పోరాట ఘట్టాలు వచ్చినప్పుడు హాల్ అంతా ఒక్కసారిగా ఉద్వేగంతో నిండిపోయింది. కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ స్వయంగా జాతీయ జెండాను పట్టుకుని 'భారత్ మాతా కీ జై' అని నినదించగా, అక్కడున్న వందలాది మంది బిజెపి కార్యకర్తలు, నాయకులు ఆయనతో కలిసి గొంతు కలపడంతో థియేటర్ ప్రాంగణం మారుమోగిపోయింది. ప్రతి ఒక్కరిలో జాతీయ భావం ఉప్పొంగింది. కేంద్రమంత్రి కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఒక సామాన్యుడిలా సినిమా వీక్షించడం అందరినీ ఆకట్టుకుంది. హాల్ అంతా బిజెపి నాయకులు, కార్యకర్తలతో థియేటర్ కిక్కిరిసిపోయి ఒక పండుగ వాతావరణం నెలకొంది.సినిమా అనంతరం మీడియాతో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి దేశ సరిహద్దులను, జాతీయ భద్రతను కాపాడే భారత వీర జవాన్ల సాహసాన్ని దర్శకుడు ఆదిత్య ధర్ ఈ సినిమాలో అత్యంత స్ఫూర్తిదాయకంగా ఆవిష్కరించారని, రణవీర్ సింగ్, సంజయ్ దత్, మాధవన్ లాంటి నటులు ప్రాణం పోసినట్లు పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం నేడు ఎంతటి శక్తివంతంగా ఉందో ఈ సినిమా ప్రతిబింబించింది అని ఇలాంటి చిత్రాలు యువతలో దేశభక్తిని పెంపొందిస్తాయి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, డిఎన్ఆర్ కాలేజీ అసోసియేషన్ అధ్యక్షులు గోకరాజు నరసింహరాజు, సీనియర్ నాయకులు నార్ని తాతాజీ, ఈతకోట తాతాజీ, కాయిత సురేంద్ర, వబిలిశెట్టి ప్రసాద్, అడబాల శివ, షేక్ మొహద్దిన్, జిల్లాకు చెందిన బీజేపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తితో కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ

మొక్కజొన్న రైతులకు భారీ ఊరట దిశగా కీలక ప్రయత్నం

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను గమనించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రైతుల అభ్యున్నతే లక్ష్యంగా వెంటనే చర్యలు చేపట్టారు. 2025-26 రబీ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4.83 లక్షల హెక్టార్లలో సాగు జరిగి 37 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి నమోదైనప్పటికీ, మార్కెట్ ధరలు కనీస మద్దతు ధర కంటే తక్కువగా ఉండటంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని మంత్రి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అత్యవసర అవసరాల నిమిత్తం రైతులు తక్కువ ధరలకు పంటను అమ్ముకోవాల్సి వస్తోందని వివరించిన మంత్రి, ఈ పరిస్థితుల్లో తక్షణమే కేంద్రం జోక్యం అవసరమని ముఖ్యమంత్రి కి స్పష్టం చేశారు. రైతులకు న్యాయమైన ధర కల్పించాలనే లక్ష్యంతో ధర లోపం చెల్లింపు (పిడీపీఎస్ స్కీం) ను మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (ఎమ్ ఐ ఎస్) ద్వారా అమలు చేయాలని, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌కు 100% నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భరించేలా చేయాలని, అలాగే ప్రస్తుత 25% పరిమితిని 100% ఉత్పత్తికి విస్తరించి, జూన్ 2026 వరకు పథకాన్ని కొనసాగించాలని మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి, కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి లేఖ రాసి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## దేశ వ్యాప్తంగా నర్సింగ్ విద్య బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు

47 నర్సింగ్ పాఠశాలలను కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు ఆమోదం

లోక్ సభలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రశ్నకు సమాధానం

ప్రజాభూమి ప్రతినిధి-న్యూఢిల్లీ



దేశంలో నర్సింగ్ విద్యను బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లోక్‌సభలో వెల్లడించారు. నర్సింగ్ విద్యావిధానం, పథకాలు, నర్సింగ్ విద్యకు ప్రోత్సాహం తదితర వాటి వివరాలు కోరుతూ విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) లోక్ సభలో శుక్రవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న నర్సింగ్ స్కూళ్లను నర్సింగ్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు 'డెవలప్‌మెంట్ ఆఫ్ నర్సింగ్ సర్వీసెస్ ' పథకాన్ని అమలు చేస్తోందని వివరించారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 47 నర్సింగ్ పాఠశాలలను కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆమోదం తెలిపిందన్నారు. అప్ గ్రేడేషన్ మార్పు నిమిత్తం ఒక్కో సంస్థకు రూ. 7 కోట్ల వరకు ఆర్థిక సాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుల అమలు బాధ్యత పూర్తిగా సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు , కేంద్రపాలిత ప్రాంతాలదేనని మంత్రి స్పష్టం చేశారు . కేటాయించిన నిధుల వినియోగ ధ్రువపత్రాలు , ఎప్పటికప్పుడు నివేదికలు , సమీక్షా సమావేశాల ద్వారా కేంద్రం ఈ పనుల పురోగతిని పర్యవేక్షిస్తుందని మంత్రి తెలిపారు. కేవలం అప్‌గ్రేడేషన్‌తో ఆగకుండా, భవిష్యత్తులో ఆరోగ్య అవసరాలతో పాటుగా వనరుల లభ్యతను బట్టి ఈ పథకాన్ని మరింత విస్తరించే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు . నర్సింగ్ విద్యార్థులకు మెరుగైన శిక్షణ, అత్యాధునిక మౌలిక వసతులు కల్పించడం ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమని కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు.